సూర్య 19వ వసంతంలోకి ...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 28 నవంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 38
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం శుక్ల పక్షం అష్టమి సా.6.33, శతభిషం రా.10.19, వర్జ్యం ఉ.7.08 నుంచి తిరిగి తె.4.35 నుంచి 6.10 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.19 నుంచి 9.05 వరకు తిరిగి మ.12.06 నుంచి 12.51 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



5 లో

● ట్రేడింగ్‌లో సరికొత్త శిఖరాలను తాకిన సెన్సెక్స్, నిఫ్టీ ● మిడ్‌క్యాప్ లాభపడగా, స్మాల్‌క్యాప్ సూచీ నష్టపోయిన వైనం ● బ్యాంకింగ్, ఐటీ షేర్లలో కొనుగోళ్లు.. ఆటో, మెటల్ షేర్లలో అమ్మకాలు

## హసీనాకు 21 ఏళ్ల జైలు శిక్ష



6 లో

● ప్లాట్ల కేటాయింపులో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు
● ఈ వ్యవహారంలో హసీనా అవినీతికి పాల్పడినట్లు తేల్చిన కోర్టు

## అంతరిక్ష రంగంలో అపూర్వ అవకాశాలు

### కొత్త ఆలోచనలు,ఆవిష్కరణలు యువత శక్తికి ప్రతిబింబాలు




6 లో

● ప్రపంచ ఉపగ్రహ ప్రయోగ పర్యావరణ వ్యవస్థలో అగ్రగామిగా భారత్ ● కమ్యూనికేషన్, వ్యవసాయం, సముద్ర పర్యవేక్షణ, పట్టణ ప్రణాళిక, వాతావరణ అంచనాలకు భేష్టైన మార్గం ● యువ అంతరిక్షవాహకులు పవన్ కుమార్ చందన - నాగ భారత్ డకాకు అభినందనలు ● విశ్వసనీయత, సామర్థ్యం విలువలకు భారత శాస్త్రవేత్తలు ప్రతీకలు ● స్కైరూట్స్ ఇన్ఫినిటీ క్యాంపస్ ప్రారంభోత్సవంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

## ఇండియా కూటమిలో భారీ చీలిక?

### 9 మంత్రి పదవులు వాళ్లకిచ్చేలా స్కెచ్

● విపక్ష ఎమ్మెల్యేలపై నితీశ్ కన్ను ● జనవరి 14 తర్వాత బీహార్‌లో మంత్రివర్గ విస్తరణ ● జేడీయూను అతిపెద్ద పార్టీగా మార్చుకునేందుకు సీఎం నితీశ్ వ్యూహం

బిహార్‌లోని విపక్ష ఇండియా (మహాగఠ్బంధన్) కూటమిలో భారీ చీలిక ఏర్పడబోతోందనే కోణంలో ఇప్పుడు వాడివేడి చర్చలు జరుగుతున్నాయి. కొన్ని విపక్ష పార్టీలు లేదా కొందరు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు అధికార ఎన్‌డీఏ కూటమిలో చేరేందుకు రెడీ అవుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఆ ఆలోచన ఉన్న వారిని ఆకర్షించే స్కెచ్‌ను సీఎం నీతీశ్ రెడీ చేస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. అటువంటి వారి కోసమే 9 మంత్రి పదవులను భర్తీ చేయకుండా వదిలేశారనే విశ్లేషణలు వెలువడుతున్నాయి.




6 లో

## చొరబాటుదారులకు ఓటు హక్కు ఇచ్చేయాలా?

● ఆధార్‌కార్డు పౌరసత్వానికి ప్రూఫ్ కాదు ● సంక్షేమ పథకాలను పొందేందుకు చట్టబద్ధ పత్రం మాత్రమే ● సర్‌ను సవాలు చేస్తూ పిటిషన్స్‌పై సుప్రీం విచారణ ● ధర్మాసనం కీలక వ్యాఖ్యలు



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## విదేశీ పెట్టుబడులకు అనుకూలం తెలంగాణ

● జర్మన్ ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు ● యూఎన్‌ఎస్‌డీ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు వెళ్తున్నామని వెల్లడి

విదేశీ పెట్టుబడులకు తెలంగాణా అత్యంత అనుకూల గమ్యస్థానమని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఐటీ, ఏరోస్పేస్, మ్యాన్యుఫ్యాక్చరింగ్, ఫార్మా రంగాలకు ఒక మంచి ఎకో సిస్టమ్ ను రాష్ట్రంలో అభివృద్ధి చేసినట్టు తెలిపారు. గురువారం నాడు సచివాలయంలో తనను కలిసిన జర్మన్ ఫ్రీడరిక్- ఎబర్ట్- స్టిఫ్టంగ్ ఫౌండేషన్ ప్రతినిధులు డా.సబీన్ ఫాంగ్రిక్ , మిర్కో గుంథర్ , క్రిస్టోఫ్ మోహ్రా తదితరులకు రాష్ట్రం అమలు చేస్తున్న సులభతర పారిశ్రామిక విధానాలను, సంక్షేమ పథకాలను వివరించారు.



2 లో

## రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా రైజింగ్ 2047 పాలసీ

● సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ● పాలసీ డాక్యుమెంట్‌పై అధికారులకు పలు అంశాలతో దిశా నిర్దేశం ● హెల్త్, ఎడ్యుకేషన్, టెక్నాలజీ, జీసీసీలు, ఫార్మా, అగ్రికల్చర్ రంగాలు కీలకమని వెల్లడి



2 లో

తెలంగాణ అభివృద్ధిని ప్రతిబింబించేలా తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో గురువారం నాడు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించగా, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, అజారుద్దీన్, సీతక్క ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు. హాజరైనారు. 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీ డాక్యుమెంట్‌లో కనిపించాలని సీఎం ఆదేశించారు.

## అంతా ఇంతే!




మనం అడగకపోయినా ఓట్ల కోసం వాళ్లే ఇస్తున్నారు !

## బీసీల రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

● బీసీ సంఘాల పోరాటం మా మీద కాదు ● బీసీ బిల్లు ఆపుతున్న బీజేపీ, బీఆర్ఎస్ నేతల మీద పోరాటం చేయాలి ● రాజ్యాంగం ప్రకారం మా ప్రభుత్వం, పార్టీ నడుస్తోంది ● మంత్రి పొన్నం ప్రభాకర్

బీసీ సంఘాల పోరాటం కాంగ్రెస్ పార్టీ మీద కాదని, బీసీ బిల్లు అపుతున్న బీజేపీ, బీఆర్ఎస్ నేతల మీద చేయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురువారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మూడు విడతలుగా సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్నాయి. బిసి లకు 42 శాతం రిజర్వేషన్ల కు మేము కట్టుబడి ఉన్నాము. బలహీన వర్గాల మీద కొన్ని రాజకీయ పార్టీలు మొసలి కన్నీరు కారుస్తున్నాయి. బిసి రిజర్వేషన్ల విషయం లో చట్ట బద్ధంగా న్యాయ పరంగా మేము చేయాల్సిన అన్ని పనులు చేశాము.



2 లో

## గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట

తెలంగాణలో 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్-2పై సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.




2 లో

## పశువుల రక్షణ బాధ్యత మానవాళి ఆర్థికాభివృద్ధికి చేయూత



2 లో

## బీసీల గొంతు నొక్కింది బీఆర్ఎస్సే

● కేటీఆర్ వ్యాఖ్యలు పూర్తిగా అసత్యం ● కేటీఆర్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన మంత్రి సీతక్క

బీసీ రిజర్వేషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం 17 శాతానికి తగ్గించిందన్న కేటీఆర్ వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమని, బీసీ రిజర్వేషన్ల అంశంపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న అబద్ధాల ప్రచారాన్ని ప్రజలు నమ్మరని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. గురువారం నాడు ప్రజాభవన్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితోనే కుల గణన, రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తిచేసిందని పేర్కొన్నారు.



2 లో

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
28 నవంబర్ 2025




అవా లిన్‌వుడ్ -
"ధైర్యం అరుదుగా తనను తాను ప్రకటిస్తుందిబీ అది సాధారణంగా మీ సందేహం యొక్క మూల నుండి గుసగుసలాడుతుంది."



మార్కస్ హేల్ -
"ఒక మంచి లక్ష్యం గల ప్రశ్న సంపూర్ణంగా అందించిన సమాధానం కంటే ఎక్కువగా మారగలదు."



సెలీన్ వార్డ్ -
"కాలం శత్రువు కాదుబీ అది నిజంగా ముఖ్యమైన దానికి సంపాదకుడు."

# విదేశీ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ

● జర్మన్ ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు ● యూఎన్ఎస్‌డీ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు వెళ్తున్నామని వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విదేశీ పెట్టుబడులకు తెలంగాణా అత్యంత అనుకూల గమ్యస్థానమని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఐటీ, ఏరోస్పేస్, మ్యాన్యుఫ్యాక్చరింగ్, ఫార్మా రంగాలకు ఒక మంచి ఎకో సిస్టమ్ ను రాష్ట్రంలో అభివృద్ధి చేసినట్టు తెలిపారు. గురువారం నాడు సచివాలయంలో తనను కలిసిన జర్మన్ ఫ్రీడరిక్- ఎబర్ట్- స్టిఫ్టంగ్ ఫౌండేషన్ ప్రతినిధులు డా.సబీన్ ఫాండ్రిక్ , మిర్కో గుంథర్ , క్రిస్టోఫ్ మోహ్రే తదితరులకు రాష్ట్రం అమలు చేస్తున్న సులభతర పారిశ్రామిక విధానాలను, సంక్షేమ పథకాలను వివరించారు. అత్యంత ప్రతిభావంతులైన యువత రాష్ట్రంలో ఉన్నందున నైపుణ్యాలకు కొదవలేదని తెలిపారు. జర్మనీ-తెలంగాణా భాగస్వామ్యంలో వాణిజ్యం, పరిశ్రమల ఏర్పాటుకు తాము అన్ని విధాలా సహకరిస్తామని శ్రీధర్ బాబు చెప్పారు. "ఇండస్ట్రీ భాగస్వామ్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పాం. పరిశ్రమలు తమకు అవసరమైన నైపుణ్యాల్లో యువతకు శిక్షణ ఇచ్చి నేరుగా నియమించుకునే అవకాశం ఇది కల్పిస్తుంది. దిగ్గజ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర స్కిల్స్ యూనివర్సిటీకి ఛైర్మన్ గా ఉన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో పరిశోధన, వినూత్న ఆవిష్కరణల కోసం ప్రత్యేక ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే సాఫ్ట్ వేర్ రంగంలో పనిచేస్తున్న నిపుణులకు రీ స్కిల్, అప్ స్కిల్లింగ్ లో ప్రత్యేక శిక్షణ అందజేస్తున్నాం. రాష్ట్రంలోని పారిశ్రామిక శిక్షణ కేంద్రాలన్నిటినీ అడ్వాన్సుడ్ ట్రెయినింగ్ సెంటర్లు గా అభివృద్ధి చేస్తున్నాం. షాప్ ఫ్లోర్ నైపుణ్యం ఇక్కడే అందించి పరిశ్రమలకు మానవ వనరుల కొరత లేకుండా చూస్తున్నాం. లైఫ్ సైన్సెస్ రంగంలో నూతన ఆవిష్కరణలు, ఇంక్యుబేషన్ కోసం జీనోమ్ వ్యాలీలో ఇటీవలే '1 బయో' ను ఏర్పాటు చేసాం. మెడికల్ ఫార్ములేషన్స్, వ్యాక్సిన్ పరిశోధనలకు ఇది వేదికగా ఉపకరిస్తుంది. ఫార్మా ఉత్పత్తుల్లో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉండగా కొత్తగా ఏరో స్పేస్, రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు దానిని అధిగమించాయి. రూ.1300 కోట్లతో ఫ్రెంచ్ కంపెనీ సాఫ్రాన్ విమాన ఇంజన్ల మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాలింగ్ కేంద్రాన్ని నెలకొల్పింది. రఫేల్ యుద్ధ విమానల మరమ్మతులు, ఓవర్ హాలింగ్ ఇక్కడే జరుగుతాయి. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సూచన మేరకు ఎంఎస్ ఎంఇ ల కోసం నూతన విధానాన్ని రూపొందించాం. ఈ రంగంలో ఆటోమేషన్ కోసం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఎంఎస్ ఎంఇ ల ద్వారానే లభిస్తాయి. రాష్ట్రం ఈ రంగానికి ఎంతో ప్రాధాన్యతనిచ్చి సహకరిస్తోంది. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు నాలుగు లక్షల మంది గిగ్ వర్కర్ల భద్రత, సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నాం.

పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనలో తాము మిగిలిన రాష్ట్రాలతో పడటం లేదని, తమ పోటీ దేశాలతోనే అని సిఎం రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో చెప్పారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఇక్కడి అద్భుతమైన ఎకో సిస్టం, చక్కని వాతావరణం వల్ల పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయి. డేటా సెంటర్ల ఏర్పాటు వల్ల విద్యుత్తు అవసరాలు పెరుగుతాయి. సోలార్, పంప్డ్ స్టోరేజి విద్యుదుత్పాదన ద్వారా భవిష్యత్తులో కరెంటు కొరత రాకుండా 10 వేల మెగావాట్లు ఉత్పాత్తి చేసే లక్ష్యంతో పనిచేస్తున్నాం. అమెరికాలోని ప్రతి ప్రముఖ కంపెనీకి ఇక్కడ కార్యాలయాలున్నాయి. చవకైన మానవ వనరులు, నైపుణ్యాల లభ్యత వల్ల ఈ రంగంలోకి విస్తృతంగా పెట్టుబడులు వస్తున్నాయి, రాష్ట్రంలో అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను శ్రీధర్ బాబు జర్మన్ ప్రతినిధి బృందానికి వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల వారి సాధికారతకు మార్గం సుగమం అయింది. 65 లక్షల మంది స్వయం సహాయక బృందాల మహిళలకు పావల వడ్డీ రాయితీ సదుపాయం కల్పించాం. దీనితో బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి 22 వేల కోట్ల రుణం తీసుకునే అవకాశం వారికి ఏర్పడింది. వాటితో మహిళలు ఎంట్రపెన్యూర్లుగా, వ్యాపారాల్లో ఎదుగుతున్నారు. అని శ్రీధర్ బాబు అన్నారు. యునైటెడ్ నేషన్స్ సస్టెయినబుల్ డెవలప్ మెంట్స్ గోల్స్ ను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగుతున్నామని శ్రీధర్ బాబు వెల్లడించారు. సమావేశంలో ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

● బీసీ సంఘాల పోరాటం మా మీద కాదు ● బీసీ బిల్లు ఆపుతున్న బీజేపీ, బీఆర్ఎస్ నేతల మీద పోరాటం చేయాలి
● రాజ్యాంగం ప్రకారం మా ప్రభుత్వం,పార్టీ నడుస్తోంది ● మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీసీ సంఘాల పోరాటం కాంగ్రెస్ పార్టీ మీద కాదని, బీసీ బిల్లు అపుతున్న బీజేపీ, బీఆర్ఎస్ నేతల మీద చేయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురువారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మూడు విడతలు గా సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్నాయి. బిసి లకు 42 శాతం రిజర్వేషన్ల కు మేము కట్టుబడి ఉన్నాము. బలహీన వర్గాల మీద కొన్ని రాజకీయ పార్టీలు మొసలి కన్నీరు కారుస్తున్నాయి. బిసి రిజర్వేషన్ల విషయం లో చట్ట బద్ధంగా న్యాయ పరంగా మేము చేయాల్సిన అన్ని పనులు చేశాము. కోర్టు లలో వాదనలు జరుగుతుంటే ప్రతిపక్ష పార్టీలు పాల్గొనలేదు. కేంద్రం నుండి 2800కోట్ల రూపాయలు రాష్ట్రానికి రావాలి వాటిపై పోరాటం చేయడానికి రాష్ట్రంలో ఉన్న పార్టీలు ఎందుకు ముందుకు రావడం లేదు. రెండు ఏండ్ల నుండి సర్పంచ్ ఎన్నికల జరగక కేంద్రం నుండి నిధులు రాలేదు దానితో అభివృద్ధి ఆగుతుందనీ మేము ఎన్నికలకు వెళ్ళాల్సి వచ్చింది. బీజేపీ బిసి సీఎం అని ప్రకటించింది కానీ ప్రెసిడెంట్ మాత్రం అగ్రకులం. బీజేఎల్పీ నాయకుడు అగ్రకులం. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి ఉన్న మార్గాలు చెప్పండి మా ప్రభుత్వాన్ని మేము ఒప్పిస్తాము. బీజేపీ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు లోక్ సభలో ప్రవేశ పెట్టింది కానీ బిసి బిల్లు ఎందుకు అడ్డుకుంటుంది రాష్ట్ర బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలి. సామాజిక వర్గాల ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ. రాజ్యాంగం ప్రకారం మా ప్రభుత్వం,పార్టీ నడుస్తోంది. కావాలని కొంత మంది బిసి లకు తక్కువ సీట్లు వచ్చాయని తప్పుడు లెక్కలు ప్రచారం చేస్తున్నారు. మీ కేంద్ర ప్రభుత్వం దగ్గర బిల్లు ఉంది మీ దగ్గర బిల్లు ను పాస్ చేయించు బండి సంజయ్..బిసి బిల్లు పాస్ చేస్తే 100 శాతం హిందువులకు న్యాయం జరుగుతుంది. మేము బిసి బిల్లు ప్రవేశ పెడితే నువ్వు సంబరాలు చేసుకుని ఇప్పుడు మమ్మల్ని తిడితే ఎలా కవిత అని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.

# బీసీల గొంతు నొక్కింది బీఆర్ఎస్సే

● కేటీఆర్ వ్యాఖ్యలు పూర్తిగా అసత్యం ● కేటీఆర్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీ రిజర్వేషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం 17 శాతానికి తగ్గించిందన్న కేటీఆర్ వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమని, బీసీ రిజర్వేషన్ల అంశంపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న అబద్ధాల ప్రచారాన్ని ప్రజలు నమ్మరని పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. గురువారం నాడు ప్రజాభవన్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితోనే కుల గణన, రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తిచేసిందని పేర్కొన్నారు. 2014లో జరిగిన స్థానిక ఎన్నికల్లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, అయితే 2019లో బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి తగ్గించి బీసీల గొంతు కోసిందని ఆమె స్పష్టం చేశారు. బీసీలకు జరిగిన ఈ అన్యాయాన్ని బీసీ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని అన్నారు. 2019 స్థానిక ఎన్నికల్లో రాష్ట్రం యూనిట్ గా సర్పంచ్ల రిజర్వేషన్లను టిఆర్ఎస్ ఖరారు చేయగా, ఆ విధానాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టిందని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సర్పంచ్ రిజర్వేషన్లకు మండల యూనిట్ గా, వార్డు సభ్యుల రిజర్వేషన్లకు గ్రామపంచాయతీ యూనిట్గా పరిగణలోకి తీసుకోవడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు బీసీలకు న్యాయం చేయాలనే సంకల్పంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగిందని తెలిపారు. కుల గణనను పూర్తి చేసి, అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేశామని, ఆ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగానే రిజర్వేషన్లు ఖరారు అయినట్లు తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు అనుసరించి 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తప్పనిసరిగా పాటించాల్సి వచ్చిందని మంత్రి అన్నారు. కొన్ని మండలాల్లో ఎస్సీ ఎస్టీ జనాభా అధికంగా ఉండటంతో ఆ పరిమితిని దాటి పోకుండా ఉండేందుకు బీసీ రిజర్వేషన్లలో కొంత మార్పు జరిగినట్లు స్పష్టం చేశారు. సర్పంచుల రిజర్వేషన్లకు మండలాన్ని, వార్డు సభ్యులకు గ్రామాన్ని, జడ్పీటీసీలకు జిల్లాను, జడ్పీ చైర్మన్లకు రాష్ట్రాన్ని యూనిట్గా తీసుకున్నామని వివరించారు. బీఆర్ఎస్ నేతలు బీసీల మంచిని కోరుకునే పరిస్థితిలో లేరని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కుల గణనలో బీఆర్ఎస్ పాల్గొనలేదని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లు నిలిచిపోవాలని కోర్టుల్లో అడ్డంకులు సృష్టించిన పార్టీ బీఆర్ఎస్సేనని ఆమె పేర్కొన్నారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడానికి స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో జంతర్ మంతర్ వద్ద చేసిన ధర్నాకు కూడా బీఆర్ఎస్ మద్దతు ఇవ్వలేదని గుర్తుచేశారు. భద్రాచలం, ములుగు, ఆదిలాబాద్ వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో పీసా చట్టం మరియు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం జనాభా ప్రాతిపదికన 100 శాతం గిరిజనులకు రిజర్వేషన్ల కేటాయింపు జరిగిందని, ఇది రాజ్యాంగబద్ధమైన హక్కు అని మంత్రి స్పష్టం చేశారు. కొత్తగా ఏర్పడిన తండాలు, గూడేలు గ్రామపంచాయతీలుగా మారడంతో గిరిజన సీట్ల సంఖ్య సహజంగా పెరిగిందని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు రాజకీయ ప్రయోజనాల కోసం కులాల మధ్య విభేదాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, బీసీల గొంతు కోసింది ఎవరు, కుల గణనను అడ్డుకుంది ఎవరు, రిజర్వేషన్లపై అడ్డంకులు సృష్టించింది ఎవరు అన్న ప్రశ్నలకు బీఆర్ఎస్ సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చిందని మంత్రి సీతక్క అన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పోరాటం ఆగదని, కేంద్రంపై మరింత ఒత్తిడి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. "కేటీఆర్ గుర్తుంచుకోండి%% అసత్య ప్రచారాలు ఎక్కువకాలం నిలవవు. నిజం మాత్రం చరిత్రలో శాశ్వతంగా నిలుస్తుంది. సుప్రీంకోర్టు ఆదేశాలు, డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగానే మా ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రభుత్వపరంగా బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పోరాటం చేస్తూనే, పార్టీ పరంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని, బీసీలకు 42 శాతం సీట్లు ఇచ్చేందుకు టిఆర్ఎస్ సిద్ధమని సవాల్ విసిరారు మంత్రి సీతక్క. స్థానిక ఎన్నికలు ఆలస్యమైతే, కేంద్రం నుంచి రావాల్సిన రూ. 3,000 కోట్లు నిలిచిపోతాయని, అది గ్రామాల అభివృద్ధి పై తీవ్ర ప్రభావం చూయిస్తోందని తెలిపారు. బీసీల రిజర్వేషన్ల పెంపు సాధన కోసం తమ పోరాటం కొనసాగుతోందని, తమిళనాడులో 1981లో బీసీల రిజర్వేషన్ల పెంపు ప్రక్రియ ప్రారంభమైతే, 1992 లో బీసీల రిజర్వేషన్లు పెరిగాయని గుర్తు చేశారు మంత్రి సీతక్క.

# పశువుల రక్షణ బాధ్యత మానవాళి ఆర్థికాభివృద్ధికి చేయూత

● పైలట్ ప్రాజెక్టుగా వేములవాడలో గోశాల ఏర్పాటు
● మానవతావాదిగా జంతు సంరక్షణకు కట్టుబడి ఉన్నా ● రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పశువుల రక్షణ భాధ్యత మానవాళి ఆర్థికాభివృద్ధికి చేయూత నిస్తుందని రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం హైదరాబాద్ లో జరిగిన యానిమల్ ఇంక్లూసివ్ డిశస్టర్ రిస్క్ రెడ్యుకేషన్ సదస్సు కు ముఖ్య అతిథిగా హాజరై వాకిటి శ్రీహరి మాట్లాడారు.విపత్తు సమయం లో జంతువులకు జరిగే ప్రమాద నివారణ పై ఏర్పాటు చేసిన సమావేశం లో మంత్రి ప్రసంగించారు. స్వార్థపూరిత జీవనాలు గడుపుతున్న సమయంలో నోరులేని మూగజీవాల కోసం పని చేయడం గొప్ప విషయమన్నారు కొంతసహాయం చేసి గొప్పగా చెప్పుకొని సోషల్ మీడియాలో పెట్టే ఈరోజుల్లో మీరు చేస్తున్న పని గొప్ప విషయం అని మంత్రి కొనియాడారు. ప్రకృతి వైపరీత్యాలను ముందుగా జంతువులు పసిగడుతాయని తెలిపారు.విపత్తుల వల్ల మూగజీవాలకి జరిగే నష్టాన్ని నివారించడానికి మంత్రిగా కాకుండా మానవత్వంతో పని చేస్తానని తెలియకేశారు.మూగజీవాల కోసం తెలంగాణ గో సంరక్షణ పేరు పై ప్రభుత్వం పాలసీ తీసుకొని రావడం జరిగిందన్నారు . గోశాల నిర్వహణకు విధివిధానాలు రూపొందిస్తున్నామమని మంత్రి స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్ట్ గా వేములవాడ లో గోశాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్లోబల్ వార్మింగ్, యుద్దాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మానవ జాతి తో పాటు జంతు జాతి కూడా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఇక మన తెలంగాణ రాష్ట్రం వరదలు, కరువు కాటకాలకు గురయ్యే ప్రాంతం అని ఇలాంటి పరిస్థితులలో జంతువులు కూడా తీవ్రంగా ప్రభావితమవుతున్నాయన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అనక కుటుంబాలు పశు పోషణ మీదే ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. మన రాష్ట్రం లో 26లక్షల కుటుంబాలు పశు సంపద పౌల్ట్రీ పరిశ్రమ ల పై ఆధారం గా ఉన్నాయని తెలియజేశారు. చిన్న, సన్న కారు రైతులకు ఉపాధిని కల్పిస్తూ గ్రామీణ ప్రాంత సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక జీవితంలో పశు సంపద కీలక పాత్ర పోషిస్తు%శీ%దన్నారు. విపత్తుల సమయంలో జంతువులను కోల్పోవడం వల్ల చాలా కుటుంబాలు తమ ఆధారాన్ని జీవనోపాధిని కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.జంతువులను రక్షించడం మనందరి నైతిక భాధ్యత అన్నారు. 2024లో సంభవించిన వరదల వల్ల మనం ఎన్ని పశుపక్షాదులను కోల్పోయామో మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి విపత్కర సమయాల్లో జంతువులను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి శాఖల మధ్య సమన్వయం చాలా అవసరమని నొక్కి వక్కానించారు. తెలంగాణ ప్రభుత్వం పశు వైద్య మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలియజేశారు. అలాగే మొబైల్ వెటర్నరీ సేవలను విస్తరిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు అన్నీ లైన్ డిపార్ట్మెంట్ ల కోసం నిర్వహన ప్రణాళికలు , పశువుల తరలింపు, ముందస్తు హెచ్చరికల లాంటివి రూపొందించాలను కుంటుందని తెలిపారు. ఇప్పటికే రెవిన్యూ, పంచాయత్ రాజ్, వ్యవసాయం, పశుసంవర్ధక శాఖ లు సమిష్టిగా పని చేస్తున్నాయని తెలియజేశారు. మూగజీవుల రక్షణ పరంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. జంతువులకోసం పని చేస్తున్న అన్నిఎన్జీవోలను పిలిపించుకొని తొందరలోనే సమావేశం ఏర్పాటు చేస్తానని మంత్రి తెలియజేశారు. ప్రభుత్వ శాఖ లు, ఎన్జీవోలు యూఎన్ఐ ఏజెన్సీ లు, పశు వైద్య విశ్వ విద్యాలయాల నుండి సహకారాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ స్వాగతిస్తుందన్నారు. ఈ సమావేశాన్ని నిర్వహించిన హ్యూమన్ ఫర్ అనిమల్స్ ఇండియా,యూనిసెఫ్ ఇండియా సంస్థలను ప్రత్యేకంగా అభినందించారు మంత్రి వాకిటి శ్రీహరి. ఈ కార్యక్రమం లో స్టేట్ డిసస్టర్ మేనేజ్ మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, వెటర్నరీ అండ్ అనిమల్ హస్బెండరీ డైరెక్టర్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిలో ఆర్ అండ్ బి శాఖది కీలక భూమిక



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర అభివృద్ధిలో ఆర్ అండ్ బి శాఖది కీలక భూమిక అని ఆ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని ఆర్ అండ్ బి ప్రధాన కార్యాలయంలో విజన్ 2047 పై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి శాఖ పరిధిలోనీ పలు ప్రాజెక్టుల పురోగతిపై మంత్రి అధికారులను ఆరా తీశారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనులు,భవిష్యత్ అవసరాలకు గాను ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో చేపట్టబోయే ప్రాజెక్టులపై మంత్రికి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్,అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గ్లోబల్ సమ్మిట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని,అధికారులు అందుకు తగ్గట్టుగా శాఖ పరమైన విజన్ డాక్యుమెంట్ రూపొందించాలని మంత్రి సూచించారు. వివిధ దేశాల డెలిగేట్స్ వస్తున్న నేపథ్యంలో భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే గ్లోబల్ సమ్మిట్ ప్రపంచ దృష్టిని ఆకర్షించనుందన్నారు. అట్లాంటి వేదికపై ఆర్ అండ్ బి శాఖ తన ప్రతిభ,ప్రణాళికలు గొప్పగా చెప్పాలన్నారు. హ్యామ్ రోడ్లు,నేషనల్ హైవే ప్రాజెక్టులు,ఆదిలాబాద్, వరంగల్,పెద్దపల్లి ఎయిర్పోర్ట్ లు,రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు,ఎలివేటెడ్ కారిడార్లు, టిమ్స్,నిమ్స్ హాస్పిటల్స్,వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్,ఉస్మానియా హాస్పిటల్,హైకోర్టు నూతన భవన నిర్మాణం,జిల్లా కోర్టుల నిర్మాణం వంటి అంశాలపై అధికారులతో మంత్రి సుమారు 3గంటల పాటు సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పురోగతిలో ఆర్ అండ్ బి శాఖ కీలక భూమిక వహిస్తున్నదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ ప్రకారం తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యానికి తీసుకెళ్లే బాధ్యత ఆర్ అండ్ బి శాఖ అధికారులు, ఇంజనీర్లపై ఉందని తెలిపారు. వచ్చే 5, 10, 15 ఏళ్ల ట్రాఫిక్ అవసరాలను అంచనా వేసి సమగ్రమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. రెండేళ్లలో ఆర్ అండ్ బి పరిధిలో కోటి చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టడం గర్వకారణమని అన్నారు. పలు బృహత్తర ప్రాజెక్టులు, హ్యామ్ రోడ్లు, రీజినల్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు నుంచి కనెక్ట్ అయ్యే రేడియల్ రోడ్లు తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చనున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న రోడ్ల వివరాలుసింగిల్ లేన్, డబుల్ లేన్, ఫోర్ లేన్భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రతి రోడ్డుకు సంబంధించి స్పష్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. డిసెంబరు 8, 9 తేదీల్లో జరిగే గ్లోబల్ సమ్మిట్‌లో ఆర్ అండ్ బి శాఖ విజన్ డాక్యుమెంట్ వీడియో ప్రదర్శనను సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటి వరకు చేసిన పనులు, భవిష్యత్ ప్రాజెక్టులు, మన్ననూర్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్, భారత్ ఫ్యూచర్ సిటీ బందరు పోర్టు గ్రీన్ ఫీల్డ్ హైవే, హైదరాబాద్-విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వే తదితర ప్రాజెక్టులన్నీ విజన్ డాక్యుమెంట్‌లో సమగ్రంగా పొందుపరచాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి, ఆర్టీసీ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, ఆర్ అండ్ బి ఈఎన్సీలు మోహన్ నాయక్, జయ భారతి, ఆర్ అండ్ బి సి.ఈ లు శ్రీనివాస్ రెడ్డి, బి.వి.రావు, లింగారెడ్డి, నర్సింగ్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా..
# తెలంగాణ రైజింగ్-2047 పాలసీ

● సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి
● పాలసీ డాక్యుమెంట్‌పై అధికారులకు పలు అంశాలతో దిశా నిర్దేశం ● హెల్త్, ఎడ్యుకేషన్, టెక్నాలజీ, జీసీసీలు, ఫార్మా, అగ్రికల్చర్ రంగాలు కీలకమని వెల్లడి





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ అభివృద్ధిని ప్రతిబింబించేలా తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో గురువారం నాడు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించగా, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, అజారుద్దీన్, సీతక్క ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు. హాజరైనారు. 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీ డాక్యుమెంట్ లో కనిపించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేసుకోవాలని, కోర్ అర్బన్ రీజియన్ ఎకానమి , పెరీ అర్బన్ రీజియన్ ఎకానమీ , రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ గా మూడు రీజియన్లను విభజించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ మూడు రీజియన్లలో ఎక్కడెక్కడ ఎలాంటి అభివృద్ధి ఉండాలో డాక్యుమెంట్ లో పొందుపరచాలని, హెల్త్, ఎడ్యుకేషన్, టెక్నాలజీ, జీసీసీలు, ఫార్మా, అగ్రికల్చర్ తో పాటు వివిధ రంగాల్లో ఎక్కడెక్కడ ఏయె రంగం అభివృద్ధి ఉండాలో ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ రోడ్, పోర్ట్, కనెక్టివిటీ ముఖ్యమైనదని, అలాగే సంక్షేమం, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, ఎనర్జీ డిపార్ట్ మెంట్.. ఇలా ప్రతీ రంగానికి సంబంధించి పాలసీ డాక్యుమెంట్ లో స్పష్టత ఉండాలని తెలిపారు. తెలంగాణ పాలసీ, భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా పాలసీ డాక్యుమెంట్ ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాలసీ పెరాలసిస్ ఉండదని చాటి చెప్పేలా తెలంగాణ రైసింగ్ పాలసీ డాక్యుమెంట్ ఉండాలన్నారు. కొత్తగా ఏర్పాటయ్యే ఎయిర్ పోర్టులలో ప్రయాణీకులతో పాటు కార్గో సర్వీసెస్ కూడా అందుబాటులో ఉంచేలా ప్రణాళికలు సిద్ధం చేయండని ఆదేశించారు. వాస్తవిక దృక్పథం కనిపించేలా డిజైన్లు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు జారీ చేశారు.

# గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్-2పై సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సింగిల్ బెంచ్ తీర్పును టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయగా.. విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. 2015-16 గ్రూప్-2ను రద్దు చేస్తూ ఇటీవల హైకోర్టు సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. నాటి ఎంపిక జాబితాను కొట్టివేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు, సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా డబుల్ బబ్లింగ్, వైట్‌నర్ వినియోగం, తుడిపివేతలున్న పార్ట్-బి పత్రాలను పునర్ మూల్యాంకనం చేయడం చెల్లదని పేర్కొంది. హైకోర్టు తీర్పు, సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా వ్యవహరించే అధికారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు లేదని తేల్చి చెప్పింది. జవాబు పత్రాల్లో ట్యాంపరింగ్ జరిగిందని స్పష్టంగా కనిపిస్తున్నపుడు వాటిని పక్కన పెట్టకపోవడం కమిషన్ వైఫల్యమేనని తేల్చి చెప్పింది. 2019 అక్టోబరు 24న ఇచ్చిన ఫలితాలు ఏకపక్షమని, చట్టవిరుద్ధమని వాటిని రద్దు చేసింది. సాంకేతిక కమిటీ సిఫార్సులు, హైకోర్టు తీర్పునకు అనుగుణంగా తిరిగి మూల్యాంకనం నిర్వహించి అర్హుల జాబితాను విడుదల చేసి నియామకాలు చేపట్టాలని, ఈ ప్రక్రియను 8 వారాల్లో పూర్తి చేయాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఆదేశాలు జారీ చేసింది.

## ఇండస్ట్రియల్ పాలసీపై
# బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారం

● ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫైర్ ● హైదరాబాద్‌లో ఢిల్లీ తరహా కాలుష్యం వద్దనే కృషి చేస్తున్నామని వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇండస్ట్రియల్ పాలసీపై బీఆర్ఎస్, బీజేపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పాలసీ అర్థం కాక చేస్తున్నారా..? కావాలని చేస్తున్నారో అర్థం కావడం లేదు.. ఆకస్మికంగా తెచ్చిన పాలసీ కూడా కాదని తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అతి పెద్ద విద్యుత్ కుంభకోణానికి తెరలేపిందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు మొన్న (బుధవారం) ఆరోపించారు. రామగుండం, పాల్వంచ, మక్తల్‌లలో మూడు కొత్త థర్మల్ పవర్ ప్లాంట్లను నిర్మించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం వెనుక.. దాదాపు రూ.50 వేల కోట్ల స్కాం దాగి ఉందని ఆరోపణలు చేశారు. ఈ అంశంపై తాజాగా మంత్రి ఉత్తమ్ స్పందిస్తూ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఢిల్లీలో కాలుష్యం ప్రమాద స్థాయికి చేరింది.. ప్రజలు నివసించే పరిస్థితి కూడా లేదు.. హైదరాబాద్‌కి అలాంటి పరిస్థితి రావద్దు.. పొల్యూషన్ ఫ్రీ చేయాలని ఆలోచన చేసినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.. "కుంభకోణం అనేది అవాస్తవం.. ఇండస్ట్రీ లను ఔటర్ రింగ్ రోడ్డు బయట ఉండాలి అని మా ఆలోచన.. అధికారులు, పారిశ్రామిక వేత్తలు, పర్యావరణ వేత్తలతో మాట్లాడి తీసుకున్న పాలసీ ఇది.. పారదర్శకంగా తీసుకువచ్చిన పాలసీ ఇది.. ఓ పెద్ద మనిషి మేము వస్తే పాలసీ మారుస్తాం అంటున్నారు.. మీరు అధికారంలోకి వచ్చేది లేదు.. రద్దు చేసేది లేదు.. పారిశ్రామిక వేత్తలకు అప్పీల్ చేస్తున్నా.. పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్డు బయటకు తీసుకెళ్లండి.. కొత్త పాలసీని ఉపయోగించుకోండి.. కాంగ్రెస్ ఏం చేసినా బీఆర్ఎస్ అడ్డుకోవాలని చూస్తుంది.. బద్నాం చేయాలని డిసైడ్ అయ్యింది. విద్యుత్తులో 50 వేల కోట్ల కుంభకోణం అని ఆరోపణలు చేస్తున్నారు. అసలు ఐదు రూపాయల అవినీతి కూడా లేదు.. థర్మల్ పవర్ ప్లాంట్స్ పెట్టింది ఎవరు.. బీఆర్ఎస్ కాదా..? ఎన్‌టీపీసీ ద్వారా 4 వేల కోట్లతో పవర్ ప్లాంట్ పెడతాం అని వస్తే ఎందుకు పూర్తి చేయలేదో చెప్పండి.. మీరు చేసిన కక్కుర్తి కి మమ్మల్ని అంటే ఎలా? భద్రాచలంలో సబ్ క్రిటికల్ ప్లాంట్ ఎందుకు పెట్టారు..? కేంద్రం సబ్ క్రిటికల్ ప్లాంట్స్ వద్దు అన్నా పెట్టింది ఎవరు..?" అని మంత్రి ప్రశ్నించారు.



డోరియన్ కీట్స్ -
"క్రమశిక్షణతో కూడిన ప్రయత్నం యొక్క నేలలో కలలు బాగా పెరుగుతాయి."



లియోరా మెండెల్ -
"దయ అనేది ద్రవ్యోల్బణాన్ని ఎప్పుడూ తట్టుకోని కరెన్సీ."



గాబ్రియేల్ థోర్న్ -
"సౌకర్యం ముగిసిన క్షణం నుండి పురోగతి ప్రారంభమవుతుంది."

# ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కృషి చేద్దాం

● యావత్ ప్రపంచం ప్రయోజనం పొందాలి
● జర్మనీ ప్రతినిధులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ● పాల్గొన్న మంత్రులు , ఎంపీలు, సింగరేణి సీఎండీ ప్రభృతులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కలిసి పని చేద్దాం, యావత్ ప్రపంచం ప్రయోజనం పొందాలని ఆశిస్తున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం అన్నారు. గురువారం సాయంత్రం ఆయన ప్రజా భవన్ లో జర్మనీ ప్రతినిధులతో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ వివిధ దేశాల రాజకీయ పార్టీలను ఒకచోట చేర్చి పురోగమన ఆలోచనా దిశలో నడిపించే మీ కృషిని మేము ఎంతో అభినందిస్తున్నామని జర్మన్ డెలిగేట్లతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. అభివృద్ధిచెందిన దేశాల్లోనూ, అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనూ రైట్ వింగ్ భావజాలం ప్రమాదకరంగా మారుతోందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలకు, వాటి విలువలకు ప్రమాదం కలిగిస్తుంది ఈ భావజాల వ్యాప్తి వల్ల ప్రమాదం పొంచి ఉందని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. స్వేచ్ఛ %–% న్యాయం %–% ఐక్యత అనే సిద్ధాంతాలతో నడిచే సోషియల్ డెమోక్రటిక్ పార్టీ స్వతంత్ర సంస్థలా పని చేస్తూ ప్రపంచంలోని పలు రాజకీయ పార్టీలతో కలిసి ప్రోగ్రెసివ్ ఆలోచనను ముందుకు తీసుకెళ్లడం చాలా అభినందనీయమని ఆయన అన్నారు. సోషియల్ డెమోక్రటిక్ పార్టీకి 160 ఏళ్ల చరిత్ర చరిత్ర ఉందని తెలిసి ఆనందంగా ఉంది. మీ పార్టీలాగే మేము కూడా వందేళ్ల చరిత్ర కలిగిన అతిపెద్ద కాంగ్రెస్ పార్టీకి చెందిన వారసులం. ఈ దేశానికి స్వాతంత్రాన్ని తీసుకు రావడంతో పాటు దేశ నిర్మాణంలో అత్యంత కీలకంగా నిలిచిన పార్టీకి చెందిన వారమని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీని మీరు కలవడం మాకు ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రోగ్రెసివ్ భావజాల వ్యాప్తికి కృషి చేస్తున్నారు. రాహుల్ గాంధీ మార్గ దర్శకత్వంలో ఇటీవల హైదరాబాదులో భారత్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించగలిగాము. అందులో 100కు పైగా దేశాలు పాల్గొని ప్రోగ్రెసివ్ ఆలోచనలు, పేదరిక నిర్మూలన వంటి అంశాలపై విస్తృత చర్చలు చేయడం జరిగిందని చెప్పారు. రైట్ వింగ్ భావజాలం వల్ల ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కల్గిస్తోంది, విద్వేశ భావం ప్రభలుతోంది అన్నారు. స్వేచ్ఛగా అభిప్రాయాల పంచకోవడం లేకుండా బలవతంగా వారి అభిప్రాయాలను, భావాలను ప్రజలపై రుద్దే ప్రయత్నం పెద్ద ఎత్తున జరుగుతోంది. దీనివల్ల దేశంలోనే కాదు ప్రపంచమంతటా ఆందోళనలు, అస్థిరత పెరుగుతున్నాయి. ప్రజాస్వామ్య విలువలను నమ్మే వాళ్లందరికీ ఇది బాధాకర విషయమని అన్నారు. జర్మనీ గొప్ప చరిత్ర కలిగిన దేశం. ప్రత్యేకంగా మెటలర్జీ రంగంలో మీ నైపుణ్యం ప్రపంచ ప్రసిద్ధం. ఇది ఆర్థిక – రాజకీయ సంబంధాలకు ఒక బలమైన అనుసంధాన బంధం లాంటిది. ఇటువంటి సాంకేతికతలను, పారిశ్రామిక అభివృద్ధిని భారతం కూడా ఆహ్వానిస్తుంది. మా నాయకత్వం కూడా జర్మనీతో మరింత సహకారం పెంపొందించడానికి ఆసక్తి చూపుతోందని చెప్పారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం "విజన్ 2047ష డాక్యుమెంట్ ను



తీసుకువస్తోంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లడమే మా ప్రజాప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసం స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం. రాష్ట్రంలో వనరులు, మౌలిక సదుపాయాలు విస్తారంగా ఉన్నాయి. మా ప్రజాప్రభుత్వం కూడా ధృఢ సంకల్పంతో నిర్ణయాలు తీసుకుంటోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ప్రజాభవన్ లోని మీటింగ్ హాల్ లో జరిగిన ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మల్లు రవి, సింగరేణి సీఎండీ బలరామ్ , సురేష్ షెట్కార్, జర్మనీకి చెందిన ఫ్రెడ్రిచ్ ఈబర్ట్ స్టిఫ్టింగ్ సంస్థకు చెందిన ప్రతినిధులు డాక్టర్ సబీనా, మిక్రో గ్యాంథర్, క్రిస్టోఫస్, మాండ్వి కులక్షేత్ర, అనురాగ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యమానికి అండగా ఉంటాం

● బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అన్యాయాలను ప్రజలకు వివరిస్తాం ● ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ
● బీసీలకు నమ్మకద్రోహం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే
● ఈనెల 30న బిసిల చలో హైదరాబాద్
● మందకృష్ణ మాదిగ, జాజుల శ్రీనివాస్ గౌడ్‌ల వెల్లడి



బీసీ ఉద్యమానికి అండగా ఉంటామని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై క్యాబినెట్ లో నిర్ణయం చేయడమే కాదు రిజర్వేషన్లు అమలు జరిగేవా అని ప్రశ్నించారు. ఇంతకాలం ఆగి మళ్ళీ ఇంతతక్కువ శాతం బీసీ లకు ఇవ్వడం అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు. 5000 లకు పైగా రావాల్సిన సర్పచ్ ల స్థానం లో 2 వేలు కూడా బీసీ లకు రావడం లేదంటే బీసీలను ప్రభుత్వం ఎంత మోసం చేసిందో అర్థమవుతుందన్నారు. బీసీలకు రావలసిన వాటాను గండి కొట్టి వాటిని ఉన్నతవర్గాలకు అప్పగించడం కోసం చేసిన నిర్ణయంగా భావిస్తున్నాం అని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయలేని రాహుల్ గాంధీ తెలంగాణ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. బీసీలను మోసం చేసి . తెలంగాణలో బీసీ రిజర్వేషన్లను రోల్ మోడల్ అయ్యుంద నీ చెబుతాడా అని ప్రశ్నించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపొందినందుకు విర్రవీగుతోందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తు లేని చోట 42 శాతం పార్టీ పరంగా ఇస్తామని చెప్పడం ఈ దశాబ్దాపు జోకుగా చూడాలి అని అన్నారు. కోర్ట్ తీర్పు వచ్చేదాకా కూడా ఆగకుండా తొందరపడి నమ్మక ద్రోహం కాంగ్రెస్ చేసిందనీ, గతంలో 23 శాతం ఇచ్చినదాన్ని పెంచకుండా 17 శాతం కు తగ్గించడమేంటీ అని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకనే ఎన్నికలకు వెళుతం అన్నారుకదా ఆ మాట ఏమైనది, ఎందుకు మీరిచ్చిన ఆమెని నిలబెట్టుకోలేకపోయారు బీసీ సమాజానికి చెప్పాలన్నారు.

జూబ్లీహిల్స్ గెలుపుతో విర్ర విగొద్దు అని, జూబ్లీహిల్స్ లో గెలిచింది కాంగ్రెస్ కాదు, రేవంత్ కాదిది కేవలం బలహీనవర్గాల గెలుపుగానే చూస్తాం అని అన్నారు.

రిజర్వేషన్ అంశం పై అఖిలపక్షం ఎందుకు వేయలేదు. ప్రధానిని కలవడానికి ఉన్న ఇబ్బంది ఏమిటి? బీజేపీ వాళ్ళు కూడా ఒకరి పై ఆరోపణలు చేయకుండా, సమస్య పరిష్కరించుకోవడం కోసం మీ బాధ్యత మీరు నెరవేర్చాలన్నారు. ఈ పార్లమెంటు సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలన్నారు. రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటుచేసి అయినా న్యాయం కోసం ఆలోచించాలి. కాంగ్రెస్ ఎలాగూ మోసం చేసింది బిజెపి కూడా మోసం చేస్తామంటే బీసీ సమాజ ఒప్పుకోదు అని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లోనే బీసీలకు రిజర్వేషన్లు తగ్గించిన కాంగ్రెస్ పార్టీ రేపు భవిష్యత్తులో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలో 42 శాతం అమలు చేస్తామంటే ఎవరు నమ్మవుతారు అని ప్రశ్నించారు. బీసీలకు రావలసిన సర్పంచ్ స్థానాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అగ్రకులాలకు దోసి పెట్టిందనీ, గ్రామీణ ప్రాంతాలలో బీసీలను అనగదొక్కి అగ్రకులాల ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడం కోసం మాత్రమే ఇక్కడ బీసీలకు రేవంత్ రెడ్డి మోసం చేశారన్నారు. బీసీలపై బిజెపికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే ఈ పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లును ఆమోదించి బీసీల మన్ననలు పొందాలి లేదంటే బీసీల ఆగ్రహానికి బిజెపి అగ్రహానికి బలిగాక తప్పదు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ ,బీసీ జేఏసీ కోచేర్మన్ ఉప్పరి శేఖర్ సగర , బీసీ జేఏసీ వైస్ చైర్మన్ దీటి మల్లయ్య, కో చైర్మన్ వీరస్వామి, యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగ శ్రీనివాస్ గౌడ్, బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల మధు, బిసి జేఏసీ కన్వీనర్ పెరిక సురేష్, డాక్టర్ రమేష్ బిసి మహిళా సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు, సంధ్యా రాణి, కూచంగారి సుజాత, బీసీ విద్యార్థి నేతలు ఇంద్రం రజక, భరత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇది స్కీముల ప్రభుత్వం కాదు.. స్కాముల సర్కార్

● కాంగ్రెస్ పాలనలో పెద్దఎత్తున అవినీతి జరుగుతోంది ● బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర కేబినెట్ లో స్కాముల గురించి తప్ప స్కీముల గురించి చర్చించడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. బుధవారం తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా విద్యుత్ కుంభకోణానికి తెరలేపారని, కాంగ్రెస్ పాలనలో పెద్దఎత్తున అవినీతి జరుగుతోందని ఆరోపించారు. ఒక్క రామగుండం ప్రాజెక్టులోనే రూ.5–6 వేల కోట్ల కమీషన్ దండుకునేలా ప్లాన్ చేశారన్నారు. మంత్రులకు కమీషన్ల పంపకాల కోసమే కేబినెట్ మీటింగ్స్ జరుగుతున్నాయని, ప్రజల సమస్యలు, అమలు చేయాల్సిన పథకాలపై చర్చించడం లేదని దుయ్యబట్టారు.

పీసీ ఒప్పందంపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల వీడియోను ప్లే చేసి చూపించారు. ఎన్టీపీసీ ఒప్పందంపై మాట్లాడిన మాటలనే ఉదహరిస్తూ.. రామగుండం 800 మెగావాట్ల ప్రాజెక్టుకు యూనిట్ కు రూ.8 చొప్పున రూ.10,880 కోట్లు ఖర్చవుతుందని చెప్పారని, ప్రాజెక్టు పూర్తయ్యేసరికి రూ.15 వేల కోట్ల వరకూ ఖర్చువుతుందన్నారు. అప్పుడు ఒక యూనిట్ కు రూ.10 ఖర్చవుతుందన్నారు. రూ.5కే యూనిట్ విద్యుత్ అందిస్తామన్న సీఎం.. రామగుండం యూనిట్ ను అంత ఖర్చుతో ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. గతంలో ప్రతిపక్షనేతగా రేవంత్ థర్మల్ ప్లాంట్లను వ్యతిరేకించి, ఇప్పుడు సీఎంగా థర్మల్ ప్లాంట్ల నిర్మాణానికి నిర్ణయం తీసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఎవరు ఏ సమస్యపై ప్రశ్నించినా సీఎం నన్ను కోసుకుని తింటారా? అని అడుగుతున్నారన్నారు. పాల్వంచ, రామగుండం, మక్తల్ .. మూడు ప్రాంతాల్లో ఒక్కో చోట 800 మెగావాట్ల చొప్పున 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్లు పెడతానని సీఎం అంటున్నారని, అందుకు సుమారుగా రూ.50 వేల కోట్లు ఖర్చవుతుందన్నారు. వీటిలో రూ.40 వేల కోట్లు అప్పుగా తీసుకువచ్చినా.. రూ.10 వేలకోట్లు రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడిగా పెట్టాలన్నారు రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్ మెంట్, ఎస్సీ,ఎస్టీ బీసీలకు స్కాలర్ షిప్, ఉద్యోగుల డీఏ పెంపులపై ఫైర్ అయిన రేవంత్ రెడ్డి ఈ రూ.10 వేల కోట్లను ఎక్కడి నుంచి తీసుకొస్తారని హరీష్ రావు ప్రశ్నించారు. ఢిల్లీకి అప్పుల కోసం వెళ్తుంటే చెప్పులు ఎత్తుకపోయేవాడిలా తనను చూస్తున్నారన్న రేవంత్ రెడ్డికి.. అప్పు ఎవరిస్తారని ప్రశ్నించారు. ఎన్టీపీసీ 2400 మెగావాట్ల కరెంట్ ను ఉత్పత్తి చేశామని, తమతో పీపీఏ ఒప్పందం చేసుకుంటే తక్కువ ధరకే విద్యుత్ ను అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి మూడు ఉత్తరాలు రాసినా రేవంత్ సర్కార్ స్పందించలేదని విమర్శించారు. ఆ సంస్థ సీఎండీ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కూడా దీనిపై రిక్వెస్ట్ చేశారని, గతంలో బీఆర్ఎస్ సర్కార్ 1600 మెగావాట్ల విద్యుత్ ను తీసుకుందని, మిగతా 2400 మెగావాట్లను సప్లై చేస్తామన్న స్పందించలేదని తెలిపారు.

# ప్రైవేటు మెడికల్ కాలేజీలపై ఈడీ కొరడా

తెలుగు రాష్ట్రాలతో బాటు 10 రాష్ట్రాల్లో సోదాలు

న్యూఢిల్లీః ప్రయివేటు మెడికల్ కాలేజీలలో జరుగుతున్న అక్రమాలను వెలికి తీయడానికి ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు దేశ వ్యాప్తంగా సోదాలు చేస్తున్నారు. గురువారం తెలుగు రాష్ట్రాలతో బాటు 10 రాష్ట్రాల్లో ఈడీ సోదాలు చేపట్టింది. నేషనల్ మెడికల్ కౌన్సిల్ నియమ నిబంధనలను పాటించకుండా మెడికల్ కాలేజీలు అవినీతి అక్రమాలకు పాల్పడినట్టు సిబిఐ గుర్తించింది. కొన్ని రోజుల క్రితం మెడికల్ కౌన్సిల్ సభ్యులతో పాటు మెడికల్ కాలేజీల ప్రతినిధులను సిబిఐ విచారించింది. ఈ నేపథ్యంలో ఈడీ ప్రత్యక్ష దాడులకు దిగడం గమనార్హం. బీఆర్ఎస్ పాలనలో అనేక అవినీతి, అక్రమాలు జరిగాయని కేంద్ర దర్యాప్తు సంస్థలకు కాంగ్రెస్ పార్టీతోపాటు పలువురు కంప్లయింట్ ఇచ్చారు. దీంతో సీబీఐ, ఈడీ, ఐటీ సంస్థలు దాడులు ప్రారంభించాయి. అప్పటి సీఎం కేసీఆర్ ఇంటికి కూడా సీబీఐ, ఈడీ అధికారులు వచ్చారు. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను రాష్ట్రంలోకి రానివ్వకుండా రహస్యంగా జీవో జారీ చేసింది. ఐటీ దాడులు మాత్రం యధావిధిగా కొనసాగాయి. ఎన్నికల సమయంలో ఈ ఐటీ దాడులు జరిగాయి. ఈ దాడుల్లో బీఆర్ఎస్ నేతలతోపాటు, కాంగ్రెస్ నేతల ఇళ్లపై జరిగాయి. ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం కుప్పకూలింది. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కింది. ఈడీ, సీబిఐ కూడా రాష్ట్రంలోకి మళ్లీ ఎంటరయ్యాయి. తాజాగా మెడికల్ సీట్ల స్కామ్లో అవకతవకలపై ఇప్పటికే రాష్ట్రంలోని పలు కళాశాలలను సీబీఐ, ఈడీ అధికారులు తనిఖీ చేశారు. తాజాగా ఈడీ మరో మారు చర్యలకు ఉపక్రమించింది.

**మూడు కాలేజి ఆస్తులు సీజ్ :** మూడు మెడికల్ కాలేజీలకు సంబంధించిన ఆస్తులను గతంలో ఈడీ సీజ్ చేసింది. మెడికల్ సీట్లలో అక్రమాలకు పాల్పడిన ఆరోపణలు వచ్చిన మూడు మెడికల్ కాలేజీలకు చెందిన రూ.9.71 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఇందులో మల్లారెడ్డి కళాశాలకు చెందిన రూ.2.89 కోట్లు, ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజీకి చెందిన రూ.2.01 కోట్లు, కరీంనగర్లోని చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీకి చెందిన రూ.3.33 కోట్లు ఆస్తులను సీజ్ చేశారు. మెడికల్ సీట్లను అమ్ముకుని పెద్ద మొత్తంలో ఆర్థిక లావాదేవీలకు పాల్పడినట్లు ఆరోపణలపై ఈడీ అధికారులు గతంలో దాడులు చేశారు.

కాళోజీ వర్సిటీ రిజిస్ట్రార్ వరంగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా కేసు కూడా నమోదైంది. మెడికల్ కాలేజీలపై ఈడీ మెరుపు దాడులకు దిగింది. కీలక సమాచారాన్ని సేకరించింది. నీట్ పీజీ మెరిట్ ఆధారంగా కన్వీనర్ కోటా లేదంటే ఫ్రీ సీట్ల కింద చాలా వరకు ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థుల పేర్లతో బ్లాక్ చేసినట్లు గుర్తించింది. నిరుడు జూన్లో మల్లారెడ్డి నివాసంతోపాటు మెడికల్ కాలేజీ, ఆఫీసులపై ఈడీ దాడులు చేసింది. కీలక పత్రాలు, పెన్డ్రైవ్లు, హార్డ్ డిస్కు జప్తు చేసింది. వేర్వేరు మెడికల్ కాలేజీ అడ్మిషన్ల 2016 నుంచి 2022 వరకు అక్రమాలు జరిగినట్లు గుర్తించింది. ఎంఎన్ఆర్, చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీల్లో చేపట్టిన తనిఖీల్లోనూ కీలక డాక్యుమెంట్లు అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# నిజాం సాగర్ ప్రాజెక్టును సందర్శించిన కల్వకుంట్ల కవిత

● నిజాం సాగర్ ప్రాజెక్టు ముంపు రైతులతో భేటీ
● పేరుకు పోయిన మట్టిని వెంటనే తీసేయాలని డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గురువారం నాడు నిజాం సాగర్ ప్రాజెక్టును సందర్శించారు. 1923 లో నిర్మించిన ఈ ప్రాజెక్ట్ వందేళ్లు పూర్తి చేసుకుందని, ప్రాజెక్టు నిర్మించిన నిజాం ప్రభుత్వ చీఫ్ ఇంజనీర్ నవాజ్ అలీ జంగ్ బహదూర్ మహనీయుడని కితాబు నిచ్చారు. నవాజ్ అలీ జంగ్ బహదూర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ జుక్కల్ లో ప్రాజెక్ట్ ఉన్నప్పటికీ బాన్సువాడలో 60 వేల ఎకరాలు నీళు ఇచ్చుకోగలుగుతున్నాం. మూడు కిలోమీటర్ల వరకు మూడు గేట్లతో చాలా బాగా నిజాం సాగర్ ను నిర్మించారు. ఐతే ఈ ప్రాజెక్ట్ లోని సగం కెపాసిటీకి సమానంగా మట్టి పేరుకుపోయింది. 1972 లో ఒకసారి రిపేర్ చేయించారు. దీంతో 30 టీఎంసీల కెపాసిటీ కి వచ్చింది. ఆ తర్వాత మళ్లీ మట్టి పేరుకుపోవటంతో 11 టీఎంసీలు అయ్యింది. ఇప్పుడు 17 టీఎంసీల కెపాసిటీ ఉంది. దీంతో నీళ్లను స్టోర్ చేసుకోలేని పరిస్థితి వచ్చింది. వర్షం ద్వారా వచ్చిన నీళ్లను వచ్చినట్లు గేట్లు ఎత్తి పంపించటం జరుగుతుంది. ఈ ప్రాజెక్ట్ కు ఎక్స్ టెన్షన్ గా అలీసాగర్ ప్రాజెక్ట్ ను కూడా నిర్మించుకున్నాం. ఒరిజినల్ గా 3 లక్షల ఎకరాలకు నీళ్లు రావాల్సి ఉంది. కానీ అన్ని ఎకరాలకు నీళ్లు రావటం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్ట్ లలో మట్టి పూడికను తీసే కార్యక్రమం పెట్టుకుంది. నిజాం సాగర్ లో కూడా పేరుకుపోయిన మట్టిని వెంటనే తీసేయించాలి. ఆ మట్టిని కమర్షియల్ గా కాకుండా రైతులకు ఇవ్వాలి. గ్రామాలను బలోపేతం చేయాలి. అది సాధ్యమైతదా కాదా అన్న డీపీఆర్ ను ప్రభుత్వం వెంటనే తయారు చేయాలి. మట్టి పేరుకుపోవటంతో ఎల్లారెడ్డిపేటలోని కొన్ని గ్రామాలు మునిగిపోతున్నాయి. మొన్నటి వర్షాలకు ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ మెదక్ లో పాపన్న పేట వరకు వెళ్లిన పరిస్థితి. బ్యాక్ వాటర్ కారణంగా దాదాపు 4 వేల ఎకరాల పంటల నష్టం జరిగింది. అయిన సరే ప్రభుత్వం కనీసం స్పందించటం లేదు. మన వారసత్వ సంపదను కాపాడుకొని భవిష్యత్ తరాలకు అందించాల్సిన గురుతర బాధ్యత ప్రభుత్వంపై ఉంది. వెంటనే నిజాం సాగర్ లో మట్టి పూడికను తీయాలి. మోడ్రనైజేషన్ పనులు చేపట్టాలి. బ్యాక్ వాటర్ కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కవిత డిమాండ్ చేశారు.

నిజాం సాగర్ ప్రాజెక్టు ముంపు రైతులతో కవిత భేటీ

ఈ సందర్భంగా నిజాం సాగర్ ప్రాజెక్టు ముంపు రైతులతో కవిత సమావేశం అయ్యారు. రైతుల సమస్యలు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ వాళ్లు రెండేళ్ల కింద నోటికి ఏదీ వస్తే అది చెప్పి ఓట్లు వేయించుకున్నారు. ఇవ్వాళ మాత్రం కనబడకుండా పోయిన్రు. ఇక్కడ ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు కనబడని పరిస్థితి. అధికారులకు చెప్పి పనులు చేయించాల్సిన ఎమ్మెల్యేనే లేకపోతే అధికారులు కూడా పనిచేస్తలేరు. నిజాం సాగర్ ప్రాజెక్ట్ నీళ్ల కారణంగా నాగిరెడ్డి పల్లి మండలంలోని చాలా గ్రామాల్లో వేల ఎకరాలు మునిగిపోయాయి. ఆరు వేల ఎకరాలు, ఏడు వేల ఎకరాల అని అంటున్నారు. అసలు లెక్క ఎంత అన్నది కూడా రాసుకునే పరిస్థితి లేదు. అగ్రికల్చర్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్లను పెట్టుకుంటే వాళ్లు కూడా పనిచేసే పరిస్థితి లేదు. వెంటనే ఎంత నష్టం జరిగిందో లెక్క తీసి రైతులకు పరిహారం ఇవ్వాలని కలెక్టర్ గారిని డిమాండ్ చేస్తున్నా. లేదంటే రైతులతో కలిసి కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తాం.

# విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరిస్తే దేశవ్యాప్త ఉద్యమం తప్పదు

● ఇప్పటికే యుపీలో ఆదిశగా కేంద్రం అడుగులు ● ఏడాది నుండి ఆందోళన చేస్తున్నా పట్టించుకోరా?
● జనవరి 30న చలో ఢిల్లీకి పిలుపు నిస్తున్నాం ● టీజీపీఈ జేఏసీ నేతలు సాయిబాబు, రత్నాకర్ రావుల పిలుపు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్యుత్ సంస్థలను ప్రైవేటు పరం చేస్తే దేశవ్యాప్త సమ్మెకు వెనకాడబోమని తెలంగా స్టేట్ పవర్ ఇంజనీర్స్ జాయింట్ అక్షన్ కమిటీ ( టీజీపీఈ జేఏసీ) కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించింది. రామగుండం, పాల్వంచలోని విద్యుత్ కేంద్రాలను తక్కువ ధరకు టీజీ జెన్ కో ద్వారానే నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. నేషనల్ కో –ఆర్డినేషన్ కమిటీ అఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అండ్ ఇంజనీర్స్ (ఎన్‌సిసిఓఈఈఈ) పిలుపుమేరకు ఉత్తర ప్రదేశ్ విద్యుత్ కంపెనీ సంస్థలను ప్రైవేటుపరం చేయవద్దని గురువారంతో సంవత్సరం పూర్తయిన సందర్భంగా తెలంగా స్టేట్ పవర్ ఇంజనీర్స్ జాయింట్ అక్షన్ కమిటీ ( టీజీపీఈ జేఏసీ) నిరసన వ్యక్తం చేసింది. ఈ మేరకు టీజీ ఎస్‌పీడీసీఎల్ కార్యాలయం ముందు జేఏసీ చైర్మన్ సాయిబాబు, కన్వీనర్ పీ. రత్నాకర్ రావు, కో కన్వీనర్ బీసీ రెడ్డి ల నేతృత్వంలో నిరసన తెలిపారు. జేఏసీ చైర్మన్ సాయిబాబు మాట్లాడుతూ విద్యుత్ రంగం దేశ వ్యాప్తంగా ఉందని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి రాష్ట్రానికి ఉందన్నారు.

విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయవద్దని ఉత్తర ప్రదేశ్ విద్యుత్ ఉద్యోగులు గత సంవత్సరం కాలం నుండి నిరసనలు తెలియజేస్తూ వస్తున్నారని, ఉత్తర్ ప్రదేశ్ విద్యుత్ ఉద్యోగులకు తాము కూడా సంఘీభావం తెలిపామని గుర్తు చేశారు. ముఖ్యంగా విద్యుత్ రంగ ప్రైవేటీకరణ దిశగా ఈఏ –2025 బిల్లును పార్లమెంట్లో ఆమోదిస్తే గనుక ఇక దేశ వ్యాప్త సమ్మెకు వెనుకాడం అని, దేశాన్ని అంధకారంలోనికి తీసుకెళ్తున్నారని స్పష్టం అవుతొందని వెల్లడించారు.

ఆ విదంగా ప్రైవేటీకరణ ద్వారా రైతులు వినియోగదారులకు మరియు ఉద్యోగులు ఇబ్బంది పడతారని తెలిపారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఆర్‌టీఎస్ రామగుండం థర్మల్ స్టేషన్ ను ఎన్‌టీపీసీ తో కలిపి కడదామని ప్రభుత్వం నిర్ణయించినందున అటు పాల్వంచ లో కూడా ఎన్‌టీపీసీ ఆధ్వర్యంలో తక్కువ రేటుకు జెన్కో ద్వారా నే నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. జేఏసీ కన్వీనర్ పీ. రత్నాకర్ రావు మాట్లాడుతూ దేశంలో కలకత్తా మరియు బొంబాయి అధిక రేట్లకు విద్యుత్ ఇస్తున్నారని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉంటే వినియోగదారులకు రైతులకు తక్కువ రేటుకు విద్యుత్ లభిస్తుందని తెలిపారు. అలాగే ప్రైవేటీకరణను కూడా అడ్డుకుంటామని ఉద్యోగులను ప్రైవేటీకరిస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ క్రమంలో జనవరి 30న చలో ఢిల్లీకి పిలుపునిస్తామని, దేశవ్యాప్త విద్యుత్ ఉద్యోగులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కో కన్వీనర్ బీసీ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యుత్ ప్రైవేటీకరణ కొనసాగుతోందని, అది ప్రవేట్ పరం కాకుండా ఉద్యోగులంతా కలిసి అడ్డుకుంటామన్నారు.

ఇంకా ఎలక్ట్రిసిటీ అమెండ్‌మెంట్ బిల్ 2025 ను కూడా అడ్డుకుంటామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ రెడ్డి, గోవర్ధన్ నెహ్రూ , పరికి సదానందం తో పాటు సుమారు 300 మంది ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీసీలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

● పంచాయతీ ఎన్నికల్లో జీవో 46 తీసుకొచ్చి బీసీలకు మరింత మోసం
● రాష్ట్రంలో కులగరణ కోసం 200 కోట్లు ఖర్చు చేశారు ● కుల గణన పేరుతో బీసీలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
● అప్రమత్తంగా ఉండకపోతే బీసీలకు నష్టమే ● రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ తమ ద్వంద్వ నీతిని అమలు చేస్తూ తడిగుడ్డతో బీసీల గొంతుకోసిందని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ ఆరోపించారు. గురువారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాజ్యసభ సభ్యులు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా. కె. లక్ష్మణ్ మాట్లాడారు. బీసీలకు విద్య, ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మొదటి నుంచి చెప్పిన కాంగ్రెస్ పార్టీ చివరికి చేతులెత్తేసి భస్మాసుర హస్తంగా మారిందన్నారు. పంచాయతీ ఎన్నికల్లో జీవో నెం.46 తీసుకొచ్చి బీసీలను దగా చేస్తోందనీ, బీసీలకు 42 శాతం కాదు, కనీసం 20 శాతం కూడా ఇవ్వకుండా కేవలం 17 శాతం మాత్రమే కేటాయించడం%% బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తోందన్నారు. కులగణన, సర్వేలు, కోటా కోసం నివేదికలు, అసెంబ్లీలో బిల్లులు, ఢిల్లీలో ధర్నాలు, ఆర్డినెన్స్‌లు, జీవోలు అంటూ వెనుకబడిన వర్గాలను మైమరిపించి, ఆశలు రేకెత్తించి చివరికి బీసీలకు వెన్నుపోటు పొడిచారు. కులగణన సర్వే పేరిట రూ.200 కోట్లు ఖర్చు చేశారు.. ఏమైంది? కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుగా వ్యవహరించారు.

ఆనాడు మహారాష్ట్రలో ఎన్నికలు ఉన్నవి కాబట్టే బీసీల ఓట్ల కోసం రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డిని ప్రేరేపిస్తే, తెలంగాణలో కూడా బీసీ రిజర్వేషన్ల పేరిట హడావుడిగా, ఆశాస్త్రీయంగా సర్వేలు చేశారు. ఆ తర్వాత మహారాష్ట్రలో బీసీలపట్ల కాంగ్రెస్ మోసపూరిత చర్యలకు ప్రభావితం కాకుండా, అక్కడి ప్రజలు కాంగ్రెస్‌కు చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చారు. తెలంగాణలో కొంతమంది కాంగ్రెస్ మాటలు నమ్మి.. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తారని రేవంత్ రెడ్డికి పాలాభిషేకం, పూలాభిషేకం చేశారు. రేవంత్ గౌడ్ అన్నరు, రేవంత్ యాదవ్ అన్నరు, రేవంత్ ముదిరాజ్ అన్నరు. ఇప్పుడు ఏమైంది? బీసీలను కాంగ్రెస్ దోఖా చేసిందన్నారు. 2023 ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి నమ్మించి, ఈరోజు నట్టేట్లో ముంచిందన్నారు. రెండు సంవత్సరాల పాలన తర్వాత ఆ హామీని మోసపరిచి రిజర్వేషన్లు కేవలం 17%కి తగ్గించింది. మోసానికి ఒక రూపం ఉంటే అది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. ఆనాడు బీసీల రిజర్వేషన్ల విషయంలో కాకా కలేల్కర్ కమిషన్, మండల్ కమిషన్ నివేదికలను పట్టించుకోకుండా అడ్డుపడింది. బీసీల సంక్షేమం, న్యాయం కాంగ్రెస్ ఆలోచనలో లేదు. నెహ్రూ కుటుంబమే ప్రధానంగా వారి ఆలోచన. బిహార్ ఎన్నికల్లో ఓట్ల కోసం తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని కాంగ్రెస్ అబద్ధాలు ప్రచారం చేసింది. కానీ అక్కడి ప్రజలు వాటిని నమ్మలేదు, కాంగ్రెస్‌ను తిరస్కరించారు. ఎలాంటి రిజర్వేషన్ల పెంపు జరగకముందే 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు తెలంగాణలో ఇచ్చినట్లు దేశవ్యాప్తంగా చెప్పుకుంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ చేస్తున్న మోసాన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారు. మొదట కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బురిడీ కొట్టించి, ఆ తర్వాత ఆశలు రేపి చివరికి కాంగ్రెస్ నయవంచన చేసిందన్నారు. రాజ్యాంగ మార్గదర్శకాలు, సుప్రీంకోర్టు ఆంక్షలు,



అమల్లో ఉన్న చట్టాలు అన్నీ పరిగణనలోకి తీసుకోకుండా అసెంబ్లీ ఎన్నికల లబ్ధి కోసం కాంగ్రెస్ అలవికాని హామీలను గుప్పించిందన్నారు. కోర్టులో బీసీ రిజర్వేషన్ల అంశంపై విచారణ నడుస్తున్నప్పటికీ ఎన్నికలు హడావుడిగా నిర్వహిస్తున్నారు. ఎన్టీ రామారావు హయాంలో 1988లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే ఇవాళ వాటిని కేవలం 17 శాతానికి తగ్గించారు. పార్టీ పరంగా కాంగ్రెస్ అభ్యర్థులకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం అంటే ఎవరిని మభ్యపెడుతున్నారు? స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరంగా సింబల్స్ ఉండవు ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ చేసిన కామారెడ్డి %దీజ% డిక్లరేషన్‌లో 42% రిజర్వేషన్లు హామీ ఇచ్చి ఇప్పుడు పంచాయతీ ఎన్నికల్లో 17%కి మాత్రమే పరిమితం చేశారు. ఇది కాంగ్రెస్ చేస్తున్న కపట నాటకం ఆడుతున్నారని విమర్శించారు.

## రేర్ ఎర్త్ మాగ్నెట్స్ రేసులో భారత్!

భారత ప్రభుత్వం తాజాగా ఆమోదించిన అరుదైన భూ శాశ్వత అయస్కాంతాల (రేర్ ఎర్త్ పర్మనెంట్ మాగ్నెట్స్ ) తయారీ పథకం దేశ పారిశ్రామిక రంగానికి, ముఖ్యంగా అధునాతన సాంకేతిక రంగాలకు ఒక మైలురాయిగా నిలవనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్, దేశంలో సింటర్డ్ అరుదైన భూ శాశ్వత అయస్కాంతాల ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ఉద్దేశించిన రూ. 7,280 కోట్ల భారీ పథకానికి ఆమోద ముద్ర వేసింది. ఈ పథకం ముఖ్య లక్ష్యం ఏమిటంటే, భారతదేశంలో సంవత్సరానికి 6,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని సృష్టించడం. ఈ అయస్కాంతాలు కేవలం సాధారణ వస్తువులు కావు, ఇవి ఆధునిక సాంకేతికతకు గుండె వంటివి.ప్రస్తుత ప్రపంచంలో విద్యుత్ వాహనాలు, పవన యంత్రాలు, వైమానిక యంత్రాలు, కృత్రిమ ఉపగ్రహాలు, చరవాణి యంత్రాలు మరియు వైద్య పరికరాలు వంటి కీలక రంగాలలో ఈ అరుదైన భూ అయస్కాంతాలు అత్యంత అవసరం. వీటి శక్తి సామర్థ్యం చాలా ఎక్కువ కాబట్టి, చిన్న పరిమాణంలో కూడా ఇవి అత్యధిక పనితీరును అందిస్తాయి. ఉదాహరణకు, ఒక కిలో బరువును ఎత్తడానికి సాధారణ అయస్కాంతం కంటే, అరుదైన భూ అయస్కాంతం చాలా చిన్న ముక్క సరిపోతుంది. ఈ అయస్కాంతాల తయారీలో ముఖ్యంగా నియోడిమియం వంటి అరుదైన భూ లోహాలను ఉపయోగిస్తారు. వీటి ఉత్పత్తిలో లోహాలను వాటి ఆక్సైడ్ నుండి వేరు చేయడం, వాటిని మిశ్రమ లోహాలుగా మార్చడం మరియు చివరికి అయస్కాంతాలుగా రూపొందించడం అనే మూడు కీలక దశలపై ఈ పథకం దృష్టి సారించనుంది. ఈ పథకం మొత్తం ఏడు సంవత్సరాల పాటు అమలు అవుతుంది. ఇందులో తొలి రెండేళ్లు ఉత్పత్తి సౌకర్యాల ఏర్పాటు కోసం, ఆ తర్వాత ఐదేళ్లు తయారీదారులకు ప్రోత్సాహకాలు అందించడానికి కేటాయించారు. ఈ రూ. 7,280 కోట్ల నిధులలో, రూ. 6,450 కోట్లు అమ్మకాలతో ముడిపడిన ప్రోత్సాహకాలుగా మరియు మిగిలిన రూ. 750 కోట్లు ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేయడానికి మూలధన సహాయంగా అందించనున్నారు. ప్రపంచ పోటీ బిడ్డింగ్ ద్వారా ఐదుగురు లబ్ధిదారులను ఎంపిక చేసి, ఒక్కో యూనిట్‌కు గరిష్టంగా సంవత్సరానికి 1,200 టన్నుల సామర్థ్యాన్ని కేటాయించాలని ప్రభుత్వం యోచిస్తోంది.ఈ పథకం ద్వారా భారతదేశానికి అనేక రకాల ప్రయోజనాలు చేకూరనున్నాయి. మొట్టమొదటి మరియు ముఖ్యమైన ప్రయోజనం ఏమిటంటే, ప్రపంచ మార్కెట్లో 90% పైగా ఆధిపత్యం చెలాయిస్తున్న చైనాపై ఆధారపడటాన్ని తగ్గించడం. ప్రస్తుతం, భారతదేశం తన అవసరాల కోసం వీటిని దిగుమతి చేసుకుంటోంది, అయితే దేశీయ ఉత్పత్తి సామర్థ్యం పెరిగితే, భారత్ స్వావలంబన సాధిస్తుంది మరియు భవిష్యత్తులో సరఫరా గొలుసు అంతరాయాల నుండి రక్షణ పొందుతుంది. రెండవది, ఇది ఉపాధి అవకాశాలను సృష్టించి, పెట్టుబడులను ఆకర్షిస్తుంది. మూడవది, ఈ అయస్కాంతాలు విద్యుత్ వాహనాల తయారీకి మరియు 2070 నాటికి నికర శూన్య లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషించే పునరుత్పాదక శక్తి రంగాల అభివృద్ధికి ఊతమిస్తాయి. మొత్తంగా, ఈ పథకం భారతదేశాన్ని ప్రపంచ అరుదైన భూ అయస్కాంతాల మార్కెట్‌లో ఒక ముఖ్యమైన ఆటగాడిగా నిలబెట్టేలా మరియు కీలకమైన సాంకేతిక రంగాలలో దేశీయ సామర్థ్యాన్ని బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.అరుదైన భూ అయస్కాంతాల తయారీలో భారతదేశం మళ్లీ రేసులోకి రావడానికి ఒక ముఖ్యమైన చారిత్రక నేపథ్యం ఉంది. ప్రపంచంలోనే ఆరవ అతిపెద్ద అరుదైన భూ నిల్వలు భారతదేశంలో ఉన్నప్పటికీ, దశాబ్దాలుగా వాటిని కేవలం ముడి ఖనిజాలుగా మాత్రమే వెలికితీసి, వాటిని శుద్ధి చేసి, అధునాతన అయస్కాంతాలుగా మార్చే ప్రాసెసింగ్ మరియు తయారీ రంగంలో వెనుకబడి ఉంది. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టడం, సాంకేతికతను అభివృద్ధి చేయడం మరియు పూర్తిస్థాయి సరఫరా గొలుసును నిర్మించడంలో ఆలస్యం జరిగింది. అందుకే, భారతదేశం ఇప్పటివరకు తన అవసరాలలో దాదాపు వంద శాతం ఈ అయస్కాంతాల కోసం చైనాపై ఆధారపడాల్సి వచ్చింది. చైనా, 1990ల నుండి వ్యూహాత్మకంగా ఈ రంగంపై భారీగా పెట్టుబడులు పెట్టింది, దీనివల్ల ప్రపంచ ఉత్పత్తిలో మరియు శుద్ధిలో 90 శాతానికి పైగా ఆధిపత్యాన్ని సాధించింది. ఈ ఆధిపత్యమే, చైనాకు ఒక రాజకీయ, ఆర్థిక అస్త్రాన్ని ఇచ్చింది. ఉదాహరణకు, అమెరికా వంటి దేశాలతో వాణిజ్య ఉద్రిక్తతలు పెరిగినప్పుడు, చైనా ఈ కీలకమైన అయస్కాంతాల ఎగుమతిని నిలిపివేసి, ప్రపంచ దేశాలను కలవరపరిచింది. అయితే, గత కొన్ని సంవత్సరాలుగా, భారతదేశం ఈ వ్యూహాత్మక లోపాన్ని గుర్తించింది. చైనాపై పూర్తిగా ఆధారపడటం వల్ల సరఫరా గొలుసులో అనిశ్చితి ఏర్పడుతోందని, ఇది రక్షణ, అంతరిక్ష మరియు విద్యుత్ వాహనాల వంటి కీలక రంగాలకు పెను ప్రమాదమని గ్రహించింది. దీనికి తోడు, అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా వంటి ఇతర ప్రపంచ దేశాలు కూడా చైనా ఆధిపత్యాన్ని తగ్గించడానికి తమ సొంత అరుదైన భూ తయారీ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడానికి భారీ పథకాలు మరియు భాగస్వామ్యాలను ప్రారంభించాయి. ఉదాహరణకు, అమెరికా తన మిత్రదేశాలైన ఆస్ట్రేలియా వంటి వాటి ఖనిజాలను పొంది, వాటిని దేశీయంగా ప్రాసెసింగ్ చేసే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. రష్యా వంటి దేశాలతో కూడా భారతదేశం అరుదైన భూ ఖనిజాల అన్వేషణ, ప్రాసెసింగ్ సాంకేతికత కోసం చర్చలు జరుపుతోంది. ఈ ప్రపంచవ్యాప్త మార్పుల నేపథ్యంలో, భారత ప్రభుత్వం ఇప్పుడు ప్రకటన చేసిన ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహక పథకం (పీఎల్ఐ వంటి ప్రోత్సాహకం) ఒక వ్యూహాత్మక అడుగు.ఈ పథకం ద్వారా, దేశీయ కంపెనీలకు భారీగా ఆర్థిక ప్రోత్సాహకాలను అందించడం ద్వారా, కేవలం ముడిసరుకును వెలికితీయడం మాత్రమే కాకుండా, దానిని నియోడిమియం వంటి మిశ్రమ లోహాలుగా మార్చడం మరియు చివరికి అత్యధిక శక్తి సామర్థ్యం గల శాశ్వత అయస్కాంతాలుగా తయారుచేయడం అనే సంక్లిష్టమైన తయారీ ప్రక్రియపై దృష్టి సారిస్తోంది. ప్రస్తుత ప్రభుత్వ రంగ సంస్థలు మరియు కొన్ని ప్రైవేట్ సంస్థలు పరిమిత స్థాయిలో పరిశోధనలు, చిన్నపాటి ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నప్పటికీ, ఈ కొత్త పథకం భారీ పెట్టుబడులను మరియు టాటా, రిలయన్స్ వంటి పెద్ద పారిశ్రామిక సంస్థలను ఈ కీలక రంగంలోకి ఆకర్షించే అవకాశం ఉంది. దేశీయ ఉత్పత్తిని పెంచడం ద్వారా, ఆత్మనిర్భర భారత్ లక్ష్యానికి అనుగుణంగా, భారతదేశం అంతర్జాతీయంగా అరుదైన భూ అయస్కాంతాల సరఫరాలో కేవలం వినియోగదారుగా కాకుండా, ఒక ముఖ్యమైన ఉత్పత్తిదారుగా తిరిగి నిలబడటానికి ఈ చారిత్రక అడుగు వేసింది.ఈ పథకంలో భాగంగా, సమారియం-కోబాల్ట్ అయ స్కాంతాల వంటి అధునాతన అయస్కాంతాల తయారీ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేయడం, రక్షణ మరియు అణుశక్తి రంగాల అవసరాలను తీర్చడానికి భారతదేశం యొక్క సంకల్పాన్ని స్పష్టం చేస్తోంది. ఒకప్పుడు నిర్లక్ష్యంగా ఉన్న ఈ రంగం ఇప్పుడు ప్రభుత్వ దృష్టి, భారీ నిధులు మరియు ప్రపంచ అవకాశాల కలయికతో భారతదేశాన్ని రేర్ ఎర్త్ మాగ్నెట్స్ రేసులోకి గట్టిగా తిరిగి తీసుకువచ్చింది.భారత ప్రభుత్వం ఆమోదించిన అరుదైన భూ అయస్కాంతాల తయారీ పథకం అనేది కేవలం ఆర్థిక ప్రోత్సాహం మాత్రమే కాదు, ఇది దేశ యొక్క వ్యూహాత్మక స్వాతంత్ర్యాన్ని మరియు ఆర్థిక పారిశ్రామిక భవిష్యత్తును నిర్దేశించే ఒక చారిత్రక నిర్ణయం. దశాబ్దాలుగా ఒకే దేశంపై ఆధారపడటం వల్ల ఎదురైన సరఫరా గొలుసు ప్రమాదాలను మరియు సాంకేతిక పరిమితులను అధిగమించే లక్ష్యంతో ఈ పథకం రూపొందించబడింది. ఇది దేశీయంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా రక్షణ, అంతరిక్ష పరిశోధనలు, విద్యుత్ వాహనాలు మరియు పునరుత్పాదక ఇంధన రంగాలకు సురక్షితమైన, స్థిరమైన సరఫరాను అందిస్తుంది. ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్న ఇతర దేశాలు అనుసరించినట్లుగానే, భారతదేశం కూడా ఇప్పుడు ముడిసరుకు వెలికితీత నుండి అత్యున్నత స్థాయి తయారీ వరకు సమగ్రమైన సరఫరా గొలుసును నిర్మించాలని సంకల్పించింది. ఈ చర్యతో, భారతదేశం త్వరలోనే అంతర్జాతీయ రేర్ ఎర్త్ మాగ్నెట్స్ మార్కెట్‌లో కేవలం వినియోగదారుగా కాకుండా, ఒక కీలకమైన, శక్తివంతమైన ఉత్పత్తిదారుగా తనస్థానాన్ని పదిలపరిచేటట్టు ప్రయత్నం చేసుకుంటుంది.

# బీసీల ఆకాంక్ష రేవంత్ నెరవేర్చేనా?

- బిసి ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి కాంగ్రెస్ యత్నాలు
- బ్యాక్-టు-బ్యాక్ విజయాలు కొత్త ఉత్సాహాన్ని ఇస్తున్న సిఎం
- జూబ్లీ గెలుపుతో పట్టణ ప్రాంతాల్లో పార్టీ పట్టు పెరుగుతోందనే నిదర్శనం
- కీలక కమిటీలలో బీసీ నాయకులకు సముచిత స్థానం
- అన్ని సామాజిక వర్గాల భాగస్వామ్యాన్ని పెంచడానికి యత్నాలు



**తేజస్విని**
**హైదరాబాద్**

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేయడంతో రాజకీయ పార్టీలన్నీ స్థానిక పోరుకు సిద్ధమవుతున్నాయి. ఇలాంటి కీలక తరుణంలో, అధికార కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బ్యాక్-టు-బ్యాక్ విజయాలు కొత్త ఉత్సాహాన్ని ఇస్తున్నాయి. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడం, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో కూడా పార్టీ పట్టు పెరుగుతున్నదనడానికి నిదర్శనంగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అయితే, రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ఉన్న వెనుకబడిన తరగతుల (బిసి)ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే చర్యలు ఇప్పుడు అత్యంత కీలకంగా మారాయి. గతంలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించినా, న్యాయపరమైన అడ్డంకుల వల్ల ఆ ప్రయత్నం తాత్కాలికంగా నిలిచిపోయింది. ఇప్పుడు పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే బీసీలకు రాజకీయ పదవుల కేటాయింపుపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కేవలం ఎన్నికల హామీలు, చట్టాలకే పరిమితం కాకుండా, నామినేటెడ్ పదవులు, కార్పొరేషన్ చైర్మన్ స్థానాలు, కీలక కమిటీలలో బీసీ వర్గాలకు చెందిన నాయకులకు సముచిత స్థానం కల్పించడం ద్వారానే వారి విశ్వాసాన్ని మరింతగా చూరగొనవచ్చు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో బీసీల మద్దతు కీలకమని రేవంత్ రెడ్డికి తెలుసు. అందుకే, వారికి సరైన రాజకీయ ప్రాధాన్యత కల్పించడం ద్వారా ఆయన తన ముఖ్యమంత్రి స్థానాన్ని, పార్టీపై తన పట్టును మరింత బలోపేతం చేసుకోవచ్చు. కీలకమైన రాజకీయ పదవులను బీసీలకు కేటాయించడం అనేది కేవలం సామాజిక న్యాయం మాత్రమే కాదు, బలమైన రాజకీయ వ్యూహం కూడా. ఇది పార్టీ సంస్థాగత బలాన్ని పెంచడమే కాకుండా, రాబోయే స్థానిక ఎన్నికల్లో, ముఖ్యంగా పంచాయతీ ఎన్నికల్లో, కాంగ్రెస్‌కు అఖండ విజయాన్ని చేకూర్చడానికి దోహదపడుతుంది. బీసీ వర్గాల ప్రజలు తమ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్షాన నిలబడతారనే స్పష్టమైన సంకేతాన్ని ఈ నిర్ణయాలు పంపుతాయి.సమర్థత, నిబద్ధత ఉన్న బీసీ నాయకులకు రాజకీయ పదవులను కేటాయించడం ద్వారా, సీఎం రేవంత్ రెడ్డి తన ప్రభుత్వానికి అన్ని వర్గాల మద్దతు ఉందని నిరూపించుకోవచ్చు. ఇది ప్రతిపక్షాల విమర్శలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి, పరిపాలనలో అన్ని సామాజిక వర్గాల భాగస్వామ్యాన్ని పెంచడానికి సహాయపడుతుంది. జూబ్లీహిల్స్‌లో సాధించిన విజయం ఒక ఉదాహరణ మాత్రమే, కానీ పంచాయతీ ఎన్నికల్లో గెలుపే రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పునాదిని పటిష్టం చేస్తుంది. ఈ నేపథ్యంలో, బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా రేవంత్ రెడ్డి తన నాయకత్వాన్ని, ప్రభుత్వాన్ని మరింత శక్తివంతం చేసుకోవడానికి ఇది సరైన సమయం.

తెలంగాణ రాష్ట్రంలో బీసీ (వెనుకబడిన తరగతులు) వర్గం కేవలం ఒక ఓటు బ్యాంకు మాత్రమే కాదు, రాష్ట్ర రాజకీయ గమనాన్ని, అధికార పీఠాన్ని నిర్ణయించగలిగే కీలక శక్తి. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న ఈ వర్గానికి సముచిత రాజకీయ ప్రాధాన్యత కల్పించాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు నామినేటెడ్ పదవులు, కీలక సంస్థల చైర్మన్ స్థానాలు కేటాయించడానికి సిద్ధమవుతోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు ఈ నియామక ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా, కాంగ్రెస్ పార్టీ బీసీల సంక్షేమం పట్ల తన నిబద్ధతను చాటుకోవాలని, తద్వారా రేవంత్ రెడ్డి తన నాయకత్వ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర స్థాయిలో అత్యంత ముఖ్యమైనవి, భారీ నిధులు విస్తృత అధికారాలు కలిగినవి రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ల చైర్మన్ మరియు డైరెక్టర్ పదవులు. రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ), పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీఎస్ఐఐసీ), సీడ్స్ కార్పొరేషన్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వంటి ఆర్థికంగా బలంగా ఉన్న సంస్థల చైర్మన్ పదవులకు బీసీ నాయకులను పెద్ద సంఖ్యలో నామినేట్ చేయడం ద్వారా, వారిలో ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుంది. ముఖ్యంగా, అబ్కారీ, పౌర సరఫరాల శాఖ, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ల వంటి కీలక విభాగాల చైర్మన్లను బీసీ వర్గాల నుంచి ఎంపిక చేయడం ద్వారా, పాలనా వ్యవహారాల్లో అన్ని వర్గాలకు భాగస్వామ్యం కల్పించామనే బలమైన రాజకీయ సంకేతాన్ని రేవంత్ రెడ్డి విజయవంతంగా పంపగలుగుతారు. ఈ కీలక పదవుల ద్వారా నాయకులు తమ పరిధిలో అభివృద్ధి పనులను చేపట్టడానికి, తద్వారా ప్రజా మద్దతును కూడగట్టుకోవడానికి అవకాశం ఉంటుంది.గ్రామీణ ప్రాంత రాజకీయాలను ప్రభావితం చేసే స్థానిక సంస్థల్లో మార్కెట్ కమిటీల పాత్ర చాలా కీలకం. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ, ముఖ్యంగా వ్యవసాయంపై ఆధారపడిన ప్రాంతాల్లో ఈ వ్యవసాయ మార్కెట్ కమిటీలు స్థానికంగా బలమైన రాజకీయ కేంద్రాలుగా పనిచేస్తాయి. వీటి చైర్మన్ స్థానాలను బీసీ వర్గాలకు చెందిన నాయకులకు కేటాయించడం అనేది గ్రామస్థాయిలో కాంగ్రెస్ పట్టును పెంచడానికి ఒక అద్భుతమైన మార్గం. బీసీలలోని వివిధ ఉపకులాలకు (సబ్-కాస్ట్స్) ప్రాధాన్యత ఇస్తూ ఈ పదవులను పంచడం ద్వారా, ప్రభుత్వం కేవలం ఒక ఉపకులంపైనే కాకుండా, మొత్తం బీసీ సామాజిక వర్గాన్ని ఏకం చేయగలదనే విశ్వాసం పెరుగుతుంది. ఇదే స్థానిక సంస్థల ఎన్నికల్లో, ముఖ్యంగా పంచాయతీ ఎన్నికల్లో, పార్టీకి భారీగా ఓట్లు తెచ్చిపెడుతుంది.

జ్ఞాన సముపార్జన, విద్యా రంగాలకు సంబంధించిన గ్రంథాలయ సంస్థల చైర్మన్ పదవులు, ఉన్నత కమిషన్లలో సభ్యుల స్థానాలు కూడా బీసీ మేధావులను గౌరవించడానికి చక్కని వేదికలు. జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ పదవులు స్థానిక బీసీ విద్యావంతులకు మంచి గుర్తింపునిస్తాయి. అదే విధంగా, అత్యున్నత సంస్థలైన ఉన్నత విద్యా మండలి , పలు విశ్వవిద్యాలయాల వైస్-ఛాన్సలర్ స్థానాలకు విద్యా రంగంలో అనుభవం, నిబద్ధత ఉన్న బీసీ మేధావులను నామినేట్ చేయడం ద్వారా, విద్యావంతులైన బీసీ వర్గం కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలుస్తుంది. వీటితో పాటు, బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు, రైతు కమిషన్, సమాచార కమిషనర్ పదవులను అర్హులైన బీసీలకు కేటాయించడం సామాజిక న్యాయానికి ఒక నిదర్శనంగా నిలుస్తుంది.

మతపరమైన అంశాల్లోనూ, ఆయా వర్గాల మనోభావాలను గౌరవించడానికి ఆలయ పాలక మండళ్లు (ట్రస్ట్ బోర్డులు) చక్కని అవకాశం. ముఖ్యమైన దేవాలయాలు, దేవాదాయ ధర్మాదాయ సంస్థల ట్రస్ట్ బోర్డుల చైర్మన్ మరియు సభ్యుల నియామకాల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించడం ద్వారా, ఆయా వర్గాల భక్తి, సాంస్కృతిక అంశాలను ప్రభుత్వం గౌరవించినట్లవుతుంది. ఈ చర్యలన్నీ కలిసి, రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అనేది కేవలం ఎన్నికల హామీలకే పరిమితం కాకుండా, పాలనలో అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యతనిచ్చే ప్రజా ప్రభుత్వం అనే భావనను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తుంది. ఈ నామినేటెడ్ పదవుల కేటాయింపు రేవంత్ రెడ్డికి ఒక తక్షణ రాజకీయ లాభాన్ని చేకూరుస్తుంది. ఈ పదవులను దక్కించుకున్న బీసీ నాయకులు తమ వర్గంలో సీఎం రేవంత్ రెడ్డికి గట్టి మద్దతుదారులుగా మారుతారు. నామినేషన్లు దక్కని, లేదా ఎన్నికల్లో టికెట్లు లభించని ద్వితీయ శ్రేణి బీసీ నాయకులకు ఈ పదవులు లభిస్తే, వారిలో పార్టీ పట్ల, ముఖ్యమంత్రి పట్ల నమ్మకం పెరుగుతుంది. తద్వారా పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నిండి, పంచాయతీ ఎన్నికలకు రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తారు. 'బీసీలకు రాజకీయంగా న్యాయం చేసింది కాంగ్రెస్సే' అనే బలమైన సందేశం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి, రేవంత్ రెడ్డి తన నాయకత్వంలో కాంగ్రెస్‌ను అన్ని వర్గాల పార్టీగా పటిష్టం చేసుకునే దిశగా ఇది ఒక కీలక ముందడుగు అవుతుంది. ఈ కీలక నియామకాలను త్వరగా పూర్తి చేయడం ద్వారా, స్థానిక ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉన్న బీసీ వర్గాన్ని తనవైపు నిలుపుకుని, రేవంత్ రెడ్డి తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకోవచ్చు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు నామినేటెడ్ పదవులు పెద్ద సంఖ్యలో కేటాయించడం ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తున్నప్పటికీ, ఈ ప్రక్రియలో ఆయనకు అనేక అంతర్గత మరియు బాహ్య సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది. ప్రధానంగా, కాంగ్రెస్ పార్టీలోనే ఈ పదవుల కోసం తీవ్రమైన అంతర్గత పోటీ ఉంటుంది. వివిధ జిల్లాల నుండి, పలు బీసీ ఉపకులాల నుండి (సబ్-కాస్ట్స్), ముఖ్యంగా ఎన్నికల్లో టికెట్లు ఆశించి భంగపడిన సీనియర్ నాయకుల నుండి తీవ్ర ఒత్తిడి ఉంటుంది. పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేసిన వారికి, కొత్తగా ఇతర పార్టీల నుండి వచ్చి చేరిన వారికి మధ్య సమతుల్యత పాటించడం రేవంత్ రెడ్డికి పెద్ద పరీక్షగా మారుతుంది. ఏ ఒక్క వర్గానికి లేదా ఉపకులానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినా, అది మిగిలిన వర్గాల్లో అసంతృప్తికి దారితీసి, స్థానిక సంస్థల ఎన్నికల ముందు పార్టీలో అంతర్గత విభేదాలు తలెత్తే ప్రమాదం ఉంది. ఈ పదవుల కేటాయింపులో సామాజిక న్యాయం, రాజకీయ సమర్థత మధ్య సమతుల్యత సాధించడం అత్యంత కష్టమైన పని.

మరో ముఖ్యమైన సవాలు ఏమిటంటే, నియామక ప్రక్రియలో అర్హత మరియు రాజకీయ ప్రాధాన్యత మధ్య తేడాను స్పష్టంగా చూపడం. కీలకమైన ఆర్థిక మరియు పరిపాలనా సంస్థల చైర్మన్ పదవులకు, కేవలం రాజకీయ పలుకుబడి ఉన్నవారినే కాకుండా, ఆయా రంగాలలో నిజమైన నైపుణ్యం, పరిపాలనా సామర్థ్యం ఉన్న బీసీ నాయకులను ఎంపిక చేయాలి. నామినేటెడ్ పదవులు కేవలం నిరుద్యోగ రాజకీయ నాయకులకు తాత్కాలిక పునరావాస కేంద్రాలుగా మారితే, ప్రభుత్వ పనితీరుపై, పాలనపై ప్రజల్లో చెడ్డ అభిప్రాయం ఏర్పడుతుంది. ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టను దెబ్బతీస్తుంది. నియామకాల్లో పారదర్శకత లేకపోవడం లేదా అవినీతి ఆరోపణలు వచ్చినా, అది బీసీ వర్గాన్ని పార్టీకి దూరం చేసే అవకాశం ఉంటుంది.అంతేకాకుండా, ఈ నియామకాలపై న్యాయపరమైన అడ్డంకులు ఎదురయ్యే అవకాశం ఉంది. గతంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టు తీర్పుల కారణంగానే 50 శాతం రిజర్వేషన్లు నిలిచిపోయాయి. రాష్ట్ర స్థాయిలో జరిగే కార్పొరేషన్లు, కమిషన్ల నియామకాల్లో కూడా, ఇతర వర్గాలు లేదా ప్రతిపక్షాలు న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశం ఉంది. కొన్ని పదవుల విషయంలో 'కొత్త ప్రభుత్వం పాతవారిని తొలగించి తమవారిని నియమించుకుందనే' ఆరోపణలు వస్తే, న్యాయపరమైన చిక్కులు తప్పవు. దీనివల్ల నియామక ప్రక్రియ ఆలస్యమైతే, పంచాయతీ ఎన్నికలకు ముందు పార్టీకి రావాల్సిన రాజకీయ ప్రయోజనం దక్కకుండా పోవచ్చు. ఈ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే, రేవంత్ రెడ్డి ఒక పటిష్టమైన, సమతుల్యమైన 'నియామకాల రోడ్ మ్యాప్' ను అమలు చేయాల్సి ఉంటుంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బీసీ నియామకాల ప్రక్రియలో తలెత్తే అంతర్గత పోటీ మరియు బాహ్య విమర్శలను అధిగమించడానికి ఒక బహుముఖ వ్యూహాన్ని అమలు చేయవచ్చు. ప్రధానంగా, ఆయన నియామకాలను కేవలం రాజకీయ బహుమతులుగా కాకుండా, సామాజిక మరియు పరిపాలనా సంస్కరణల సాధనంగా ప్రజలకు వివరించాలి. ఈ క్రమంలో, పదవుల కేటాయింపులో పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన సీనియర్లతో పాటు, కొత్త తరం యువ బీసీ నాయకులకు మరియు వివిధ బీసీ ఉపకులాల నుండి (సబ్-కాస్ట్స్) విద్యావంతులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమతుల్యత సాధించవచ్చు. ముఖ్యంగా బీసీలలోని అత్యంత వెనుకబడిన ఉపకులాలకు నామినేటెడ్ పదవులలో ప్రత్యేక కోటా ఇవ్వడం ద్వారా, అంతర్గత అసంతృప్తిని తగ్గించి, నిజమైన సామాజిక న్యాయం జరిగిందనే సందేశాన్ని పంపవచ్చు.

అంతర్గత పోటీని తగ్గించడానికి, రేవంత్ రెడ్డి నామినేటెడ్ పదవులను ఒకేసారి కాకుండా, విడతల వారీగా ప్రకటించే వ్యూహాన్ని అనుసరించవచ్చు. మొదటి విడతలో అత్యంత కీలకమైన మరియు ఎక్కువ రాజకీయ ప్రాధాన్యత ఉన్న కార్పొరేషన్ల చైర్మన్ పదవులను ఎంపిక చేసిన వారికి కేటాయించి, ఆ తర్వాత స్థానిక ఎన్నికల సమయంలో మార్కెట్ కమిటీలు, దేవాలయ ట్రస్టు బోర్డులు వంటి స్థానిక పదవులను కేటాయించవచ్చు. ఈ విధంగా, మొదటి విడతలో పదవి దక్కని వారికి, రెండో విడతలో అవకాశం ఉంటుందనే ఆశను నిలపడం ద్వారా అసంతృప్తిని తాత్కాలికంగా అదుపు చేయవచ్చు. అంతేకాకుండా, నియామకాలు దక్కని సీనియర్ నాయకులను, పార్టీ సంస్థాగత కమిటీలలో లేదా ఎన్నికల ప్రచార కమిటీలలో కీలక పాత్రలు ఇచ్చి గౌరవించడం ద్వారా వారి రాజకీయ ఆశయాలను సంతృప్తి పరచవచ్చు.న్యాయపరమైన అడ్డంకులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి, ప్రభుత్వం నియామకాలకు సంబంధించిన స్పష్టమైన మార్గదర్శకాలు మరియు పారదర్శక విధానం రూపొందించాలి. ఏ పదవిని ఏ బీసీ ఉపకులానికి లేదా ఏ ప్రాంతానికి కేటాయించారనే దానిపై స్పష్టమైన విధానాన్ని ప్రజల ముందు ఉంచడం వల్ల ప్రతిపక్షాల విమర్శలకు అవకాశం దొరకదు. కీలక పదవులకు కేవలం రాజీ పద్ధతిలో కాకుండా, దరఖాస్తుల ద్వారా లేదా కమిటీల ద్వారా ఎంపిక చేసి, వారి అర్హతలను (విద్య, అనుభవం) డాక్యుమెంట్ చేయడం ద్వారా న్యాయపరమైన సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవచ్చు. ఈ విధంగా, రేవంత్ రెడ్డి కేవలం రాజకీయ పంపిణీదారుగా కాకుండా, సామాజిక న్యాయాన్ని పటిష్ట పరిచే సమర్థవంతమైన నాయకుడిగా తన ప్రతిష్టను పెంచుకోవచ్చు.కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత నాయకత్వ బలోపేతానికి మాత్రమే కాకుండా, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ దీర్ఘకాలికంగా పటిష్టంగా స్థిరపడటానికి ఒక కీలకమైన వ్యూహాత్మక అడుగు. గత దశాబ్ద కాలంగా, రాష్ట్రంలో బీసీ వర్గం మద్దతు ఎక్కువగా ప్రాంతీయ పార్టీ అయిన బీఆర్ఎస్‌కు లేదా జాతీయ పార్టీ అయినప్పటికీ బీజేపీకి పరిమితమైంది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పూర్తి స్థాయిలో బలపడాలంటే, అత్యధిక సంఖ్యలో ఉన్న ఈ బీసీ ఓటు బ్యాంకును శాశ్వతంగా తమవైపు తిప్పుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత, నామినేటెడ్ పదవులను బీసీ వర్గానికి చెందిన సమర్థవంతమైన నాయకులకు పెద్దఎత్తున కేటాయించడం ద్వారా, కాంగ్రెస్ పార్టీ బీసీల సంక్షేమాన్ని ఎన్నికల హామీలకే పరిమితం చేయకుండా, రాజకీయ అధికారంలో భాగస్వామ్యం కల్పించిందనే నమ్మకాన్ని కల్పించ గలుగుతుంది. ఈ చర్య స్థానిక ఎన్నికల ముందు పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపి, సంస్థాగత నిర్మాణాన్ని కింది స్థాయి నుంచి బలోపేతం చేస్తుంది.

ఈ నియామకాల ద్వారా కాంగ్రెస్ పార్టీ రెండు ముఖ్యమైన ప్రయోజనాలను ఏకకాలంలో సాధించవచ్చు. మొదటిది, సామాజిక సమీకరణ. బీసీలలోని వివిధ ఉపకులాల నాయకులకు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లు, జిల్లా గ్రంథాలయ సంస్థలు, మార్కెట్ కమిటీల చైర్మన్ పదవులను పంపిణీ చేయడం ద్వారా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని ప్రతి మూలకూ చేరుకోగలుగుతుంది. ఒక్కో ఉపకులం నుండి ఒక బలమైన నాయకుడికి పదవి కట్టబెడితే, ఆ నాయకుడు తమ కుల ఓటు బ్యాంకును కాంగ్రెస్‌కు మళ్లించడంలో కృషి చేస్తారు. ఇది రాబోయే పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు క్షేత్ర స్థాయిలో బలమైన పునాదిని అందిస్తుంది. రెండో ప్రయోజనం నాయకత్వ విస్తరణ. ఎన్నికల్లో గెలవకపోయినా, పార్టీ కోసం దశాబ్దాలుగా కష్టపడుతున్న ద్వితీయ శ్రేణి బీసీ నాయకులకు ఈ పదవులు లభించినప్పుడు, వారిలో పార్టీ పట్ల, దాని సిద్ధాంతాల పట్ల విధేయత పెరుగుతుంది. ఈ నాయకత్వం భవిష్యత్తులో స్థానిక ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ బలంగా నిలబడటానికి దోహదపడుతుంది.

మరోవైపు, బీసీలకు ఈ కీలక పదవుల కేటాయింపు ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోగలదు. తెలంగాణలో బీసీలకు న్యాయం చేయడంలో బీఆర్ఎస్, బీజేపీ విఫలమయ్యాయని, కాంగ్రెస్ మాత్రమే నిజమైన సామాజిక న్యాయాన్ని అమలు చేస్తోందని బలంగా ప్రచారం చేసుకోవచ్చు. ముఖ్యంగా, బీసీ రిజర్వేషన్లపై న్యాయపరమైన అడ్డంకులు ఉన్న నేపథ్యంలో, చట్టాల ద్వారా చేయలేని దానిని, అధికార బలంతో నామినేషన్ల రూపంలో సాధించి చూపిందని చెప్పుకోవచ్చు. ఈ విధంగా, స్థానిక ఎన్నికల యుద్ధంలోకి దిగే ముందు, కాంగ్రెస్ పార్టీ ఒక స్పష్టమైన మరియు విజయవంతమైన సామాజిక ఎజెండాతో ముందుకు వెళ్ళే అవకాశం ఉంటుంది. ఈ నామినేషన్ల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తన అధికారాన్ని తాత్కాలికంగా కాకుండా, దీర్ఘకాలికంగా స్థిరపరుచుకోవడానికి బలమైన బీసీ పునాదిని వేసుకోగలుగుతుంది.

# ఇండియా కూటమిలో చిచ్చు...

- రాను రానూ దూరమవుతున్న పార్టీలు
- బీహార్ ఫలితాలతో పెరిగిన అంతరాలు
- మిత్ర పార్టీలను విశ్వాసంలోకి తీసుకోని కాంగ్రెస్
- దారుణ ఎన్నిక ఫలితాల తో కస్సుబుస్సు లాడుతున్న మిత్రులు
- క్షీణిస్తున్న ప్రభతో రాహుల్ భవిత్వం ఏమిటన్న ఆందోళనలు



**సయ్యద్ నిసార్ అహ్మద్**
**-780 101 9343**

గత లోక్ సభ ఎన్నికలతో బలమైన ప్రతిపక్ష నేతగా విపక్ష కూటమికి నాయకుడిగా ఎదిగిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఆ తరువాత కాలం పెద్దగా కలిసొచ్చేలా కనిపించడంలేదు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటమితో మొదలైన రాహుల్ గాంధీ ప్రభావ పతనం ఆ తరువాత ఢిల్లీ, తాజాగా బీహార్ ఎన్నికల ఫలితాలతో మరింత మసకబారుతోంది. దీనికి కారణాలు అనేకమున్నాయి. విపక్ష కూటమికి నాయకత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ బీజేపీ ప్రభుత్వాన్ని కట్టడి చేస్తున్న ప్రయత్నంలో తన మిత్ర పార్టీలను విశ్వాసంలోకి తీసుకోవడంలేదు. వన్ మెన్ షో తరహా నిర్ణయాలతో ముందుకెళ్తున్నారు. ఈ తీరుతో లోలోన గుర్రుగా ఉన్న ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు తాజాగా బీహార్ ఎన్నికల ఫలితాలతో రాహుల్ గాంధీ తీరుపై పరోక్షంగా మండిపడుతున్నారు. ఈ పరిణామాలు ఇండియా కూటమిలో చిచ్చురేపే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇండియా కూటమిలో ఉన్న పార్టీలు అన్నీ ఈ దారుణమైన ఫలితాల మీద కస్సుబుస్సు మంటున్నాయి. ఇండియా కూటమిలో ఉన్న పార్టీలు అన్నీ ఈ దారుణమైన ఫలితాల మీద కస్సుబుస్సు మంటున్నాయి.

తప్పు అంతా కాంగ్రెస్ మీదకు నెడుతున్నాయి. కాంగ్రెస్ ఒంటెద్దు పోకడలు, మిత్రులకు విలువ గౌరవం ఇవ్వకపోవడం కాంగ్రెస్ రాష్ట్ర శాఖల కర్ర పెత్తనంతో ప్రాంతీయ పార్టీలు బలి అయిపోతున్నాయన్న విమర్శలు ఇండియా కూటమిలో మొదలయ్యాయి. కాంగ్రెస్ పెద్దన్న వైఖరి కారణంగా మిత్రులు నష్టపోతున్నారు అన్న భావన ఇండియా కూటమిలోని భాగస్వామ్య పార్టీలలో మొదలైంది. ప్రాంతీయ పార్టీలకు విలువ ఇచ్చి జాతీయ స్థాయిలో కాంగ్రెస్ చూసుకోవాలని మొదటి నుంచి ఆప్ చెబుతూ వస్తోంది. అది కాంగ్రెస్ వినకపోవడం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వేరేగా పోటీ చేసి ఆప్ విజయావకాశాలను దెబ్బ కొట్టడంతో బీహార్ లో ఆప్ సొంతంగానే అభ్యర్థులను పెట్టి పోటీకి దిగింది. ఈ పరిణామాలన్నింటికీ కాంగ్రెస్ కర్రపెత్తనం తీరేనని విమర్శలు వస్తున్నాయి. ఇక జార?ండ్ ముక్తీ మోర్చా బీహార్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంది. కాంగ్రెస్ వ్యవహార శైలి వల్లనే ఆ పార్టీ ఏకంగా ఎన్నికలకు దూరంగా ఉండిపోయింది. వీటికి మించి బీహార్ లో ఆర్జేడీ ఓటమికి కాంగ్రెస్ ప్రధాన కారణం అని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర యూనిట్లు చేస్తున్న పెత్తనం గత్తకపోతే కూటమికే ముప్పు అని శివసేన ఇప్పటికే స్పష్టం చేసింది. బీహార్ ఎన్నికల ఫలితాలు వేకప్ కాల్ లాంటివి అని కూడా ఆ పార్టీ చెప్పుకొచ్చింది.

మరోవైపు బీహార్ ఎన్నికల ఫలితాల మీద సమాజ్ వాదీ పార్టీ కూడా తనదైన సైలిలో విశ్లేషణ చేసింది. బీహార్ ఎన్నికల ఫలితాల నుంచి పాఠాలు నేర్చుకోవాలని కోరింది. సరైన వ్యూహాలు లేవని పేర్కొంది. ప్రాంతీయ పార్టీలకు విలువ ఇవ్వాలని సూచించింది. ఇక ఎస్పీ నేతలు మరో అడుగు ముందుకేసి అఖిలేష్ యాదవ్ కి ఇండియా కూటమి పగ్గాలు అప్పగించాలని డిమాండ్ కూడా వస్తోంది. ఇక ఇండియా కూటమి వరస వైఫల్యాల నేపథ్యంలో అన్ని పరిస్థితులను కూడా పునరాలోచన చేసుకుని ముందుకు కదలాలని తమిళనాడు సీఎం డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ వ్యాఖ్యలు ఏ మాత్రం తేలికగా తీసుకోవడానికి వీలులేదు. ఆయన వ్యాఖ్యలు నేరుగా రాహుల్ గాంధీని టార్గెట్ చేశాయన్నది కాదనలేని వాస్తవం. ముఖ్యంగా నాయకత్వం లోపాలను కూడా సవరించుకోవాల్సిన అవసరం ఉందని స్టాలిన్ పెద్ద మాటనే వాడారు. ఇవన్నీ చూస్తూంటే మిత్రులు అంతా కాంగ్రెస్ పై గుర్రుగానే ఉన్నారన్నది బోధపడుతోంది.

ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ మరీ ముఖ్యంగా రాహుల్ గాంధీ వన్ మెన్ షో కంటే ఇతర భాగస్వామ్య పార్టీలను కలుపుకొని కథన రంగంలోకి దిగితేనే ఇండియా కూటమి భవిష్యత్తు ఉంటుంది. లేకపోతే కూటమి భవిష్యత్తు ప్రశ్నార్థకంలో పడే ప్రమాదముంది. ఇండియా కూటమిలోని మిత్రులు అంతా గుర్రు మీద ఉన్నారని వస్తున్న వార్తలను కాంగ్రెస్ కొట్టిపారేస్తోంది. కానీ విభేదాలు లేవని స్పష్టంచేసేలా ఇండియా కూటమి పార్టీ భాగస్వామ్యుల తీరు లేదు. బీహార్ ఎన్నికల ఫలితాల అనంతరం కూటమి నేతలు ఒక్కే వేదికపైకి వచ్చి మాట్లాడింది లేదు మాట్లాడుకొంది లేదు. దీంతో ఇండియా కూటమిలో అంతా సవ్యంగా లేదన్నది స్పష్టమవుతోంది. ఇండియా కూటమికి దూరంగా ఉంటున్న ఆప్, టీఎంసీ తరహాలోనే ఇండియా కూటమిలో కొనసాగుతున్న ఇతర భాగస్వామ్య పార్టీలు తమ దారి తాము చూసుకొంటాయా అన్నది ఇపుడు చర్చ సాగుతోంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది
చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్
మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# సంస్థాగత నిధుల సేకరణలో ఏస్ ఇంటర్నేషనల్ ముందంజ

కుప్పం: అధునాతన న్యూట్రిషన్ మరియు డెయిరీ ఇంగ్రెడియెంట్స్ వ్యాపార విస్తరణను వేగవంతం చేయడానికి ఏస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ 35 మిలియన్ అమెరికన్ డాలర్లు (రూ. 305 కోట్లు) నిధులను సమీకరించిందని ఏస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ అధ్యక్షులు సంజీవ్ గోయెల్ తెలిపారు. ఈ పెట్టుబడిని నెదర్లాండ్స్ ఆధారిత అభివృద్ధి ఆర్థిక సంస్థ ఎఫ్ఎంఓ, అలాగే రెస్పాన్స్ఎబిలిటీ, ఇన్‌కోఫిన్ మరియు ఫీడ్జిన్ వెంచర్స్ వంటి గ్లోబల్ ఇన్వెస్టర్లు సమకూర్చారు. ఈ లావాదేవికి ఇన్‌వాల్ క్యాపిటల్ ప్రత్యేక సలహాదారుగా వ్యవహరించింది, ఈ తొలి సంస్థాగత నిధుల సమీకరణ, భారత్ న్యూట్రిషన్‌ను ప్రాసెస్ చేసే విధానం, డెలివర్ చేసే విధానం మరియు వినియోగదారులు అనుభవించే విధానాన్ని కొత్త రూపంలో రూపొందించడానికి ఏస్ చేపట్టిన ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. ఎఫ్ఎంఓ, రెస్పాన్స్ఎబిలిటీ, ఇన్‌కోఫిన్ మరియు ఫీడ్జిన్ వెంచర్స్ నుండి వచ్చిన ఈ మూలధనాన్ని, ఆంధ్రప్రదేశ్‌లోని కుప్పంలో గ్రీన్‌ఫీల్డ్ పూర్తిగా సమగ్రీకృత డెయిరీ ఇంగ్రెడియెంట్స్ మరియు న్యూట్రిషన్ ఫెసిలిటీ మరియు కాంప్లెక్స్ స్థాపనకు మద్దతు ఇవ్వడానికి ఉపయోగిస్తారని చెప్పారు. ఆసియాలో తొలిసారిగా ప్రవేశపెట్టబడుతున్న అత్యాధునిక పాల పోషకాహార ప్రాసెసింగ్ టెక్నాలజీకి మార్గదర్శకంగా కుప్పం సౌకర్యం ఉంటుంది. ఈ ఆధునిక తయారీ యూనిట్, ప్రపంచవ్యాప్తంగా కొన్ని ఎంచుకున్న సౌకర్యాలలో ఒకటి, అనుకూలీకరించిన, అధిక పనితీరు న్యూట్రిషన్ ఇంగ్రెడియెంట్స్ ను ఉత్పత్తి చేయగల సామర్థ్యంతో ఉంటుందన్నారు. ఇవి గ్లోబల్ ఫుడ్ మరియు న్యూట్రిషన్ బ్రాండ్ల పరిణామాలను తీర్చగలవు. కొత్త ఆవిష్కరణలకు అనుగుణంగా రూపుదిద్దబడిన ఈ స్థలం, ఏస్ యొక్క తయారీ విస్తీర్ణాన్ని మరింత బలోపేతం చేస్తుంది. దీని ద్వారా వేగవంతమైన విస్తరణ, కొత్త ఉత్పత్తి వర్గాలలో విభిన్నతను సాధించవచ్చు. భారత్ మరియు ప్రపంచవ్యాప్తంగా అధిక పనితీరు గల, కస్టమర్ అవసరాలకు సరిపోయే న్యూట్రిషన్ ఉత్పత్తుల పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి ఇది సహాయపడుతుందని తెలిపారు.



## అగ్ని గ్రంథి కేన్సర్ ప్రమాదంపై అత్యవసర హెచ్చరిక మరింత జాగ్రత్త



భారతదేశంలో అగ్ని గ్రంధి కేన్సర్ వేగంగా పెరుగుతూ అత్యంత ప్రాణాంతకమైన వ్యాధిగా మారిందని డా. నిఖిల్ సురేష్ ఘద్యల్పాటిల్ పేర్కొంటూ, ఐదు సంవత్సరాల జీవించేటువంటి అవకాశం కేవలం మూడు శాతం మాత్రమే ఉందని తెలిపారుబీ అవగాహన లోపం, తొలిదశలో గుర్తించలేకపోవడం, శరీరంలో లోతుగా ఉండే గ్రంథి పరీక్షించడం కష్టమవడం, కొత్త చికిత్సలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో చాలామంది నాలుగో దశలో నిర్ధారణ అవుతున్నారనీ నిరంతర కడుపు లేదా నడుము నొప్పి, ఆకలి తగ్గడం, జాండిస్, బరువు తగ్గడం, జీర్ణ సమస్యలు, కొత్తగా వచ్చే మధుమేహం వంటి లక్షణాలను ప్రజలు నిర్లక్ష్యం చేయడం పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోందనీ శస్త్రచికిత్స చేసినా, రసాయన చికిత్స పొందినా తిరిగి వచ్చే ప్రమాదం ఎక్కువగానే ఉండటంతో జీవనావకాశం ఎంతో తక్కువగా మిగులుతోందనీ ఈ నేపథ్యంలో ప్రభుత్వం, పరిశోధనా సంస్థలు, వైద్యులు, రోగి సంఘాలు కలిసి పరిశోధనకు పెట్టుబడులు పెంచి, తొలిదశ గుర్తింపును మెరుగైన సాధనాలు అభివృద్ధి చేసి, ప్రజల్లో అవగాహన విస్తరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారుబీ అంతేకాకుండా ధూమపానం నివారణ, ఆరోగ్యకర ఆహారం, వ్యాయామం, మధుమేహ నియంత్రణ వంటి జీవనశైలి మార్పులు ప్రమాదాన్ని తగ్గించగలవని పేర్కొన్నారు.

## వేవ్స్ ఫిల్మ్ బజార్ 2025లో విజయాలు, కొత్త ఒప్పందాలు




ఎన్ఎఫ్‌డీసీ నిర్వహించిన వేవ్స్ ఫిల్మ్ బజార్ 2025 ఐఎఫ్ఎఫ్ఐ 56వ సంచికతో కలిసి ఐదు రోజులపాటు సాగి, దక్షిణాసియా సినిమా రంగం పెరుగుతున్న స్థాయి, అంతర్జాతీయ భాగస్వామ్యాలు, కొత్త ప్రతిభను వెలుగులోకి తెచ్చిన అత్యంత విజయవంతమైన ఎడిషన్‌గా నిలిచిందిబీ ముగింపు వేడుకలో ధర్మేంద్రకు నివాళి అర్పించిన అనంతరం అవార్డులు ప్రకటించగా, కో–ప్రొడక్షన్ మార్కెట్‌లో ప్రధాన %వి%10,000 బహుమతిని స్టెంజిన్ టాంకోంగ్ దర్శకత్వం వహించిన "కాఖ్‌తేట్" గెలుచుకుంది, %వి%5,000 "ఉల్టా"కి లభించిందిబీ నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ గ్రాంట్ "సింహస్థ కుంభ్"కు దక్కగా, రెడ్ సీ ఫండ్ అవార్డులు "ది మేనేజర్", "అజి", "ఉస్తాద్ బంటూ"కు వరుసగా ప్రకటించబడ్డాయిబీ ప్లటూన్ వన్ స్క్రిప్ట్ గ్రాంట్ "నజ్మా కా తడ్కా"కి లభించగా, ముఖేష్ ఛాబ్రా క్యాస్టింగ్ సపోర్ట్ "టీచర్'స్ పెట్" మరియు "వైట్ గై" ప్రాజెక్టులకు లభించిందిబీ యూసీసీఎన్ సిటీ ఆఫ్ ఫిల్మ్ అవార్డు "7 టూ 7"ని గుర్తించిందిబీ ఇదే సమయంలో న్యూబే స్టూడియోస్, ప్రసాద్ కార్పొరేషన్, మూవీబఫ్ వంటి సంస్థలు "ఖోరియా", "అజి", "ది ఇంక్ స్టెయిన్డ్ హ్యాండ్%ో%", "ఉస్తాద్ బంటూ", "బోర్న్ యెస్టర్‌డే", "ఖామోష్ నజర్ ఆతే హైం", "చెవిట్టోర్మా", "యార్సా గాంబు", "ఆక్కాట్టి" వంటి అనేక వర్క్–ఇన్–ప్రోగ్రెస్ చిత్రాలకు పోస్ట్ ప్రొడక్షన్ సహాయం అందించాయి, దీంతో కొత్త దర్శకులు, ప్రాజెక్టులు అంతర్జాతీయ వేదికపై మరింత బలంగా నిలిచాయి.

## క్లూక్ వెల్లడి చేసిన ఏడాది చివరి 'కూల్' ప్రయాణ ధోరణులు

ఈ ఏడాది చివర్లో భారతీయ ప్రయాణికులు సంప్రదాయ విహారాలకన్నా చల్లని వాతావరణం, పండుగ వాతావరణం, కొత్త అనుభవాలను కోరుతూ "కూల్'కేషన్" ప్రయాణాలను విస్తృతంగా ఎంచుకుంటున్నట్లు క్లూక్ వెల్లడించిందిబీ జపాన్ హిమ పర్వతాలు, స్విట్జర్లాండ్ ఆల్ప్స్, దక్షిణ కొరియా స్కీ రిసార్టులు ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తుండగా, జపాన్‌లో ఆన్‌సెన్ పట్టణాలు, హొక్కైడో మంచు ఉత్సవాలు, స్విస్ క్రిస్మస్ మార్కెట్లు, కొరియా థీమ్ పార్కులు భారతీయులను ఆకట్టుకుంటున్నాయిబీ కుటుంబాలు, దంపతులు, కొత్త ప్రయాణికుల కోసం స్కీ టూర్లపై 50% వరకు రాయితీలు, ముందస్తు బుకింగ్‌లకు ప్రత్యేక ఆఫర్లు ప్రకటించగా, ఉష్ణమండల దేశాల్లోనూ సింగపూర్%–%థాయ్‌లాండ్ నదీ విహారాలు, ఇండోనేషియా%–%ఫిలిప్పీన్స్ జలపాత యాత్రలు, రాత్రి పర్యటనలు వేడి నుంచి ఉపశమనం అందిస్తున్నాయిబీ వియత్నాం సపా గ్రామం మేఘాల ముసురులో అరుదైన శీతదృశ్యాలను అందిస్తుండగా, 'సోషియల్లీ కూల్' అనుభవాల కోసం దా లాట్, చియాంగ్ రాయ్, బాలీ వంటి ప్రదేశాలకు భారీ వృద్ధితో ఆసక్తి పెరిగిందిబీ స్విస్ ట్రావెల్ పాస్, యూరైల్ పాస్, తూర్పు ఆసియా హైస్పీడ్ రైలు ప్రయాణాలకు పెద్ద ఎత్తున డిమాండ్ పెరగగా, భారతీయుల ప్రియమైన దుబాయ్ పండుగల కాంతులతో, షాపింగ్ ఫెస్టివల్‌తో, అద్భుత కనెక్టివిటీతో ఏడాది చివరి అత్యంత ప్రజాదరణ పొందిన గమ్యస్థానంగా కొనసాగుతోందిబీ మొత్తంగా, ఈ సారి ప్రయాణికులు మంచును గాని, నవీనతను గాని వెంబడిస్తూ, సంవత్సరాంతాన్ని మరింత శైలి, ఆనందం, కొత్త అనుభవాలతో ముగించడానికి 'కూల్'కేషన్లను కొత్త జీవితశైలి ఎంపికగా మార్చుకుంటున్నారు.

## సెల్యూషన్ ఎస్ఎల్ఆర్ పరీక్షలు హృదయ చికిత్సలో నూతన విజయాలు




కార్డిస్ విడుదల చేసిన సెల్యూషన్ డినోవో మరియు సెల్యూషన్4ఐఎస్ఆర్ పరీక్షల తాజా ఫలితాలు టీసీటీ 2025 సమావేశంలో ప్రకటించబడగా, డీ నోవో మరియు ఐఎస్ఆర్ కరోనరీ అడ్డంకుల చికిత్సకు ఉపయోగించే సెల్యూషన్ ఎస్ఎల్ఆర్ ఔషధ పూత బెలూన్ ప్రస్తుత ప్రమాణమైన ఔషధ పూత స్టెంట్లతో పోలిస్తే ప్రధాన లక్ష్యాలను సాధించడంతో మరింత ఉత్సాహాన్ని రేకెత్తించాయిబీ 3,323 మంది రోగులతో 62 కేంద్రాల్లో జరిగిన భారీ డినోవో పరిశోధనలో 12 నెలల్లో లక్ష్య రక్తనాళ వైఫల్యం ఎస్ఎల్ఆర్ బెలూన్ విధానంలో 5.3% కాగా, స్టెంట్ విభాగంలో 4.4%గా నమోదై ఫలితాలు రెండు పద్ధతులు సమానమైన పనితీరును చూపించాయని నివేదించిందిబీ శాశ్వత స్టెంట్ ఇంప్లాంట్ల అవసరాన్ని తగ్గించే అవకాశమున్న ఈ పద్ధతి రక్తనాళాన్ని కాపాడే ఇంటర్వెన్షన్‌లో కీలక ముందడుగు అని వైద్య నిపుణులు పేర్కొనగా, సెల్యూషన్ ఎస్ఎల్ఆర్ క్లినికల్ పోర్ట్‌ఫోలియో 17,000 మందికి పైగా రోగులపై జరుగుతున్న విస్తృత పరిశోధనలతో హృదయ చికిత్స విధానాలను మారుస్తుందని కార్డిస్ తెలిపింది.

## అమెరికాలో భాంజు తొలి గణిత కేంద్రం ప్రారంభ ఘట్టం

ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న గణిత అధ్యయన వేదిక భాంజు అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం మెకినీలో తన మొదటి భౌతిక గణిత కేంద్రాన్ని ప్రారంభించగా, వ్యవస్థాపకుడు మరియు ప్రపంచ వేగవంతమైన హ్యూమన్ కాలిక్యులేటర్ నీలకంఠ భాను ప్రపంచవ్యాప్తంగా గణితాన్ని ఆసక్తికరం, అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని ఈ స్థాపన ప్రతిబింబిస్తుందని తెలిపారుబీ ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా అమెరికాలో పెద్ద స్థాయిలో స్వీకరణ పొందిన భాంజు, ఎస్టిఇఎమ్ ఆధారిత విద్యకు పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా భౌతిక విస్తరణను ప్రారంభించిందిబీ గణిత భయాన్ని తొలగించడం, భావనాత్మక స్పష్టతను పెంపొందించడం లక్ష్యంగా భాంజు కథనాల ద్వారా బోధన, గేమిఫికేషన్, వేగ గణిత పద్ధతులు, ఏఐ సహాయక సాధనాలను కలిపి విద్యార్థులలో వేగం%–%ఖచ్చితత్వం నాలుగు రెట్లు పెరిగేలా చేసినట్టు సంస్థ పేర్కొందిబీ 16 దేశాల్లో 50,000 మందికి పైగా విద్యార్థులు 4 కోట్లకుపైగా సమస్యలను భాంజు ద్వారా పరిష్కరించగా, అమెరికాలో తొలి కేంద్రం ప్రారంభం గ్లోబల్ స్థాయిలో కొత్త తరం సమస్య పరిష్కారకులను తయారుచేసే దిశలో కీలక ముందడుగుగా నిలిచింది.

# లాభాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం లాభాలతో ముగిశాయి. ఇంట్రాడేలో జీవనకాల గరిష్ఠాలకు చేరిన బీఎస్ఈ, ఎన్ఎస్ఈ సూచీలు లాభాల స్వీకరణతో అక్కడి నుంచి కిందకు దిగొచ్చాయి. చివరకు సెన్సెక్స్ 110 పాయింట్లు పెరిగి 85,720 దగ్గర స్థిరపడింది. నిఫ్టీ 10 పాయింట్ల స్వల్పలాభంతో 26,215 వద్ద ముగిసింది.

ఉదయం 85,745 పాయింట్ల దగ్గర ప్రారంభమైన సెన్సెక్స్ ఇంట్రాడేలో 86,055 వద్ద జీవనకాల గరిష్ఠాన్ని నమోదు చేసింది. లాభాల స్వీకరణతో ఓ దశలో నష్టాల్లోకి జారుకొని 85,473 వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి చేరింది. నిఫ్టీ 26,261 దగ్గర ప్రారంభమై.. 26,310 దగ్గర రికార్డు స్థాయిని అందుకుంది. ఓ దశలో నష్టాల్లోకి వెళ్లి 26,141 దగ్గర కనిష్ఠాన్ని తాకింది.

సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌యూఎల్, హెచ్‌సీఎల్ టెక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు లాభపడ్డ వాటిలో ఉన్నాయి. మారుతీ, ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎస్‌బీఐ, టాటా స్టీల్, టీసీఎస్‌షేర్లు నష్టపోయిన జాబితాలో ఉన్నాయి.

# ఎం.జి. విండ్సర్ లేహ్-కన్యాకుమారి రికార్డ్ మైలురాయి

జెఎస్డబ్ల్యూ ఎం.జి. మోటార్ ఇండియా తెలిపినట్లుగా, ఎం.జి. విండ్సర్ ఎలక్ట్రిక్ కార్ లేహ్ నుండి కన్యాకుమారి వరకు 3,757 కిలోమీటర్ల ప్రయాణాన్ని 83 గంటల 43 నిమిషాల్లో పూర్తి చేసింది. ఇది భారతదేశం మరియు ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ద్వారా వేగవంతమైన ఈవీ ప్రయాణంగా గుర్తింపు పొందింది. ఈ ప్రయాణంలో 20 ఛార్జింగ్ స్టాప్లు మాత్రమే అవసరం అయి, భారతదేశంలో వేగవంతమైన ఈవీ ఛార్జింగ్ మౌలిక సదుపాయాల సామర్థ్యాన్ని చూపింది. పరిపూర్ణమైన ల్యాండ్‌స్కేప్‌లో విండ్సర్ అత్యధిక విశ్వసనీయత, స్థిరమైన పనితీరు మరియు ఇంధన సామర్థ్యాన్ని నిరూపించింది. ఎం.జి ద్వారా ఈ–హబ్ యాప్ ద్వారా 13,000ం ఛార్జింగ్ పాయింట్లను కనెక్ట్ చేసుకొని సమర్థవంతమైన రూట్ ప్లానింగ్ సాధ్యమైంది. ఎం.జి. విండ్సర్ తన 52.9 కెడబ్ల్యూహెచ్ లిథియం–అయాన్ బ్యాటరీతో 449 కిమీ వరకూ ప్రయాణించగలదు. 2024 సెప్టెంబర్ నుండి విండ్సర్ ఇండియాలో అత్యధిక అమ్మకాలను సాధించిన ఈవీగా ఉంది. 'ఏరోగ్లైడ్' డిజైన్, 135 డిగ్రీల రీక్లైనబుల్ ఏరో లాంజ్ సీట్స్, 15.6" గ్రాండ్‌వ్యూ టచ్ డిస్ప్లే వంటి సౌకర్యాలతో విండ్సర్ ప్రయాణాన్ని ప్రత్యేక అనుభవంగా మార్చింది.




2025 మే లో ప్రో వేరియంట్, మరియు లిమిటెడ్ ఎడిషన్ స్ఫూర్తినివ్వండి మోడల్ లాంచ్ చేసి ఎం.జి. భారత ఈవీ మార్కెట్‌లో ప్రధాన పాత్రధారి గా ఉంది.

# శివ్ నాదర్ యూనివర్సిటీ కొత్త బి.ఏ. (రిసర్చ్)




ఇంటర్ డిసిప్లినరి హ్యూమానిటీస్ మరియు సోషల్ సైన్సెస్ లో భారతదేశంలో మొదటిసారి బి.ఏ (పరిశోధన) కార్యక్రమం ప్రారంభోత్సవం గురించి ఇన్ స్టిట్యూషన్ ఆఫ్ ఎమినెన్స్ పురస్కార గ్రహీత శివ్ నాదర్ యూనివర్సిటీ, ఢిల్లీ–ఎన్సీఆర్ ఈరోజు ప్రకటించింది – పెరుగుతున్న సంక్లిష్టమైన ప్రపంచాన్ని తీర్చిదిద్దడానికి మరియు ఎదుర్కోవడానికి సమర్థవంతులైన నిపుణులను ప్రోత్సహించడానికి రూపొందించబడిన ఒక పరివర్తనా ప్రోగ్రాం ఇది.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విద్యావేత్తలు, స్కూల్ నాయకులు, అకాడమీషియన్స్, మరియు విధానాల రూపకర్తలు హాజరయ్యారు. ఇది భారతదేశంలో ఉన్నత –విద్యా పరిస్థితిలో అంతర విభాగాల అభ్యాసనకు పెరుగుతున్న గుర్తింపును సూచించింది. బహుళ విభాగాల విద్యలో యూనివర్సిటీ వారి శక్తివంతమైన పునాదిపై నిర్మితమైన, కొత్త బి.ఏ (పరిశోధన) కార్యక్రమం సస్టైనబిలిటీ స్టడీస్‌బీ ఆర్కియాలజీబీ హెరిటేజ్ మరియు హిస్టారికల్ స్టడీస్‌బీ లేదా సొసైటీ, కల్చర్ అండ్ టెక్నాలజీ వంటి మూడు ప్రత్యేకతల్లో విద్యార్థులు ఒకటి ఎంచుకోవడానికి ముందు నేచురల్ సైన్సెస్, సోషల్ సైన్సెస్ , జియోగ్రఫీ, ఎ లి టి క్స్ , బిజినెస్, మరియు ఇతర డొమైన్స్ లో విస్తరించిన శక్తివంతమైన ప్రాథమిక పాఠ్యాంశాన్ని వారికి ఇస్తుంది. ఏదైనా ఉన్నత పాఠశాల విభాగానికి చెందిన విద్యార్థులు దరఖాస్తు చేయడానికి అర్హులు. అసాధారణమైన ప్రతిభను పొందడానికి వీలు కల్పించడానికి, యూనివర్సిటీ ప్రతి బ్యాచ్ కోసం పది పూర్తి ఉపకారవేతనాలను ప్రకటించింది. నాలుగు సంవత్సరాల కోసం 100% ట్యూషన్ ఫీజును ఇది కవర్ చేస్తుంది. ఇదే కాకుండా, పలు యూనివర్సిటీ వారీ ఉపకారవేతనాలు మరియు ఆర్థిక సహాయ ఆప్షన్స్ కూడా ఉన్నాయి.

ఈ ప్రోగ్రాం గురించి వ్యాఖ్యానిస్తూ, ప్రొఫెసర్ రజత్ కథూరియా, డీన్, స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ మరియు సోషల్ సైన్సెస్ ఇలా అన్నారు, "21వ శతాబ్దంలో హ్యూమానిటీస్ ను అధ్యయనం చేయడం అంటే ఏమిటో ఈ కొత్త కార్యక్రమం పునర్నిర్వచించింది. ఇది విద్యాపరమైన కాఠిన్యాన్ని లైవ్ ప్రాజెక్టులు, క్షేత్ర పనులు, మరియు ఎక్స్ ఛేంజ్ కార్యక్రమాలు ద్వారా ఆచరణాత్మకమైన సాధనతో కలుపుతుంది. అందువలన విద్యార్థులు కేవలం ప్రపంచం గురించి తెలుసుకోవడమే కాకుండా దానిని మార్చడానికి తగిన విధంగా సంసిద్ధతను కలిగి ఉంటారు. విమర్శనాత్మకంగా ఆలోచించడం, బాధ్యతాయుతంగా ప్రవర్తించడం మరియు నైతికంగా ఆవిష్కరణలు చేయగల గ్రాడ్యుయేట్స్ ను సృష్టించడమే మా లక్ష్యం ."

ప్రగతిశీలకమైన పాఠ్యాంశం

ఇంటర్న్ షిప్స్, లివింగ్–ల్యాబ్ ప్రాజెక్టులుగా క్యాంపస్, అంతర్జాతీయ ఎక్స్ ఛేంజ్ లు, మరియు వేసవి క్షేత్ర పని ద్వారా అనుభవపూర్వకమైన అభ్యాసన. పాలసీ, సుస్థిరత, హెరిటేజ్, జర్నలిజం, డిజైన్, మీడియా, సామాజిక పరిశోధన మరియు ఉన్నత విద్యలో కెరీర్స్ లోకి బహుళ మార్గాలు. అంతర్జాతీయ సంభాషణలు వాతావరణ సామర్థ్యం, సాంస్కృతిక గుర్తింపు, నైతిక సాంకేతికత, మరియు సామాజిక మార్పు గురించి చర్చించడం పెరిగిన కారణంగా, సంప్రదాయబద్ధమైన హద్దులకు మించి విద్యార్థులు ఆలోచించగలగడం మరియు కొత్త ఆలోచనలను కార్య రూపంలో పెట్టగల సామర్థ్యానికి ఇంటర్ డిసిప్లినరి హ్యూమానిటీస్ మరియు సోషల్ సైన్సెస్ ప్రోగ్రాం వారిని సిద్ధంగా ఉంచుతుంది. ఈ ప్రారంభోత్సవ సందర్భంగా మాట్లాడుతూ, డాక్టర్. రాజీవ్ కుమార్ సింగ్, అసోసియేట్ డీన్, అకాడమిక్స్, శివ్ నాదర్ యూనివర్సిటీ, ఢిల్లీ–ఎన్సీఆర్ ఇలా అన్నారు, "మేము 2026–27 విద్యా సంవత్సరం కోసం ప్రవేశాలు ప్రారంభించిన కారణంగా, శివ్ నాదర్ యూనివర్సిటీ, ఢిల్లీ–ఎన్సీఆర్ తాము ఎంపిక చేసుకున్న రంగాల్లో శ్రేష్టత చూపించాలని కోరుకునే అభిరుచిగల అభ్యాసకుల్ని ఆహ్వానిస్తోంది. మా వ్యవస్థ చదువును మించి ఇంకా అదనపు అంశాలను అందిస్తుంది– ఇది సృజనాత్మకతను, విశ్లేషణాత్మకంగా ఆలోచించడం, సమగ్రమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. విద్యార్థులు ఆలోచనాత్మకంగా మారడానికి సాధికారత కల్పించడం, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నాయకులుగా తయారు చేయడానికి మేము కట్టుబడ్డాము."

# మోటోవోల్ట్ భారత్‌లో చివరి-మైల్ డెలివరీ విప్లవం

మోటోవోల్ట్ మొబిలిటీ, భారత్‌లో ప్రముఖ ఆన్–డిమాండ్ డిజిటల్ మార్కెట్‌ప్లేస్‌లకు చివరి–మైల్ డెలివరీని సమర్థవంతంగా అందించడానికి 2,500 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను (ఎం7, ఎంవిఎస్ 7,ఎక్స్‌ప్రెస్ ఎంవి) అభివృద్ధి చేసింది. ఈ వాహనాలు గిగ్ వర్కర్స్ మరియు 3పిఎల్ భాగస్వాములకు తక్కువ మొత్తం నిర్వహణ ఖర్చుతో ఎక్కువ ఫ్లీట్ అప్టైమ్ ఇస్తాయి. 2024 నుండి మోటోవోల్ట్ ఫ్లీట్ 17.6 మిలియన్ కిమీ దూరం ప్రయాణించి, నగర మరియు ఉపనగర ప్రాంతాల్లో నిశ్చితమైన లాజిస్టిక్స్ సేవను అందించింది. ఎంవిఎస్ 7,ఎక్స్‌ప్రెస్ ఎంవి వాహనాల్లో బ్యాటరీ–స్వాపింగ్ సౌకర్యం ఉంది, దీని ద్వారా నిరంతర ఉపయోగం సాధ్యమవుతుంది. జోమాటో, ఫ్లిప్‌కార్ట్, స్విగ్గీ, జెప్టో, బ్లింకిట్, పోర్టర్ వంటి ప్రధాన డెలివరీ ప్లాట్‌ఫారమ్‌లు మోటోవోల్ట్ వాహనాలను ఉపయోగించి తక్కువ ఆపరేటింగ్ ఖర్చుతో సమయపాలిత డెలివరీలను నిర్వహిస్తున్నాయి.



మోటోవోల్ట్ 3పిఎల్ భాగస్వాములైన గ్రీన్‌డ్రైవ్, షాడోఫాక్స్, లోడ్‌షేర్, కర్ ప్రగతి, రైడ్‌ఈవి వంటి సంస్థలతో పనిచేస్తోంది. ఎం7 వాహనాల్లో 3కిలోవాట్ గంట బ్యాటరీ, 166 కి.మీ రేంజ్, 180కిలోలు పేలోడ్ సామర్థ్యం, డబుల్–క్రాడిల్ హెవీ–డ్యూటీ కార్బన్ స్టీల్ ఫ్రేమ్ ఉన్నాయి, ఇవి ట్రాఫిక్, చెడైన రోడ్లు మరియు పలు షిఫ్ట్‌లలో నిశ్చితమైన పనితీరు అందిస్తాయి. భాగస్వాములకు ఎకోఫై ఫైనాన్స్, ఆటోవర్ట్, ఆల్ట్ మొబిలిటీ, ఎలక్ట్రిఫై వంటి ఆర్థిక సహాయాలు కూడా అందించబడుతున్నాయి. త్వరిత మరియు సమర్థవంతమైన డెలివరీ సేవల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి, చివరి మైలు విమానాల విద్యుదీకరణ మరియు పట్టణ రవాణాకు సహాయపడే సమర్థవంతమైన, ఆధారపడదగిన మరియు ప్రయోజనకరమైన ఈవీ పరిష్కారాలను నిర్మించడాన్ని కొనసాగించాలని మోటోవోల్ట్ యోచిస్తోంది.

# కోటక్ ప్రైవేట్ లగ్జరీ ఇండెక్స్ ఇండియాలో ప్రవేశం

కోటక్ ప్రైవేట్ బ్యాంకింగ్, ఇండియాలోని అతి ధనవంతుల జీవనశైలిని అర్థం చేసుకోవడానికి ప్రత్యేకంగా రూపొందించిన కోటక్ ప్రైవేట్ లగ్జరీ ఇండెక్స్ (కెపిఎల్ఐ) ను ప్రారంభించింది. ఈ ఇండెక్స్ 12 విభాగాలలోని విలాసవంతమైన ఉత్పత్తులు మరియు అనుభవాల ధరల మార్పులను ట్రాక్ చేస్తుంది. కోటక్ ప్రైవేట్ బ్యాంకింగ్, ఎర్న్స్ట్ & యంగ్ ఎల్ఎల్పి (ఇవై) సహకారంతో ఈ ఇండెక్స్‌ను రూపొందించింది, ఇది ఇండియాలోని అతి ధనవంతుల వ్యయాల సాంస్కృతిక, ఆర్థిక దృక్కోణాలను విశ్లేషిస్తుంది. ఇండెక్స్ సూచన ప్రకారం, 2022 నుండి 2025 వరకు విలాసవంతమైన ఉత్పత్తులు మరియు అనుభవాల ధరలలో 6.7% వార్షిక వృద్ధి నమోదైంది. వైద్య, ఆరోగ్య, మైండ్‌ఫుల్ లివింగ్ అనుభవాలు, బ్రాండెడ్ నివాసాలు, ప్రత్యేక అనుభవాలు వంటి విభాగాలు అత్యధికంగా పెరిగాయి. దీని ద్వారా, యుహెచ్ఎన్ఐలు స్వంత ఆస్తుల కంటే అనుభవాలను ప్రాధాన్యం ఇస్తున్నారని స్పష్టం అవుతుంది. కోటక్ ప్రైవేట్ లగ్జరీ ఇండెక్స్‌లో రియల్ ఎస్టేట్, డి జ ై న ర్ హ్యాండ్‌బ్యాగ్‌లు, లగ్జరీ అనుభవాలు, ఆరోగ్య, ఫైన్ ఆర్ట్, ఫైన్ జ్యూయెలరీ, లగ్జరీ ఆటోమొబైల్స్, విశిష్ట యూనివర్సిటీలు, లగ్జరీ ట్రావెల్ వంటి 12 విభాగాలను పరిశీలిస్తారు. దీని ద్వారా, అధిక ధరల వృద్ధి మరియు మార్కెట్ పరిణామాలను అర్థం చేసుకోవచ్చు. కొన్నీ దారుణమైన పరిణామాలు లేదా ప్రాధాన్యాల మార్పులు మార్కెట్‌లో ధరల తగ్గుదలకు కారణమవుతాయి. ఇండెక్స్ ద్వారా, భారతదేశంలో విలాసవంతమైన జీవనశైలి యొక్క అభివృద్ధిని, ఆర్థిక స్థితి, మరియు సంపద నిర్మాణాన్ని అర్థం చేసుకోవచ్చు. విలాసం కేవలం ఆస్తి సొంతం కాక, జీవన విధానం, వ్యక్తిత్వం, వారసత్వం మరియు విలువల పరిరక్షణలో ప్రధానంగా మారిపోయింది. భారత్‌లోని అతి ధనవంతులు లగ్జరీను వ్యక్తిత్వం, వారసత్వం, మరియు మైండ్‌ఫుల్ అనుభవాల ద్వారా నిర్వచిస్తున్నారు. ఇండెక్స్ విశ్లేషణ ప్రకారం, ఫిట్‌నెస్, వెల్‌నెస్, హెల్త్ రిట్రీట్స్ వంటి అనుభవాలపై అత్యధిక పెట్టుబడులు పెట్టడం ద్వారా ధనవంతులు జీవనశైలాను మరింత ఆరోగ్యకరంగా, మైండ్‌ఫుల్‌గా మార్చుకుంటున్నారు. అంతే కాకుండా, అత్యుత్తమ విశ్వవిద్యాలయాల ఫీజు కూడా ఒక విలాసం గా మారి, వారసత్వం మరియు వ్యక్తిగత అభివృద్ధి గుర్తింపుగా భావించబడుతోంది. ఈ త్రై–వార్షిక ఇండెక్స్ ద్వారా విలాసం పై సమగ్ర అవగాహనతో, పెట్టుబడిదారులు, బ్రాండ్లు మరియు సలహాదారులు సరైన వ్యూహాలను రూపొందించగలుగుతారు. ఇండియాలో లగ్జరీ మార్కెట్ 2030 వరకు 85 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. కోటక్ ప్రైవేట్ లగ్జరీ ఇండెక్స్ ద్వారా ఈ మార్కెట్‌లోని అభివృద్ధి, ధనవంతుల ప్రాధాన్యతలు, మరియు సాంస్కృతిక మార్పులను అర్థం చేసుకోవచ్చు. కేవలం ఆస్తి సొంతం కాకుండా, విలాసం అనేది జీవనశైలి, అనుభవాలు మరియు వ్యక్తిగత గుర్తింపు యొక్క సంకేతంగా మారింది. భారతీయ అతి ధనవంతులు లగ్జరీని వారి వ్యక్తిత్వానికి మరియు వారసత్వానికి అనుగుణంగా నిర్వచిస్తున్నారు. విలాసం పై పెరుగుతున్న డిమాండ్, అరుదైన వస్తువుల ప్రాధాన్యత మరియు అనుభవాలపై ఆసక్తి మార్కెట్‌ను మరింత స్థిరంగా, సమృద్ధిగా మార్చింది. కోటక్ లగ్జరీ ఇండెక్స్ ఈ వృద్ధిని, భవిష్యత్తులో పెట్టుబడులు మరియు వ్యూహాత్మక నిర్ణయాలకు ఒక మాపుగా చూపిస్తుంది.

## ఆల్కార్గో లాజిస్టిక్స్ దేశవ్యాప్తంగా నెట్‌వర్క్ విస్తరణ ప్రారంభించింది

ఆల్కార్గో లాజిస్టిక్స్ సంస్థ తన పునర్వ్యవస్థీకరణ ప్రణాళిక అనంతరం దేశీయ సరఫరా గొలుసు, ఎక్స్‌ప్రెస్ పంపిణీ మరియు కన్సల్టేటివ్ లాజిస్టిక్స్ కార్యకలాపాలను బలోపేతం చేస్తూ, దేశవ్యాప్త ట్రాన్షిప్మెంట్ కేంద్రాలను 21 నుంచి 71కు విస్తరించి పునర్వర్గీకరించినట్లు ప్రకటించిందిబీ దేశ జీడీపీ ప్రాంతాల దాదాపు మొత్తం విస్తీర్ణాన్ని కవర్ చేసే ఈ సరికొత్త నిర్మాణం ఉత్తరం, దక్షిణం, తూర్పు, పశ్చిమం దిశల్లో మెరుగైన ప్రాంతీయ కనెక్టివిటీ, వేగవంతమైన టర్న్–అరౌండ్, స్థిరమైన సేవ నమ్మకాన్ని అందించేందుకు రూపుదిద్దుకుందిబీ రోజువారీ టన్నేజ్ నిర్వహణ సామర్థ్యంపై ఆధారపడి ప్లాటినం, గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ వర్గాల్లో వర్గీకరించిన ఈ కేంద్రాలు కార్యకలాపాల స్పష్టతను, ప్రణాళిక సమర్థతను, సరుకు రవాణా క్రమబద్ధతను గణనీయంగా పెంచనున్నాయిబీ ఎక్స్‌ప్రెస్ మరియు కన్సల్టేటివ్ లాజిస్టిక్స్ మధ్య ఉన్న బలమైన సమన్వయం వలన చిన్న పట్టణాలు, వేగంగా ఎదుగుతున్న ప్రాంతీయ మార్కెట్లలో సంస్థ చాపకింద నీరులా విస్తరించే సామర్థ్యం పెరిగి, మెరుగైన రౌటింగ్, సమన్వయిత నెట్‌వర్క్ ప్రవాహాలు, చురుకైన మౌలిక సదుపాయాలతో వేగవంతమైన సేవలు, నిరంతర కస్టమర్ అనుభవం అందేలా ఈ విస్తరణ దోహదపడనుందిబీ దేశ ఆర్థిక కారిడార్లలో నిరంతర సరుకు చలనం, మల్టీమోడల్ సమన్వయం, ఎండ్–టు–ఎండ్ సేవా బలోపేతం కోసం ఈ కొత్త మోడల్ ప్రధాన సాధకంగా నిలుస్తుందని సంస్థ తెలిపింది.

## వైభవంగా సంగం-2025 క్రీక్ ప్లానెట్ స్కూల్ వేడుక



మేడ్చల్ బౌరంపేటలోని ది క్రీక్ ప్లానెట్ స్కూల్ మెర్క్యూరీ క్యాంపస్ వార్షికోత్సవం ఘనంగా సాగి, ప్రధాన అతిథి శ్రీవత్స కోట సహా పాఠశాల వ్యవస్థాపకులు, నిర్వాహకులు పాల్గొన్న ఈ వేడుకలో భారతీయ జ్ఞానపరంపరాంశాలతో కూడిన నృత్యాలు, నాటికలు, జానపద కళల రూపకాలు చిన్నారుల ప్రతిభను మెరిపించగా, 'భువన విజయం' ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందిబీ విద్యార్థుల ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను అతిథులు అభినందించగా, తల్లిదండ్రులు పిల్లల కళాప్రతిభపై ఆనందం వ్యక్తం చేశారుబీ ఈ సందర్భంగా వార్షిక నివేదికను అందించిన ప్రిన్సిపల్‌తో పాటు ప్రతిమా సిన్హా, డా. జయశ్రీ నాయర్ విద్యార్థుల సమగ్ర వికాసం, విలువాధారిత విద్య, సాంస్కృతిక అవగాహన ప్రోత్సాహంపై విశేషంగా మాట్లాడారు.

## దక్షిణ భారత పాలు వినియోగంలో ముందంజ చూపించిన అధ్యయనం




గోద్రేజ్ జెర్సీ విడుదల చేసిన లాక్టోగ్రాఫ్ 25–26 అధ్యయనం ప్రకారం దేశవ్యాప్తంగా పాలు తాగే అలవాట్లు, సమయాలు, కారణాలు మారుతున్నప్పటికీ దక్షిణ భారతదేశం మొత్తం భారత పాలు వినియోగంలో 80%కు పైగా వాటా కలిగి ప్రత్యేకస్థానం సంపాదించిందని వెల్లడైందిబీ దక్షిణంలో టీ%–%కాఫీ దినచర్యలో ప్రధానంగా ఉండగా, 48% మంది తరచూ, 50% మంది అప్పుడప్పుడు ఫ్లేవర్డ్ మిల్క్ తీసుకోవడం వల్ల బాదం పాలు వంటి వేరియంట్లు పండుగలకే పరిమితం కాకుండా నిత్య వినియోగంగా మారాయిబీ 67% మంది అల్పాహారంలో, 54% మంది సాయంత్రం తేలికపాటి అల్పాహారంగా పాలను తీసుకుంటూ రోజును ప్రారంభించే%–%ముగించే ఆచారంగా కొనసాగిస్తున్నారుబీ ఋతువుల ప్రభావం తక్కువగా ఉండడంతో 41% మంది సంవత్సరమంతా ఫ్లేవర్డ్ మిల్క్ తాగుతున్నట్లు తెలుస్తోందిబీ దేశవ్యాప్తంగా తల్లిదండ్రుల్లో 54% మంది పిల్లల ఎదుగుదలపై, 64% మంది ఎముక బలహీనతపై ఆందోళన వ్యక్తం చేస్తూ 62% మంది ప్రోటీన్ కోసం పాలపై ఆధారపడుతున్నారుబీ ఇంకా 67% మంది టీ ద్వారా పాలను తీసుకుంటున్నప్పటికీ, 44% మంది ప్రోటీన్ షేక్స్ రూపంలో కొత్త ఫిట్‌నెస్ అలవాట్లను అలవరుచుకుంటున్నారుబీ పెరుగు, పనీర్, వెన్న వంటి పాడి ఉత్పత్తులు 70%కు పైగా కుటుంబాల్లో మౌలిక ఆహార భాగాలుగా ఉండగా, మారుతున్న జీవనశైలులకు అనుగుణంగా పోషకత, నమ్మకం, నూతనతను కలిగిన ఉత్పత్తులను అందించడం ద్వారా భారత పాడి రంగ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గోద్రేజ్ జెర్సీ తన పాత్రను పునరుద్ఘాటించింది.

## సందీప్ మక్తాలకు యూఏఈ గోల్డెన్ వీసా గౌరవం



ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి చైర్మన్ సందీప్ మక్తాలకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అత్యంత అరుదైన 'గోల్డెన్ వీసా'ను రాజభవన మద్దతుతో మంజురుచేసింది. ఎటువంటి పెట్టుబడి లేకుండా మాత్రమే ప్రతిభ, సాంకేతికత, ఆవిష్కరణలు మరియు శాంతి సేవలకు ఇచ్చే ఈ 10 సంవత్సరాల వీసా, మక్తాలా ప్రపంచ స్థాయి ప్రభావం కలిగిన తెలుగు నాయకుడిగా గుర్తింపొందినట్లు సూచిస్తుంది. షారుఖాన్, సోను సూద్ లాంటి కొన్ని ప్రతిష్టాత్మక భారతీయులు పొందిన గౌరవంలో ఆయన కుటుంబంతో సహా చేరడం విశేషం. 63 దేశాల్లోని 2,843 కంపెనీలను ప్రతినిధ్యం వహిస్తూ, టెక్నాలజీ, ఇన్నోవేషన్, శాంతి నిర్మాణం, సైబర్ సత్యాగ్రహం వంటి విభాగాల్లో చేసిన సేవలకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. యూఏఈ గోల్డెన్ వీసా మక్తాలాను ప్రపంచ వ్యాప్తంగా ఇన్నోవేషన్, శాంతి, సహకారం ప్రతిష్టాత్మక ప్రతినిధిగా నిలిపింది.

## ఇసుజు నిజామాబాద్‌లో కొత్త సర్వీస్ సెంటర్ ప్రారంభం



ఇసుజు మోటార్స్ ఇండియా తన తర్వాతి–మార్కెట్ సేవలను విస్తరించి, తెలంగాణలోని నిజామాబాద్‌లో కొత్త అధికారిక సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించింది, దీనిని 6ఎస్ ఆటోమొబైల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తోందిబీ మాధవ్‌నగర్‌లో స్థాపించబడిన ఈ కేంద్రం ప్రాంతంలోని కస్టమర్లకు సులభంగా చేరువ సాధ్యమయ్యేలా రూపొందించబడింది, ఇసుజు కస్టమర్లకు సౌకర్యవంతమైన, నమ్మదగిన, మరియు ఉన్నత–నాణ్యత సేవలు అందించడానికి సంస్థ తన వాగ్దానాన్ని మరింత బలపరిచిందిబీ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ కిషిమోటో, మరియు 6ఎస్ ఆటోమొబైల్స్ ప్రిన్సిపల్ శ్రీకర్ కొయాల సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొని, నైపుణ్యంతో శిక్షణ పొందిన సిబ్బంది, ఆధునిక హైడ్రాలిక్ లిఫ్టులు, పెయింట్ బూత్‌లు, మెకానికల్ మరియు బోడి షాప్ బేలు, స్పేర్ల స్టోర్‌తో సమగ్ర రక్షణ మరియు సేవా మద్దతును అందించగల కేంద్రం అని పేర్కొన్నారుబీ ఈ కేంద్రం ద్వారా ఇసుజు వినియోగదారులు మరింత సమయపూర్వక, విశ్వసనీయ మరియు నాణ్యమైన సేవ పొందగలుగుతారని, నిశ్చితమైన వినియోగదారుల విశ్వాసాన్ని సృష్టించగలదని సంస్థ తెలిపింది.

## హెచ్‌సిఎల్‌టెక్-ఎస్ఏపీ భాగస్వామ్యం ఫిజికల్ ఏఐ ప్రగతి



హెచ్‌సిఎల్‌టెక్ మరియు ఎస్ఏపీ తమ భాగస్వామ్యాన్ని విస్తరించి ఫిజికల్ కృత్రిమ బుద్ధి పరిష్కారాలను అభివృద్ధి చేస్తూ పరిశ్రమలలో నిజజీవిత కార్యకలాపాల్లో బుద్ధిమత్తా సాధన చేయడానికి ముందడుగు వేసినట్లు ప్రకటించారుబీ ఈ విస్తృత సహకారం సొసైటీ బుద్ధిమత్తిలో కొత్త వినియోగకేస్‌లను, నిల్వ కేంద్ర ఆపరేషన్స్‌లో ఆటోమేటెడ్ ఎంచుకోవడం, వర్గీకరణ వ్యవస్థలతో సామర్థ్యాన్ని పెంచడం, వాహన నిర్వహణలో బహుళ–ఏజెంట్ కృత్రిమ బుద్ధి నమూనా ద్వారా సరఫరా గొలుసు క్రమాన్ని సమర్థవంతంగా చేయడం, 3డీ వాస్తవ దృశ్య సంకలనం ద్వారా కార్యకలాప సంబంధ ఇన్సైట్స్ సృష్టించడం వంటి కీలక రంగాలపై దృష్టి సారించనుందిబీ ఈ భాగస్వామ్యం ద్వారా జ్ఞానాత్మక రోబోటిక్స్‌ను సొసైటీ వ్యవస్థలతో కలిపి పరిశ్రమల్లో కార్యకలాపాల సమర్థత, నవీనత, తగిన ఫలితాలను సాధించడానికి సహాయపడుతుంది.



"వినడం అనేది నిశ్శబ్దమైన ప్రభావం."
- మీరా సాలేస్



"వైఫల్యం కేవలం పాండిత్యం కోసం ఒక రిహార్సల్."
- రాఫెల్ క్రేన్



"మీరు స్పష్టతను కనుగొనలేరుబీ మీరు దానిని చెక్కారు."
- హెన్రిట్టా వేల్

# అంతరిక్ష రంగంలో అపూర్వ అవకాశాలు

● ప్రపంచ ఉపగ్రహ ప్రయోగ పర్యావరణ వ్యవస్థలో అగ్రగామిగా భారత్ ● కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు యువత శక్తికి ప్రతిబింబాలు ● కమ్యూనికేషన్, వ్యవసాయం, సముద్ర పర్యవేక్షణ, పట్టణ ప్రణాళిక, వాతావరణ అంచనాలకు భేష్టైన మార్గం ● యువ అంతరిక్షవాహకులు పవన్ కుమార్ చందన, నాగ భారత్ డకాకు అభినందనలు ● విశ్వసనీయత, సామర్థ్యం విలువలకు భారత శాస్త్రవేత్తలు ప్రతీకలు ● స్కైరూట్స్ ఇన్ఫినిటీ క్యాంపస్ ప్రారంభోత్సవంలో ప్రధానమంత్రి



న్యూఢిల్లీ : దేశం అంతరిక్ష రంగంలో అపూర్వమైన అవకాశాన్ని చూస్తోంది అని స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ ప్రారంభోత్సవంలో ప్రధానమంత్రి అన్నారు. . నేడు, భారతదేశ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థలో ప్రైవేట్ రంగం దూసుకుపోతోంది. స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ భారతదేశ కొత్త ఆలోచన, ఆవిష్కరణ మరియు, ముఖ్యంగా, యువత శక్తికి ప్రతిబింబం. మన యువత యొక్క ఆవిష్కరణ, రిస్క్ తీసుకునే సామర్థ్యం మరియు వ్యవస్థాపకత కొత్త శిఖరాలకు చేరుకుంటున్నాయి. మరియు నేటి కార్యక్రమం భవిష్యత్తులో, భారతదేశం ప్రపంచ ఉపగ్రహ ప్రయోగ పర్యావరణ వ్యవస్థలో అగ్రగామిగా ఎదుగుతుందనే వాస్తవాన్ని ప్రతిబింబిస్తుంది. పవన్ కుమార్ చందన మరియు నాగ భారత్ డకాకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. యువకులైన మీ ఇద్దరూ చాలా మంది అంతరిక్ష వ్యవస్థాపకులకు, దేశంలోని ప్రతి యువకుడికి గొప్ప ప్రేరణ. మీరిద్దరూ మిమ్మల్ని మీరు నమ్ముకున్నారు, రిస్క్ తీసుకోవడానికి వెనుకాడలేదు. మరియు నేడు మొత్తం దేశం ఫలితాలను చూస్తోందనీ దేశం మిమ్మల్ని చూసి గర్విస్తుంది.

భారతదేశ అంతరిక్ష ప్రయాణం చాలా పరిమిత వనరులతో ప్రారంభమైంది. కానీ మా ఆశయాలు ఎప్పుడూ పరిమితం కాలేదు. మేము సైకిళ్లపై రాకెట్ భాగాలను మోసుకెళ్లిన కాలం నుండి ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయమైన ప్రయోగ వాహనం వరకు, కలల ఎత్తు వనరుల ద్వారా కాదు, సంకల్పం ద్వారా నిర్ణయించబడుతుందని భారతదేశం నిరూపించింది. దశాబ్దాలుగా, ఇస్రో భారతదేశ అంతరిక్ష ప్రయాణానికి కొత్త ఉత్సాహాన్నిచ్చింది. భారతదేశం ప్రతి అంశంలోనూ తనను తాను ప్రత్యేకతను చాటుకుంది ఈ మారుతున్న కాలంలో అంతరిక్ష రంగం ఎంతగా విస్తరిస్తుందో మనందరికీ తెలుసు. ఇది కమ్యూనికేషన్, వ్యవసాయం, సముద్ర పర్యవేక్షణ, పట్టణ ప్రణాళిక, వాతావరణ అంచనా మరియు జాతీయ భద్రతకు పునాదిగా మారింది. అందుకే మేము భారతదేశ అంతరిక్ష రంగంలో చారిత్రాత్మక సంస్కరణలను అమలు చేసాము. ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేట్ ఆవిష్కరణలకు తెరిచి కొత్త అంతరిక్ష విధానాన్ని రూపొందించింది. స్టార్టప్ మరియు పరిశ్రమలకు ఆవిష్కరణతో అనుసంధానించడానికి మేము కృషి చేసాము. మేము స్థాపించి, యొక్క సౌకర్యాలు మరియు సాంకేతికతను మా స్టార్టప్లకు అందుబాటులో ఉంచాము. సారాంశంలో, గత 6-7 సంవత్సరాలలో, భారతదేశం తన అంతరిక్ష రంగాన్ని బహిరంగ, సహకార మరియు ఆవిష్కరణ-ఆధారిత పర్యావరణ వ్యవస్థగా మార్చింది. నేటి కార్యక్రమం దీనిని ప్రతిబింబిస్తుంది మరియు మేము గర్వంగా భావిస్తున్నాము.భారతదేశ యువత జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తుంది. వారు ప్రతి అవకాశాన్ని తెలివిగా ఉపయోగించుకుంటారు. ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రారంభించినప్పుడు, దేశ యువత, ముఖ్యంగా మన జనరల్-జీ యువత, దాని పూర్తిగా ఉపయోగించుకోవడానికి ముందుకు వచ్చారు. నేడు, భారతదేశంలో 300 కి పైగా అంతరిక్ష స్టార్టప్ భారతదేశ అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశను ఇస్తున్నాయి. ఇంకా గొప్ప విషయం ఏమిటంటే, మన హక్కులు మరియు మన అంతరిక్ష స్టార్టప్లలో ఎక్కువ భాగం చాలా చిన్న జట్లతో ప్రారంభమయ్యాయి. మరియు గత 5-6 సంవత్సరాలుగా వారందరినీ క్రమం తప్పకుండా కలిసే అవకాశం నాకు లభించింది. కొన్నిసార్లు ఇద్దరు వ్యక్తులు, కొన్నిసార్లు ఐదుగురు సహోద్యోగులు, కొన్నిసార్లు ఒక చిన్న అద్దె గది. బృందం చిన్నది, వనరులు పరిమితం, కానీ కొత్త ఎత్తులకు చేరుకోవాలనే సంకల్పం. భారతదేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి జన్మనిచ్చిన స్ఫూర్తి ఇదే. నేడు, ఈ జెన్-జీ ఇంజనీర్లు, జెన్-జీ డిజైనర్లు, జెన్-జీ కోడర్లు మరియు జెన్-జీ శాస్త్రవేత్తలు కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను సృష్టిస్తున్నారు. అది ప్రొపల్షన్ సిస్టమ్లు, కాంపోజిట్ మెటీరియల్స్, రాకెట్ దశలు లేదా ఉపగ్రహ వేదికలు అయినా, భారతదేశ యువత కొన్ని సంవత్సరాల క్రితం ఊహించలేని రంగాలలో పనిచేస్తున్నారు. భారతదేశ ప్రైవేట్ అంతరిక్ష ప్రతిభ ప్రపంచవ్యాప్తంగా తనదైన ముద్ర వేస్తోంది. భారతదేశ అంతరిక్ష రంగం ప్రపంచ పెట్టుబడిదారులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారుతోంది అన్నారు సప్రధాని .నేడు, చిన్న ఉపగ్రహాలకు డిమాండ్ నిరంతరం పెరుగుతోంది. ప్రయోగ ఫ్రీక్వెన్సీలు కూడా పెరుగుతున్నాయి. కొత్త కంపెనీలు ఉపగ్రహ సేవలను అందించడం ప్రారంభించాయి. మరియు అంతరిక్షం ఇప్పుడు వ్యూహాత్మక ఆస్తిగా స్థిరపడింది. అందువల్ల, రాబోయే సంవత్సరాల్లో ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విపరీతంగా వృద్ధి చెందడానికి సిద్ధంగా ఉంది. గ్లోబల్ కంపెనీలు భారతదేశంలో ఉపగ్రహాలను నిర్మించడానికి, భారతదేశం నుండి ప్రయోగ సేవలను పొందడానికి మరియు భారతదేశంతో సాంకేతిక భాగస్వామ్యాలను కోరుతున్నాయి.

అందువల్ల, మనం ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ప్రధాని నేడు అంతరిక్ష రంగంలో మనం చూస్తున్న మార్పులు భారతదేశంలో జరుగుతున్న స్టార్టప్ విప్లవంలో భాగం. గత దశాబ్దంలో, వివిధ రంగాలలో స్టార్టప్ కొత్త తరం ఉద్భవించింది. ఫిన్టెక్, అగ్రిటెక్, హెల్త్టెక్, క్లైమేట్టెక్, ఎడ్యుటెక్ లేదా డిఫెన్స్టెక్ అయినా, ప్రతి రంగంలోనూ, భారతదేశ యువత, మన జనరల్ జీ, కొత్త పరిష్కారాలను అందిస్తున్నారు. మిత్రులారా, నేడు, ప్రపంచంలోని మేధావులను నేను నమ్ముతున్నాను చెప్తున్నాను, వారు నిజంగా గొప్ప ప్రేరణ పొందగలిగేది ఏదైనా ఉంటే, అది భారతదేశ మేధావుల నుండి. భారతదేశ మేధావుల స్వతంత్రత, భారతదేశ మేధావుల సాంకేతిక మనస్తత్వం, భారతదేశ మేధావుల సామర్థ్యాలు మనకి అండగా నిలుస్తాయని హర్షం వ్యక్తం చేసారు ప్రధాని మోడీ.

# చొరబాటుదారులకు ఓటు హక్కు ఇచ్చేయాలా?

● ఆధార్కార్డు పౌరసత్వానికి ప్రూఫ్ కాదు
● సంక్షేమ పథకాలను పొందేందుకు చట్టబద్ధ పత్రం మాత్రమే
● సర్ను సవాలు చేస్తూ పిటిషన్లపై సుప్రీం విచారణ
● ధర్మాసనం కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : ఆధార్ కార్డును పౌరసత్వానికి ప్రామాణికం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. చొరబాటుదారులకు ఆధార్ కార్డులు సంపాదించడంపై ఆందోళన వ్యక్తంచేసింది. పౌరులు కానివారు ఆధార్ కలిగిఉండేవారికి ఓటు హక్కు కూడా ఇచ్చేయాలా? అంటూ ప్రశ్నించింది. అనేక రాష్ట్రల్లో భారత ఎన్నికల సంఘం చేపట్టే సర్ను సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు అయ్యాయి. దీనిపై బుధవారం విచారణను చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మాల్యా బాగ్చీతో కూడి ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది.తమిళనాడు, కేరళ, బంగాల్లో సర్ కసరత్తుపై ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మాల్యా బాగ్చి ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. 'ఆధార్ అనేది సంక్షేమ పథకాలను పొందేందుకు రూపొందించిన చట్టబద్ధ పత్రం మాత్రమే. ఒక వ్యక్తికి రేషన్ ఇవ్వడం కోసం ఆధార్ మంజూరు చేసినందుకు, వాళ్ళన్ని తప్పనిసరిగా ఓటరుగా చేయాలా? పక్క దేశానికి చెందిన ఓ వ్యక్తి ఇక్కడ కార్మికుడిగా పనిచేస్తే, అతడికి కూడా ఓటు హక్కు ఇవ్వాలా? ఓటరు నమోదు ఫారం-6లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధరించుకునే అధికారం ఈసీకి ఉంది' అని ధర్మాసనం పేర్కొంది.కొంతమంది పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. సర్ ప్రక్రియ సాధారణ పౌరులపై రాజ్యాంగ విరుద్ధమైన భారాన్ని మోపుతుందని చెప్పారు. వారిలో అనేకమంది నిరక్షరాస్యులు ఉన్నారని పేర్కొన్నారు. ఈ మొత్తం ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని ప్రభావితం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక, తమిళనాడు, కేరళ, బంగాల్లో సర్ నిర్వహించడాన్ని ప్రత్యేకంగా సవాల్ చేసిన పిటిషన్ల విచారణకు సుప్రీం షెడ్యూల్ చేసింది. డిసెంబరు 1లోపు వీటిపై స్పందన తెలియజేయాలని ఈసీని కోరింది.

మరోవైపు, దిల్లీలో వాతావరణ కాలుష్యం అధికంగా ఉన్నందున వర్చువల్ విధానంలో విచారణలను చేపట్టే యోచనలో సుప్రీంకోర్టు ఉంది. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్లలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వహించాలన్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్పై బుధవారం విచారణ సందర్భంగా ఎన్నికల సంఘం తరఫు సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ తాను అనారోగ్యానికి గురైన విషయాన్ని వెల్లడించారు.

వర్చువల్ విధానంలో విచారణకు హాజరయ్యేందుకు అనుమతించాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్కు విజ్ఞప్తి చేశారు. ఉదయపు నడకకు వెళ్లినప్పుడు తీవ్ర కాలుష్యం కారణంగా తాను కూడా అస్వస్థతతకు గురయ్యానని సీజేఐ వెల్లడించారు. అరవై ఏళ్లకు పైబడిన న్యాయవాదులు వర్చువల్గా హాజరయ్యేందుకు అనుమతించే ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. బార్ అసోసియేషన్ అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.దశాబ్దానికిపైగా తీవ్ర అస్వస్థతకు గురై అచేతన స్థితిలో, స్పృహ లేకుండా ఉన్న 31ఏళ్ల యువకుడికి కారుణ్య మరణాన్ని ప్రసాదించేందుకు సంబంధించి వైద్య మండలిని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు నోయిడా జిల్లా ఆస్పత్రికి జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ కె.వి.విశ్వనాథన్ ధర్మాసనం బుధవారం సూచనలు చేసింది. ఆ యువకుడి తండ్రి చేసిన కారుణ్య మరణం అభ్యర్థనపై వైద్యపరమైన అన్ని అంశాలను పరిశీలించి రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని తెలిపింది.



ఢా : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరో మూడు కేసుల్లో 21 సంవత్సరాల జైలు శిక్ష పడింది. ఈ మేరకు హసీనాను దోషిగా తేల్చుతూ బంగ్లాదేశ్ కోర్టు తీర్పునిచ్చింది. ఇప్పటికే మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడిన కేసులో మరణశిక్ష విధించగా తాజాగా మరో మూడు అవినీతి కేసుల్లో ఆమెను దోషిగా తేల్చింది.పుర్బాచోల్లోని రాజుక్ న్యూ టౌన్ ప్రాజెక్టోని ప్లాట్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ హసీనాపై మూడు కేసులు నమోదయ్యాయి. వీటిపై విచారణ జరిపిన బంగ్లాదేశ్ కోర్టు, ఈ వ్యవహారంలో హసీనా అవినీతి

# హసీనాకు మరో మూడు కేసుల్లో 21 ఏళ్ల జైలు శిక్ష

● ప్లాట్ల కేటాయింపులో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు ● ఈ వ్యవహారంలో హసీనా అవినీతికి పాల్పడినట్లు తేల్చిన కోర్టు

పాల్పడినట్లు తేల్చింది. ఒక్కొక్క కేసులో ఏడేళ్ల శిక్ష ఖరారు చేస్తూ మొత్తం 21 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తున్నట్లు బంగ్లాదేశ్ కోర్టు తీర్పు ఇచ్చింది.

**అసలేం జరిగింది? :** గతేడాది జులైలో హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా బంగ్లాదేశ్లో నిరసనలను చెలరేగాయి. విద్యార్థుల నేతృత్వంలో చెలరేగిన ఆ తిరుగుబాటును అణిచివేసేందుకు హసీనా ప్రయత్నించారు. ఈ క్రమంలో హసీనా మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినట్లు బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసీటీ) ఇటీవల నిర్ధారించింది. ఈ మేరకు ఆమెకు మరణశిక్ష విధించింది. అయితే ఆ నిరసనల్లో 1400 మంది మరణించగా, వేలాది మంది గాయపడ్డారని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. తనకు మరణ శిక్ష విధించడంపై హసీనా స్పందించారు. ఐసీటీ తీర్పును ఖండించారు. ప్రజాస్వామ్య విరుద్ధంగా ఏర్పడిన ప్రభుత్వం కుట్రపూరితంగా తనకు శిక్ష పడేలా చేసిందని విమర్శించారు. అయితే బంగ్లాదేశ్లో నిరసనలు జరుగుతున్న సమయంలో ఆమె దేశాన్ని విడిచి భారత్కు చేరుకొని ఆశ్రయం పొందుతున్నారు.

**భారత్ ఏమన్నదంటే! :** మరోవైపు షేక్ హసీనాకు ఐసీటీ మరణ శిక్ష విధించడంపై భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణ్ధీర్ జైస్వాల్ స్పందించారు. పొరుగు దేశంగా బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. బంగ్లాదేశ్లో శాంతి, ప్రజాస్వామ్యం, స్థిరత్వం విషయంలో అన్ని పక్షాలతో నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.జనవరిలో షేక్ హసీనాతో పాటు ఆమె కుటుంబ సభ్యులపై బంగ్లాదేశ్ అవినీతి నిరోధక కమిషన్ వేర్వేరుగా కేసులు నమోదు చేసింది. దీంతో కోర్టు షేక్ హసీనా కుమారుడు సజీబ్ వాజెద్ జాయ్కు ఐదు సంవత్సరాలు, కుమార్తె సైమా వాజెద్ పుతుల్కు ఐదు సంవత్సరాల జైలు శిక్షను విధించింది. హసీనా భారత్ రావడంతో ఈ కేసును వాదించడానికి న్యాయవాది లేకుండా పోయారు. అయితే అవినీతి ఆరోపణల్లో తమ ప్రమేయం లేదని హసీనా ఆమె కుటుంబ సభ్యులు వివిధ ప్రకటనల్లో ఇదివరకే పేర్కొన్నారు. షేక్ హసీనాకు తర్వాత బంగ్లాదేశ్లో నోబెల్ గ్రహీత ముహమ్మద్ యూనస్ నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది.హసీనాకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఐసీటీ కార్యాలయం చుట్టూ భద్రతను కట్టుదిట్టం చేశారు. ముఖ్యంగా రాజధాని నగరం ఢాకాలో హై అలర్ట్ ప్రకటించారు. ఎవరైనా వాహనాలు తగలబెట్టేందుకు, బాంబులు విసిరేందుకు ప్రయత్నిస్తే, వారిని కాల్చివేయాలంటూ ఢాకా పోలీస్ చీఫ్ షేక్ మహమ్మద్ సజ్జత్ అలీ ఆదేశాలు జారీ చేశారు.

# విడాకుల రూమర్స్కు చెక్

**వెడ్డింగ్ రింగ్తో ఉషా వాన్స్**



వాషింగ్టన్ : అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, సతీమణి ఉషా వాన్స్ విడాకులు తీసుకోనున్నట్లు వార్తలు వచ్చాయి. ఇటీవల ఉషా వాన్స్ ఓ కార్యక్రమానికి హాజరు కాగా, ఆమె చేతికి వెడ్డింగ్ రింగ్పై లేకపోవడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఆ రూమర్లకు చెక్ పెట్టారు. ఓ కార్యక్రమంలో ఆమె వెడ్డింగ్ రింగ్తో కన్పించారు.బుధవారం కెంటుకీలోని అమెరికా సైనికులతో కలిసి ఉపాధ్యక్షుడి కుటుంబం థాంక్స్ గివింగ్ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. అమెరికా దళాలకు జేడీ, ఉషాలతో పాటు వారి పిల్లలు కలిసి భోజనం వడ్డించారు. వారితో అనేక విషయాలు మచ్చటించారు. ఈ క్రమంలో ఉషా వాన్స్ చేతికి వెడ్డింగ్ రింగ్ కన్పించింది. దీంతో జేడీ వాన్స్ దంపతులు విడిపోనున్నారంటూ జరుగుతున్న ప్రచారానికి చెక్ పెట్టినట్లైంది. అంతేకాకుండా ఉషా వాన్స్ ప్రతినిధి కూడా ఈ పుకార్లను ఖండిస్తూ, క్లారిటీ ఇచ్చారు. 'ముగ్గురు పిల్లల తల్లి అయిన ఉషాకు ఇంట్లో చాలా పనులు ఉంటాయి. ఈ సమయంలో ఉంగరాన్ని తీసేశారునుకుంటా' అని ప్రతినిధి పేర్కొన్నారు.ఇటీవల నార్త్ కరోలినాలో జరిగిన మెరైన్ కోర్ కేంద్రాన్ని అమెరికా మొదటి మహిళ మెలానియాతో కలిసి ఉషా వాన్స్ సందర్శించారు. ఆ సమయంలో ఉషా చేతికి వెడ్డింగ్ రింగ్ లేదు. దీంతో వాన్స్ దంపతులు విడాకులు తీసుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. అప్పటికే ఉషా మతం మారుతుందని ఆశిస్తున్నానంటూ జేడీ వాన్స్ వ్యాఖ్యానించడంతో పాటు చార్లీ కిర్క్ సతీమణి ఎరికా కిర్క్తో కలిసి ఆయన వేదిక పంచుకొన్న వేళ జరిగిన పరిణామాలు తీవ్ర దుమారం రేపాయి. ఈ క్రమంలో ఉషా వాన్స్ వెడ్డింగ్ రింగ్ లేకుండా కనిపించడంతో నెట్టింట పెద్దఎత్తున చర్చ జరిగింది.

**'ఉషా వాన్స్కు మతం మారే ఆలోచన లేదు' :** ఇక ఉషా వాన్స్ మతం మారడం గురించి చేసిన వ్యాఖ్యలపై తర్వాత జేడీ వాన్స్ స్పందించారు. ఉషా వాన్స్ క్రిస్టియన్ కాదని, మతం మారే అవకాశం లేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వస్తోన్న కామెంట్లకు ఎక్స్ వేదికగా జేడీ వాన్స్ వివరణ ఇచ్చారు.

తన మతాంతర వివాహం గురించి ప్రశ్నలు వస్తున్నాయని అన్నారు. ప్రజాప్రతినిధి కావడంతో వీటి గురించి తెలుసుకునేందుకు ఆసక్తిగా ఉండటం సహజమే అని పేర్కొన్నారు. వీటిపై మాట్లాడకుండా తప్పించుకోలేను. తన మత విశ్వాసాలను గౌరవిస్తానని చెప్పారు. అలాగే సతీమణి ఉషా కూడా చాలా ఏళ్ల క్రితమే ఇందుకు అంగీకరించిందని తెలిపారు. ఉషాకు మతం మారే ఆలోచన లేదని అన్నారు. కానీ, ఇతర మతాంతర వివాహాలు, బంధాల్లో మాదిరిగానే, ఏదో ఒక రోజు తన దృష్టితో ఆలోచిస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏదేమైనా ఆమెను ప్రేమిస్తూ, ఆమెకు అండగా ఉంటూనే ఉంటని అన్నారు. ఉషా తన భార్య అయినందున అన్ని విషయాలపై ఆమెతో మాట్లాడతానని జేడీ వాన్స్ పేర్కొన్నారు.

# వైట్హౌస్ వద్ద కాల్పులు..

**ఉగ్ర చర్యేనంటూ ట్రంప్ ఆగ్రహం**



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం సమీపంలో జరిగిన కాల్పులు ఉగ్రచర్యే అని అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఈసందర్భంగా అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ఈ కాల్పులకు కారణమని పరోక్షంగా ట్రంప్ విమర్శలు చేశారు.దీనిపై తాజాగా ట్రంప్ మాట్లాడుతూ.. 'ఇది ఒక దారుణమైన దాడి. విద్వేషపూరితమైన ఉగ్రవాద చర్య. ఇది మొత్తం దేశంపై జరిగిన దాడి. మానవత్వానికి వ్యతిరేకంగా జరిగిన దీన్ని మేం ఖండిస్తున్నాం' అని ట్రంప్ అన్నారు. కాల్పుల అనంతరం అదుపులోకి తీసుకున్న వ్యక్తి ఈ భూమి పైనే ప్రమాదకర ప్రాంతమైన అఫ్గానిస్థాన్ కు చెందినవాడని పేర్కొన్నారు. అతడు జో బైడెన్ పరిపాలన సమయంలో యూఎస్లోకి ప్రవేశించాడన్నారు. ఈసందర్భంగా బైడెన్ అధికారంలో ఉన్నప్పుడు అఫ్గాన్ నుంచి దేశంలోకి వచ్చిన వారందరినీ తిరిగి విచారించాల్సిన అవసరం ఉందన్నారు. శరణార్థులు తమ మనుగడకే ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. కాల్పుల నేపథ్యంలో వాషింగ్టన్ లో మరో 500 మంది నేషనల్ గార్డ్ దళాలను మోహరించాలని ఆదేశించినట్లు తెలిపారు.

**అమెరికా అధ్యక్ష భవనం సమీపంలో కాల్పుల కలకలం :** అధ్యక్ష భవనానికి అతి సమీపంలో జరిగిన ఈ కాల్పులతో అగ్రరాజ్యం ఉలిక్కిపడింది. కాల్పుల సమయంలో అదుపులోకి తీసుకున్న వ్యక్తి అఫ్గాన్ జాతీయుడని లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ధ్రువీకరించారు. అతడి పేరు రెహ్మానుల్లా లఖన్వాల్ గా పేర్కొన్నారు. 2021లో అఫ్గాన్లకు అందించిన స్పెషల్ వీసాపై అగ్రరాజ్యానికి వచ్చినట్లు తెలిపారు. కాల్పుల్లో నిందితుడికి కూడా గాయాలవడంతో.. అతడిని ఆస్పత్రికి తరలించామన్నారు. అతడు ఒంటరిగానే ఈ దాడికి పాల్పడ్డాడని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు.

**అఫ్గాన్ల ఇమిగ్రేషన్ దరఖాస్తులు సస్పెండ్ :** ఇక, కాల్పుల నేపథ్యంలో యూఎస్ సిటిజన్షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (USCIS) కీలక నిర్ణయం తీసుకుంది. అఫ్గాన్ల ఇమిగ్రేషన్ దరఖాస్తులను వెంటనే నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. వాషింగ్టన్ డీసీ కాల్పుల ఘటనలో నిందితుడు అఫ్గాన్ వలసదారుడిగా తేలడంతో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇది వెంటనే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. దేశం, అమెరికన్ల భద్రతే తమకు ప్రాధాన్యమని వెల్లడించింది. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే వైట్హౌస్ జోన్ పరిధిలో జరిగిన కాల్పుల్లో ఇద్దరు నేషనల్ గార్డులు ప్రాణాలు కోల్పోయారని వెస్ట్ వర్జీనియా గవర్నర్ ప్రకటించారు. అయితే, నేషనల్ గార్డులు చనిపోలేదని తీవ్రంగా గాయపడ్డారని డైరెక్టర్ కాష్ పటేల్ పేర్కొన్నారు.




పట్నా : బిహార్లోని విపక్ష ఇండియా (మహాగఠ్బంధన్) కూటమిలో భారీ చీలిక ఏర్పడబోతోందనే కోణంలో ఇప్పుడు వాడివేడి చర్చలు జరుగుతున్నాయి. కొన్ని విపక్ష పార్టీలు లేదా కొందరు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు అధికార ఎన్డీఏ కూటమిలో చేరేందుకు రెడీ అవుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఆ ఆలోచన ఉన్న వారిని ఆకర్షించే స్కెచ్ను సీఎం నీతీశ్ రెడీ చేస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. అటువంటి వారి కోసమే 9 మంత్రి పదవులను భర్తీ చేయకుండా వదిలేశారనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఈనేపథ్యంలో మహా కూటమిలోని ఇండియన్ ఇంక్లూజివ్ పార్టీ(ఐఐపీ) అధినేత, ఎమ్మెల్యే ఐపీ గుప్తాతో ఈటీవీ భారత్ మాట్లాడింది. తమ డిమాండ్లకు నీతీశ్ అంగీకరిస్తే, ఎన్డీఏతో కలిసి నడిచేందుకు రెడీ అని ఆయన స్పష్టం చేశారు. ఐపీ గుప్తా చేసిన సంచలన వ్యాఖ్యలు, ఈ వ్యవహారంపై రాజకీయ పరిశీలకుల విశ్లేషణతో కథనమిది.

**భర్తీ చేయని 9 మంత్రి పదవులు అందుకోసమేనా?**

బిహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. వీటిలో 202 స్థానాలను అధికార ఎన్డీఏ కూటమి గెల్చుకుంది. 89 సీట్లతో అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. సీఎం నీతీశ్కు చెందిన జేడీయూ 85 సీట్లతో రెండో అతిపెద్ద పార్టీగా నిలిచింది. బిహార్ రాష్ట్ర ప్రభుత్వంలో సీఎంను కలుపుకొని గరిష్ఠంగా 36 మంది మంత్రులు ఉండొచ్చు. కానీ ఇప్పటివరకు 26 మందినే మంత్రులుగా నియమించారు. సీఎంను కలుపుకుంటే ఈ సంఖ్య 27కు చేరింది. అంటే మరో 9 మందిని మంత్రులుగా చేయొచ్చు. ఖాళీగా ఉన్న ఈ మంత్రి పదవుల్లో 6 జేడీయూ కోటాకు చెందినవే కావడం గమనార్హం. సీఎం నీతీశ్ వ్యూహాత్మకంగానే ఈ మంత్రి పదవులను భర్తీ చేయకుండా వదిలేశారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.భవిష్యత్తులో విపక్ష పార్టీల ఎమ్మెల్యేలను జేడీయూలోకి చేర్చుకొని వారికి మంత్రి పదవులను కట్టబెట్టే అవకాశాలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. గతంలోనూ సీఎం నీతీశ్ ఇలా చేశారని గుర్తు చేస్తున్నారు.

2020 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత బీఎస్పీ ఏకైక ఎమ్మెల్యే జామా ఖాన్, ఎల్జేపీ ఏకైక ఎమ్మెల్యేలను జేడీయూలో నీతీశ్ చేర్చుకున్నారు. ఆనాడు జామా ఖాన్కు మంత్రి పదవి ఇచ్చారు. 2024లో రాష్ట్ర ప్రభుత్వం విశ్వాస పరీక్షలో నెగ్గాల్సిన అవసరం వచ్చినప్పుడు, ఆర్జేడీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను జేడీయూలో చేర్చుకున్న ట్రాక్ రికార్డు కూడా నీతీశ్కు ఉందని రాజకీయ పరిశీలకులు ప్రియరంజన్ భారతి చెప్పారు.

# ఇండియా కూటమిలో భారీ చీలిక?

● విపక్ష ఎమ్మెల్యేలపై నీతీశ్ కన్ను ● 9 మంత్రి పదవులు వాళ్లకిచ్చేలా స్కెచ్
● జనవరి 14 తర్వాత బిహార్లో మంత్రివర్గ విస్తరణ ● జేడీయూను అతిపెద్ద పార్టీగా మార్చుకునేందుకు సీఎం నితీశ్ వ్యూహం

ఒకవేళ ఈసారి విపక్ష పార్టీల ఎమ్మెల్యేలను జేడీయూలోకి చేర్చుకునే అవకాశం లభించకుంటే, అలాంటి వారు చీలికవర్గంగా ఏర్పడేలా నీతీశ్ ప్రోత్సహించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

**జనవరి 14 తర్వాత జరగబోయేది అదేనా ?**

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియన్ ఇంక్లూజివ్ పార్టీ(ఐఐపీ) విపక్ష మహా కూటమి వైపు నిలిచింది. ఆ పార్టీ నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే ఇంద్రజిత్ ప్రసాద్ గుప్తా. ఈయన్ని అందరూ ఐపీ గుప్తా అని పిలుస్తారు. ఐఐపీ పార్టీ వ్యవస్థాపకుడు ఆయనే. ఈ ఎన్నికల్లో మూడు స్థానాల్లో ఐఐపీ పార్టీ పోటీ చేసింది. సహర్సా స్థానం నుంచి ఐపీ గుప్తా గెలుపొందారు. విపక్ష మహా కూటమిలో ఎక్కువ సక్సెస్ రేటు కలిగిన పార్టీగా ఐఐపీ నిలిచింది. 2020లో బీఎస్పీ ఏకైక ఎమ్మెల్యేను, ఎల్జేపీ ఏకైక ఎమ్మెల్యేను జేడీయూలో చేర్చుకున్న చరిత్ర సీఎం నీతీశ్కు ఉంది. ఈసారి ఏకైక ఎమ్మెల్యే కలిగిన ఐఐపీపైనా నీతీశ్ కన్నేశారని పరిశీలకులు అంటున్నారు. జనవరి 14 తర్వాత మంత్రివర్గాన్ని విస్తరిస్తామని జేడీయూ శాసనసభా పక్ష సమావేశంలో నీతీశ్ ప్రకటించారు. అంటే అప్పటికల్లా మహా కూటమి నుంచి ఎన్డీఏ కూటమిలోకి ఔత్సాహిక ఎమ్మెల్యేల చేరిక ప్రక్రియను పూర్తి చేసే ఛాన్స్ ఉంది. ఐఐపీ పార్టీ అధినేత ఐపీ గుప్తా సీఎం నీతీశ్తో కలిసి నడిచేందుకు సిద్ధం అంటున్నారు. అయితే తమ డిమాండ్లను నెరవేర్చాలనే షరతు పెడుతున్నారు. ఈనేపథ్యంలో ఐపీ గుప్తాతో ఈటీవీ భారత్ మాట్లాడింది. రాజకీయ భవిష్యత్, ఈ ఎన్నికల ఫలితాలతో ముడిపడిన కీలక అంశాలపై ఆయన అభిప్రాయాలను తెలుసుకుంది.

**ఐపీ గుప్తాతో ఈటీవీ భారత్ చిట్చాట్ :** మహా కూటమి భారీ ఓటమికి కారణం ఏమిటి? ఐపీ గుప్తా : మహా కూటమి ఓటమికి అనేక కారణాలు ఉండొచ్చు. దీన్ని అందరూ క్షుణ్ణంగా సమీక్షించుకోవాలి.అందరితో మాట్లాడితేనే నిజమైన కారణం తెలుస్తుంది.మహా కూటమిలోని పార్టీల మధ్య ఓట్ల బదిలీ జరగలేదని అనిపిస్తోందా

**ఐపీ గుప్తా :** నేను పాన్ (తంతి-తత్వ) సామాజిక వర్గీయుడిని. మా వర్గం ఈబీసీ జాబితాలో ఉంది. మా వర్గం ప్రజలు మహా కూటమికి, ఆర్జేడీకి ఓట్లు వేశారు. కానీ కొన్ని మిత్రపక్షాల ఓట్లు, కూటమిలోని ఇతర పార్టీలకు కచ్చితంగా బదిలీ కాలేదు. నేను ఈవిషయంలో ఎవరి పేరునూ చెప్పలేను.

**ముఖేశ్ సాహ్నీ గురించేనా మీరు చెబుతున్నది ? :** ఐపీ గుప్తా : నేను ఎవరి పేరునూ ఎత్తదల్చుకోలేదు. కానీ కూటమిలోని పార్టీల మధ్య ఓట్ల బదిలీ సరిగ్గా జరగలేదని స్పష్టంగా తెలుస్తోంది.మహా కూటమిలోని అంతర్గత కలహాలు ప్రజల్లోకి తప్పుడు సందేశాన్ని పంపాయా?ఐపీ గుప్తా : ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్), ఓట్ల చోరీపై మహా కూటమి పెద్ద ఉద్యమం చేసింది. కానీ ఎన్నికలపై దాని ప్రభావం ఏమీ కనిపించలేదు. ఈ విషయాలను ప్రజల దాకా చేరవేయలేకపోయాం.

**ఓట్ల చోరీ జరిగిందని మీరు కూడా అనుకుంటున్నారా? :** ఐపీ గుప్తా : నేనొక ఇంజినీర్ను. రుజువు ఉంటే తప్ప దేని గురించీ మాట్లాడను. అయితే, చాలా మంది అభ్యర్థులు ఓట్లు పొందిన విధానం అనుమానాస్పదంగా కనిపిస్తోంది.తేజస్వీ యాదవ్ను సీఎం అభ్యర్థిగా ప్రకటించడంలో బాగా ఆలస్యం జరిగిందా ?ఐపీ గుప్తా : బాగా లేటుగా తేజస్విని సీఎం అభ్యర్థిగా ప్రకటించారు. ఈ ఆలస్యం ప్రజల్లోకి ప్రతికూల సందేశాన్ని పంపింది.

**ఈ ఎన్నికల ఫలితాన్ని బాగా ప్రభావితం చేసిన అంశమేది ? :** ఐపీ గుప్తా : మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ.10,000 చొప్పున జమ చేయడం అనేది ఈ ఎన్నికల ఫలితంపై పెద్ద ప్రభావాన్ని చూపించింది. ఇదే అంశం ఎన్డీఏకు కలిసొచ్చింది. మహా కూటమికి 160 సీట్లు వస్తాయని అనుకున్నాం. కానీ అలా జరగలేదు.

**మీ భవిష్యత్ వ్యూహం ఏమిటి ? నీతీశ్ నుంచి ఆఫర్ వస్తే ఏం చేస్తారు ?**

ఐపీ గుప్తా : మేం మా సామాజిక వర్గం కోసం పోరాడుతూనే ఉంటాం. వారికి రిజర్వేషన్ లభించే దాకా నా ఉద్యమం కొనసాగుతుంది. మా వర్గం ప్రజలకు రిజర్వేషన్లను పొందేందుకే ఐఐపీ పార్టీని ఏర్పాటు చేశాం. మాకు పదవులు ముఖ్యం కానే కాదు. పాన్ వర్గం ప్రజలకు రిజర్వేషన్ల అంశంపై మా డిమాండ్లకు అంగీకరించేందుకు సిద్ధమైతే సీఎం నీతీశ్తోనూ కలిసి నడుస్తాం.

**జేడీయూను అతిపెద్ద పార్టీగా చేసేందుకు స్కెచ్ :** "బిహార్లో అతిపెద్ద రాజకీయ పార్టీగా జేడీయూ అవతరించలేదనే ఆవేదన సీఎం నీతీశ్కు ఉంది. ఈ లోటును పూడ్చుకునే క్రమంలో రాబోయే రోజుల్లో ఇతర పార్టీల ఎమ్మెల్యేలను జేడీయూలోకి చేర్చుకునే ఛాన్స్ ఉంది. జనవరి 14 తర్వాత మంత్రివర్గ విస్తరణ వేళ ఇలాంటి పరిణామాలు జరగొచ్చు. అధికార పార్టీలో ఉండాలని కోరుకునే విపక్ష ఎమ్మెల్యేలు చాలామందే ఉన్నారు. అలాంటి వారిపై నీతీశ్ ఫోకస్ చేసే ఛాన్స్ ఉంది" అని రాజకీయ పరిశీలకులు సునీల్ పాండే తెలిపారు.

**నియోజకవర్గాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యేలు ఎన్డీఏలోకి!**

"విపక్ష మహా కూటమిలోని ఎమ్మెల్యేలు తమ రాజకీయ భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారు. ఎందుకంటే ప్రజలు అభివృద్ధి కోసం ఓట్లు వేశారు. నియోజకవర్గాలను అభివృద్ధి చేయకపోతే, ప్రజలు ఎమ్మెల్యేలను ప్రశ్నిస్తారు. అధికార పార్టీలతో ఉంటేనే నియోజకవర్గాలను అభివృద్ధి చేయొచ్చు. ఇందుకోసం విపక్ష ఎమ్మెల్యేలు ఎన్డీఏ కూటమి వైపు రావొచ్చు" అని బీజేపీ అధికార ప్రతినిధి ప్రేమ్ రంజన్ పటేల్ తెలిపారు.

# ఇమ్రాన్ ఖాన్ చనిపోలేదు..

**పుకార్లపై అడియాలా జైలు అధికారుల క్లారిటీ**



ఇస్లామాబాద్: తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ వ్యవస్థాపకుడు, పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ చనిపోయారంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. రావల్పిండిలోని అడియాలా జైల్లో ఆయనను టార్చర్ చేసి చంపేశారంటూ బలుచిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ నేతలు ట్వీట్లు చేయడం ఆయన మరణవార్తలకు మరింత బలం చేకూరింది. దీంతో ఇమ్రాన్ ఖాన్ కుటుంబ సభ్యులు, పీటీఐ మద్దతుదారులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళనలకు దిగారు.పీటీఐ నేతల నిరసనలతో పాకిస్తాన్?లో హైటెన్షన్ నెలకొంది. ఈ క్రమంలో ఇమ్రాన్ ఖాన్ మరణ వార్తలపై అడియాలా జైలు అధికారులు ఎట్టకేలకు స్పందించారు. ఇమ్రాన్ ఖాన్ మరణించారనే పుకార్లను నిర్ద్వంద్వంగా ఖండించారు. ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంగా ఉన్నారని.అలాగే జైల్లో ఇమ్రాన్ ఖాన్ను కలిసేందుకు కుటుంబ సభ్యులు, కొందరు రాజకీయ నాయకులకు ఒక రోజును నిర్ణయించారు. దీంతో ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళనలు పెరిగిపోయి పీటీఐ కార్యకర్తలు రోడ్డు ఎక్కడంతో పాక్?లో ఉద్రిక్తతలు చెలరేగాయి. ఈ క్రమంలో ఇమ్రాన్ ఖాన్ చనిపోలేదంటూ అతడి మరణ పుకార్లపై అడియాలా జైలు అధికారులు క్లారిటీ ఇచ్చారు.



ఓవెన్ స్ట్రాటస్ -
"ఊహ అనేది అవకాశం యొక్క మొదటి చిత్తుప్రతి."



జునిపర్ రెన్ -
"విశ్రాంతి అంటే తిరోగమనం కాదుబీ అది బలపరచడం."



ఎలియాస్ రోవాన్ -
"మనం కలిసి భవిష్యత్తును నిర్మిస్తాముఒకే నిర్ణయం మరియు ఒకేసారి రెండు స్థిరమైన చేతులు."

# కాళోజీ వర్సిటీ కేంద్రంగా అవినీతి బాగోతం

● ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తోంది

● ఈ స్కాంపై వెంటనే చర్యలు తీసుకోవాలి ● గవర్నర్‌కు, ఎన్ఎంసీ చైర్మన్‌కు మాజీ మంత్రి హరీశ్ రావు లేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాళోజీ యూనివర్సిటీ కేంద్రంగా జరుగుతున్న అవినీతి బాగోతంపై వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గవర్నర్ కు, ఎన్ఎంసీ చైర్మన్ కు బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు గురువారం నాడు లేఖ రాశారు. ప్రతిష్టాత్మకమైన కాళోజీ నారాయణ రావు ఆరోగ్య విశ్వవిద్యాలయం, కాంగ్రెస్ పాలనలో అవినీతి, అక్రమాలు, వివాదాలకు నిలయంగా మారడం అత్యంత శోచనీయం అని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో ఈ విశ్వవిద్యాలయం కేంద్రంగా జరిగిన పరిణామాలు వైద్య విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు సమాజంలోని అన్ని వర్గాలలో తీవ్ర ఆందోళనలను రేకెత్తిస్తున్నాయి. మార్పు తెస్తామంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, రెండేళ్ల వ్యవధిలోనే స్కాంలకు చిరునామాగా మారడం దురదృష్టకరం. చివరకు విద్యా సంస్థలు సైతం అవినీతికి కేంద్రంగా మారడం రాష్ట్ర ప్రభుత్వ దిగజారుడు తనానికి, రేవంతు రెడ్డి విలువల్లేని తనానికి నిదర్శనం. మహాకవి శ్రీశ్రీ గారు "కాదేదీ కవితకు అనర్హం" అంటే.. రేవంత్ రెడ్డి "కాదేదీ స్కాంకు అనర్హం" అని చెప్పడంతో పాటు చేసి చూపిస్తున్నారు. వైద్య విద్య మార్కుల రీ-వాల్యుయేషన్ ప్రక్రియపై కొద్ది రోజులుగా వరుసగా తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నప్పటికీ, ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉన్నట్లు? పీజీ వైద్య పరీక్షల్లో ఫెయిల్ అయిన ఐదుగురు విద్యార్థులు, కొద్ది రోజులకే ఎలా పాస్ అవుతారు? ఈ అక్రమాల వెనుక విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. నందకుమార్ రెడ్డి సూత్రధారి అని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఫెయిల్ అయిన విద్యార్థులంతా ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు చెందినవారే కావడం, వైస్ ఛాన్సలర్ ఆ కాలేజీలతో ఎన్ని కోట్ల రూపాయల డీల్ చేసుకున్నారనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. కాళోజీ యూనివర్సిటీ స్కాం విషయంలో వీసీ వెనుక ఉన్న ప్రభుత్వ పెద్దలు ఎవరు? ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నది? ఈ స్కాం వాస్తవాలు వెలుగు చూడకుండా, వీసీ పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఎవరు అడ్డుపడుతున్నారు?

రీ-కౌంటింగ్ తర్వాత ఓ విద్యార్థి పాస్ కావడం కాళోజీ విశ్వవిద్యాలయ చరిత్రలోనే మొదటిసారి కావడం, ఇది నిబంధనల ఉల్లంఘనకు స్పష్టమైన ఉదాహరణ.

విశ్వవిద్యాలయ నిబంధనలు, నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాలు, హైకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ ఈ అక్రమాలు జరగడం వైద్య విద్యా వ్యవస్థకు మాయని మచ్చ. విశ్వవిద్యాలయం, ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం రీ-కౌంటింగ్‌కు మాత్రమే అవకాశం ఉంటుంది, కానీ రీ-వాల్యుయేషన్ చేయడం అనేది అక్రమం.

పరీక్షలు ముగిసిన తర్వాత వైస్ ఛాన్సలర్ స్వయంగా సమాధాన పత్రాల్లోని క్రాస్ మార్క్ ఉన్న పేజీల్లో విద్యార్థులతో సమాధానాలు రాయించి, తిరిగి మూల్యాంకనం చేయించి, ఎక్కువ మార్కులు వేయించి ఐదుగురిని పాస్ చేయించారని అందులో ఒక విద్యార్థి విజిలెన్స్ విచారణలో స్పష్టంగా వెల్లడించాడు.

పీజీ వైద్య పరీక్షలను సజావుగా నిర్వహించడంలో వైస్ ఛాన్సలర్ పూర్తి వైఫల్యం చెందారు. సమర్థవంతమైన అధికారులకు అవకాశం కల్పించకుండా రాజకీయ అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల యూనివర్సిటీ ఖ్యాతి రోడ్డున పడింది. ఈ మొత్తం తతంగంలో పెద్ద మొత్తంలో డబ్బు చేతులు మారినట్లు స్పష్టమవుతోంది

ఇది ఒక్క కాళోజీ విశ్వవిద్యాలయానికి సిగ్గుచేటు మాత్రమే కాదు, దేశంలోనే అత్యంత నీచమైన ఘటనగా నిలుస్తుందని హరీష్ రావు అన్నారు.

అసలు రీ-వాల్యుయేషన్ చేసే అధికారం వైస్ ఛాన్సలర్‌కు ఎవరు ఇచ్చారు?

అసలు రీ-వాల్యుయేషన్ చేసే అధికారం వైస్ ఛాన్సలర్‌కు ఎవరు ఇచ్చారు? అని హరీష్ రావు నిప్పులు చెరిగారు. సమాధాన పత్రాలను తిరిగి విద్యార్థులకు ఇచ్చి సమాధానాలు రాయించమని వీసీకి చెప్పినవారు ఎవరు? ఫెయిల్ అయిన వారిని పాస్ చేయాలని ఆదేశించినవారు ఎవరు?

ఆరోగ్య శాఖ నియమించిన కమిటీ అవకతవకలను గుర్తించినప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఈ స్కాంలో ప్రభుత్వం కాపాడుతున్న ఆ పెద్ద మనిషి ఎవరు?

ఇది మాత్రమే కాదు ఎంబీబీఎస్ పరీక్షలలో కూడా కొందరు అక్రమంగా పాస్ అవడం, మాన్యువల్ మార్కుల సవరణలు, సర్వర్ మార్పులు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై విద్యార్థులు ఫోరెన్సిక్ ఆడిట్ డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు నిరాకరిస్తుంది? కాళోజీ వర్సిటీ కేంద్రంగా జరుగుతున్న స్కాంలు బయటపడతాయనే భయమా? ప్రతిష్టాత్మకమైన కాళోజీ విశ్వవిద్యాలయ పరీక్షా వ్యవస్థ పూర్తిగా అక్రమాలకు నిలయంగా మారడం దురదృష్టకరం, ఇది విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అర్హత లేని విద్యార్థులను వైద్య విద్యలో అడ్డదారిలో పాస్ చేస్తే ప్రజల ప్రాణాలు తీస్తారు.. అది ఎవరిది బాధ్యత?

కమిషన్ల కోసం కక్కుర్తి పడి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం. వైస్ ఛాన్సలర్ పై అవినీతి ఆరోపణలు వస్తున్నప్పటికీ, ఫేక్ ఇన్‌స్పెక్షన్లు, వైద్య, నర్సింగ్ కాలేజీల నుండి భారీ మొత్తాలు వసూలు చేయడం వంటివి ప్రతికల ద్వారా వెలుగు చూస్తున్నప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? తక్షణం చర్యలు తీసుకోవాలని గవర్నర్ కు, ఎన్ఎంసీ చైర్మన్ కు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

# జీవో నెంబర్ 46 రద్దు చేయాలి

● బీసీలకు దోకా చేసిన ప్రభుత్వం ● స్థానిక సంస్థల్లో 42 శాతం అమలు చేయాలి

● అంబేద్కర్ విగ్రహం వద్ద వందలాది మందితో నిరసన ప్రదర్శన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని వాగ్దానాలు చేసి జీవో తీసి ఎవరికి చెప్పా చేయకుండా 23 శాతం కు తగ్గించి అమలు చేసేటప్పుడు 17 శాతంకు తగ్గించడం అన్యాయమని దీనిని నిరసిస్తూ తెలంగాణా బీసీ జాక్ ఆధ్వర్యంలో నేడు నిజాం కాలేజి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు వందలాది మందితో భారీ ప్రదర్శన జరిపారు. ఈ ప్రదర్శనకు రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం కన్వీనర్ మోడీ రాందేవ్, రాష్ట్ర బి.సి యువజన సంఘం అధ్యక్షులు అంజి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా జాక్ చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఆర్. కృష్ణయ్య స్థానిక సంస్థ రిజర్వేషన్లు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఊరువాడ ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం చేశారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని - కామారెడ్డి డెక్లరేషన్ చేశారు. పంచాయతీ రాజ్ సంస్థలలో బీసీలకు 42 శాత రిజర్వేషన్లు కల్పిస్తామని, కోట్ల కరపత్రాల ఎన్నికల మేనిఫెస్టో లో ముద్రించారు. ఇంటింటికి ప్రచారం చేశారు. ఎన్నికల ముందు ప్రతి ఎన్నికల సభలో వాగ్దానం చేశారు. ఎన్నికల తర్వాత ప్రతి సభలో వాగ్దానం పునరుద్దటన చేశారు.ఎన్నికల తర్వాత అసెంబ్లీలో చట్టం చేశారు. మంత్రివర్గంలో రెండు సార్లు తీర్మానం చేశారు. జనాభా లెక్కలు తీశారు. ఆఖరకు 42 శాతం కల్పిస్తూ రాజ్యాంగ బద్ధంగా జీవో నెంబర్ 9 జారీ చేశారు. బీహార్ ఎన్నికలు ముగియగానే చడి చప్పుడు కాకుండా రిజర్వేషన్లను 42 శాతం నుంచి 22 శాతం తగ్గిస్తూ మరో జీవో నెంబర్ 46 జారీ చేశారు. అమలు చేయడంలో 17 శాతం తగ్గించి తీవ్ర అవక-తవకలు పాల్పడ్డారు. 46 కారణంగా సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. పలు జిల్లాల్లో, అనేక మండలాల్లో, గ్రామాల్లో బీసీలకు ఒక్క సర్పంచ్ లేదా వార్డు సభ్యుని సీటు కూడా కేటాయించలేదని దాదాపు 1200 సర్పంచ్ పదవులు దక్కకుండా పోయాయి. లెక్కలతో సహా అధికారికంగా వివరించారు. బీసీలకు ఇంతకన్నా పెద్ద మోసం మరొకటి లేదని ఆయన విమర్శించారు.మొదటి నుంచి బి.సి రిజర్వేషన్లు కల్పించే విషయంలో కాంగ్రెస్ తీరు-తెన్నులు అనుమాదాస్పదంగా ఉన్నవి. అసెంబ్లీ తీర్మానం చేసిన తర్వాత అఖిలపక్షాన్ని ప్రధానమంత్రిని కలవడానికి తీసుకు వెళ్ళలేదు. లోక్ సభలో ఇండియా కూటమికి 236 మంది ఎంపీలు ఉన్నారు. గత పార్లమెంటు సమావేశాలు బీహార్ ఓటర్ల విషయంలో నెల రోజులు పార్లమెంట్ బహిష్కరించారు. కానీ బీసీల విషయంలో ఒక్కరోజు కూడా ప్రస్తావించలేదు. బహిష్కరించలేదు కనీసం మాట్లాడలేదు. అంతే కాదు రిజర్వేషన్ల కేసు హై కోర్ట్ లో నడుస్తుంది. తీర్పు రాకముందే ఎన్నికలకు ఎలా వెళతారు అని ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే ప్రైవేటు బిల్లు ఎందుకు పెట్టలేదు. ఇదేనా వాగ్దానం అమలు చేసే విధానం.ఇదంతా చుస్తే ప్రతి దశలో కాంగ్రెస్ ప్రభుత్వానికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి లేదని తేట తెల్లు అవుతుంది. కాంగ్రెస్ అంటే మోసం అనేది ప్రజలకు తెలిసిపోయిందని అన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక రెండేళ్లు డ్రామా నడిపి, ఇప్పుడు ఇవ్వలేమని చేతులు ఎత్తివేయడం దుర్మార్గమని విమర్శించారు. బి.సి. నాయకులూ జాతీయ బి.సి సంక్షేమ సంఘం కో %-% ఆర్డినేటర్ ర్యాగ అరుణ్ కుమార్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య, రాష్ట్ర సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు భూమన్న యాదవ్, తెలంగాణా బి.సి సంక్షేమ సంఘంవర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, అనంతయ్య, పగిళ్ళ సతీష్, అంజి గౌడ్, నిఖిల్, బాలస్వామి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్వీ పాటను ఆవిష్కరించిన కేటీఆర్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగారం ప్రశాంత్ రూపొందించిన బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం పాటను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించారు. విద్యార్థులను ఉద్దేశించి ఈ పాటను రాశారు. గురువారం హైదరాబాద్ లోని నందినగర్ నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు డా. గాదరి కిషోర్ కుమార్ , ఎంఎల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల సతీష్, బీఆర్ఎస్ వీ రాష్ట్ర నాయకులు వల్లమల్ల కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ గౌడ్ , మిథున్ ప్రసాద్,సంతోష్, సింగర్స్ మద్దెల సందీప్ గౌడ్, మానుకోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డికి నిరసన సెగలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం జలదృశ్యం దగ్గర పున్న కైలాష్ నేత నల్లగొండ జిల్లా డిసీసీ పదవి నుంచి తొలగించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. లెటరు ముఖ్యమంత్రి కి పిసిసి ప్రెసిడెంట్ కు ఇవ్వడం జరిగింది. దీనికి నిరసనగా గురువారం పద్మశాలి సమాజం యావత్తు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలో భాగంగా నిరసన తెలియజేయడం జరిగినది ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర టిఆర్ పి ఎస్ అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ గారి ఆధ్వర్యంలో జరిగిన, దీనికి రాష్ట్ర పద్మశాలి సంఘం సమన్వయ కమిటీ చైర్మన్ వద్దేపల్లి కృష్ణ టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు కోశాధికారి బింగి నవీన్ అప్పం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, బాసబత్తిని రాజేశం, అధ్యక్షులు ఏఐవైఎఫ్ చోళ రాజేష్, ప్రధాన కార్యదర్శి ఏఐవైఎఫ్, బొమ్మ నరేందర్, (వారసుగుడా పద్మశాలి సంఘం అధ్యక్షులు) , విశ్వనాథం, ఎర్రగుంట శ్రీనివాస్, సూర్య ప్రకాష్, శ్రీనివాస్, ధ్రువ కుమార్ అశ్విన్, బింగి కృష్ణ, నారాయణ, కృష్ణమూర్తి, గుండు సుధాకర్, అంబర్ పేట నర్సింగ్ రావు, అధ్యక్షులు ఏలిగేటి అమర్నాథ్, ప్రధాన కార్యదర్శి భోగ కోటేశ్వర్, కోశాధికారి మల్లేశం సలహాదారులు నారా రాజ్ కుమార్ వల్లభ కృష్ణ గాడి పల్లి పాల్గొన్నారు.



## ప్రజా పాలన కాదు..దోపిడి పాలన

● బీసీలను నమ్మించి మోసం చేశారు ● తెలంగాణ బీసీ జేఏసీ నాయకులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదని, దోపిడీ పాలన అని, బీసీలను నమ్మించి మోసం చేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ ప్రజాప్రతినిధుల ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో గన్ పార్క్ వద్ద నల్ల కండలతో నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ బీసీ జేఏసీ నాయకులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలను రాజకీయంగా ఉరితీసారని ప్రభుత్వం పై మండిపడ్డారు. రెండు సంవత్సరాల కాలయాపన చేసి రాహుల్ గాంధీ ఆలోచన విధానాన్ని అమలు చేస్తామని మాట తప్పారని వేముల రామకృష్ణ దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా 42% రిజర్వేషన్లు కల్పిస్తామని, బీసీలను మోసం చేశారు. జీవో 46 అమలు చేయడం తీవ్ర అన్యాయం. స్థానిక సంస్థలు ఎన్నికలు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 42% రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. తెలంగాణ రాష్ట్రంలో 12735 గ్రామ పంచాయతీల్లో కేవలం 2176 బీసీలకు రిజర్వేషన్లు కల్పించారు. బీసీలను రాజకీయంగా తీవ్ర అన్యాయానికి గురి చేశారు. రిజర్వేషన్లు పెంచుతాంమనీ తగ్గించారు. ఇచ్చిన మాట తప్పారు. బీసీలను తడి బట్టతో గొంతు కోశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులగణన లెక్కలను బయట పెట్టరు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లరు. కేంద్ర నాయకులను కలవరు ఒత్తిడి పెట్టరు. ఇండియా కూటమికి 200 పైగా ఎంపీలు ఉన్నా.. ఎక్కడ పార్లమెంట్లో మాట్లాడరు.. రాబోయే పార్లమెంట్ సమావేశాలను స్తంభింప చేయాలి. లేనిపక్షంలో గుణపాఠం తప్పదు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, తెలంగాణ ప్రజా ప్రతినిధుల ఫోరం యాదయ్య ,రాజు ,కుమార్ రవి, జగదీష్, ప్రవీణ్ ,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# 29న దీక్షా దివస్

● తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో అంటూ ఉద్యమ సారధి కేసీఆర్ ప్రస్థానం

● కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన రోజే దీక్షా దివస్ ● మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చరిత్రలో నిలిచిపోయే గొప్ప రోజు నవంబర్ 29 అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం తెలంగాణ భవన్ లో జీహెచ్ఎంసీ స్థాయి బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో అంటూ ఉద్యమ సారధి కేసీఆర్ నవంబర్ 29 వ తేదీన చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష దేశ రాజకీయాలలో పెను భూకంపం సృష్టించిందని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలలో ముఖ్యమంత్రి గా కేసీఆర్ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అన్ని పండుగలను ఘనంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుపుకున్నామని, మన సంస్కృతి, సాంప్రదాయాలను పెంపొందించే కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే ప్రధాన నినాదంతోనే తెలంగాణ ఉద్యమం మొదలైందని అన్నారు. 1969, 1972 లోనే ఉద్యమం చేపట్టినప్పటికీ 2001 తర్వాతే కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ త్రాగునీటి నీటిని అందించి గ్రామీణ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించినట్లు చెప్పారు. నిరంతర విద్యుత్ సరఫరా, సాగునీటి వనరుల అభివృద్ధి తో వరిధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్నపూర్ణ కేంద్రాలను ఏర్పాటు చేసి 5 రూపాయలకు భోజనం అందించగా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇందిరాగాంధీ క్యాంటీన్ లు గా పేరు మార్చిందని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలును మరిచి ప్రజలను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి గ్రామపంచాయతీ ఎన్నికలలో కేవలం 17 శాతం స్థానాలు కేటాయించి తీవ్ర మోసం చేసిందని అన్నారు. తిరిగి అధికారంలోకి వచ్చేది తామేనని, కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన వారికి, పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న వారికి సముచిత గౌరవం కల్పిస్తామని ప్రకటించారు.



**29 న దీక్షా దివస్ :** ఈ నెల 29 వ తేదీన తెలంగాణ భవన్ లో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన రోజును పురస్కరించుకుని దీక్షా దివస్ ను పండుగ వాతావరణంలో ఎంతో ఘనంగా జరపనున్నట్లు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా దీక్షా దివస్ పోస్టర్ ను ఆవిష్కరించారు. దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నేపథ్యం, కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షను వివరించే ప్రత్యేక వీడియో ప్రదర్శించనున్నట్లు ఆయన తెలిపారు. దీక్షా దివస్ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రులు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు. %+ఎవీజ% పరిధిలోని నియోజకవర్గ ఇంచార్జీ లు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు, కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు, డివిజన్ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, ఎమ్మెల్యే ముఠా గోపాల్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు ఎర్రోళ్ళ శ్రీనివాస్, గజ్జెల నగేష్, కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు, పార్టీ డివిజన్ అధ్యక్షులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

పంచాయితీ ఎన్నికల రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్లు..

## నేడు విచారించనున్న ధర్మాసనం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలకు ఎస్ఈసీ నోటిఫికేషన్ జారీ చేసిన వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లను సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. బీసీ జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించలేదంటూ పలువురు గ్రామస్థుల ఇవాళ పిటిషన్లు దాఖలు చేశారు. వెల్దండ తిమ్మనోనిపల్లి వార్డుల రిజర్వేషన్ల ఖరారుపై, వరంగల్, సంగారెడ్డి జిల్లాలోని గ్రామాల్లోనూ రిజర్వేషన్లను సవాలు చేస్తూ పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై హైకోర్టు నేడు గురువారం విచారణ జరపనుంది. అయితే ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం రేపటి నుంచి నామినేషన్ల స్వీకరణ కొనసాగనున్న వేళ హైకోర్టు నిర్ణయం ఉత్కంఠ రేపుతోంది. బీసీల రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని ఇటు బీసీ సంఘాలు అటు ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్న వేళ హైకోర్టులో ఈ పిటిషన్లు దాఖలు కావడం హాట్ టాపిక్?గా మారింది.

## న్యాయస్థానంపై నమ్మకం ఉంది

బీఆర్ఎస్ నేత ఎడ్ల సుధాకర్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః న్యాయస్థానంపై మాకు పూర్తి నమ్మకం ఉందని బిఆర్ఎస్ అంబర్ పేట్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి అన్నారు. బతుకమ్మ కుంట లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ కోర్టు ధిక్కరణ కేసు గురువారం హైకోర్టులో స్పెషల్ బెంచ్ నిర్వహించారు. దీనికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ హాజరు కాకుండా ఇంటర్ లాకెట్ రి అప్లికేషన్ ని మూవ్ చేశారని . రంగనాథన్ పై కోర్టు ఆగ్రహించి వచ్చే నెల ఐదవ తేదీన వ్యక్తిగతంగా హాజరు కాకపోతే నాన్ బేలబుల్ అరెస్ట్ వారెంట్ ఇష్యూ చేస్తామని చెప్పడం సంతోషమని హైకోర్టుకి వెళ్తే మాకు న్యాయం జరుగుతుందని. వారు సబ్మిట్ చేసిన ఫేక్ డాక్యుమెంట్లను గౌరవ కోర్ట్ గ్రహిస్తుందని భావిస్తునాని ఎడ్ల సుధాకర్ రెడ్డి తెలిపారు. కచ్చితంగా ఏడెకరాల భూమి నాకు దక్కుతుందని నమ్మకం ఉందని ఆయన తెలిపారు. అది బతుకమ్మ కుంట కాదని కోర్టు తేలుస్తుందననే అపార నమ్మకం నాకు ఉందని ఎడ్ల సుధాకర్ రెడ్డి తెలిపారు.

## ఒకరిపై ఒకరు పోటీ పడొద్దు

● సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలపై సీపీఐ, సీపీఎం నిర్ణయం

● రెండు పార్టీలు పరస్పర సహకారంతో కలిసి పనిచేస్తామని వెల్లడి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన విషయం తెలిసిందే. మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన నేపథ్యంలో ఈ మేరకు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, వామపక్ష పార్టీలు ఎన్నికలకు సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలోనే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం రెండు కమ్యూనిస్టు పార్టీలు కీలక ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం పరస్పర అవగాహనతో ఒకరిపై ఒకరు పోటీ చేయకుండా ఉండాలని రెండు పార్టీల రాష్ట్ర నాయకత్వం ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఈ మేరకు గురువారం సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుల సంయుక్త సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సీపీఐ సీనియర్ నేతలు చాడ వెంకట్ రెడ్డి, సయ్యద్ అజిత్ పాషా, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఈటి నరసింహ, సీపీఎం నాయకులు ఎస్. వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, జి. నాగయ్య, అలాగే సీపీఐ కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, వీఎస్ బోస్ పాల్గొన్నారు.గ్రామ పంచాయతీలకు జరుగుతున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో రెండు పార్టీలు పరస్పర సహకారంతో కలిసి పనిచేయాలని, పరస్పర పోటీని నివారించాలని నేతలు నిర్ణయించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా సీపీఎం రాష్ట్ర నాయకుడు సామినేని రామారావు హత్యకు నెల రోజులు గడిచినా పోలీసులు నిందితులను అరెస్టు చేయలేదని సమావేశంలో అసంతృప్తి వ్యక్తమైంది. కేసు దర్యాప్తులో పురోగతి లేకపోవడంపై ఆక్షేపించిన నేతలు, దర్యాప్తును వేగవంతం చేసి, హంతకులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని సీపీఐ, సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు.

## జీవో 46పై హైకోర్టులో విచారణ

శుక్రవారం విచారణ చేపట్టనున్న న్యాయస్థానం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 46ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జీవో 46ను జారీ చేసింది. ఈ నేపథ్యంలో వెనుకబడిన కులసంఘాలు న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషనర్ల తరపున న్యాయవాది సుదర్శన్ వాదనలు వినిపించారు. అత్యవసర పిటిషన్ కింద విచారణ జరపాలని కోరారు. అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. బీసీలలో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. వాదనలు విన్న సీజే ధర్మాసనం శుక్రవారం విచారణ జరుపుతామని పేర్కొంది.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు బిగ్ షాక్

● ఎడ్ల సుధాకర్ రెడ్డి 7 ఎకరాల భూమిపై వివరణ ఇవ్వాలని ఆదేశం

● డిసెంబర్ 5న కోర్టుకు హాజరు కావాలని ఆదేశం

● కోర్టుకు హాజరు కానిపక్షంలో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తామని హెచ్చరిక

తెలంగాణ బ్యూరోప్రతినిధిః అంబర్‌పేట బతుకమ్మ కుంట బీఆర్ఎస్ నాయకులు ఎడ్ల సుధాకర్ రెడ్డికి సంబంధించిన 7 ఎకరాల భూమి పై హైకోర్టు విచారణ చేపట్టింది. ఎడ్ల సుధాకర్ రెడ్డి తన 7 ఎకరాల, బాగ్ అంబర్పేట్ భూమిలో "బతుకమ్మకుంట" పేరుతో హైడ్రా పని చెయ్యడం పైన హై కోర్ట్ లో హైడ్రా కమీషనర్ రంగనాథ్ పైన వేసిన కాంటెంప్ట్ కేసు లో హై కోర్ట్ ( జడ్జి మౌసమి భట్టాచార్య,మరియు మధుసూదన్ రావు బెంచ్), హైడ్రా కమీషనర్ రంగనాథ్ కు గత 30 నవంబర్ 2025 రోజున ఇష్యూ చేసిన ఫార్మ్- పైన హైడ్రా వేసిన 1ఎ, రంగనాథ్ ని పర్సనల్ అప్పీరెన్స్ ని ఎగ్సెంప్ట్ చెయ్యమని, కోరగా.. గురువారం హై కోర్ట్ డిస్మిస్ చేసి, డిసెంబర్ 5 న పర్సనల్ గా హాజరు కమ్మని, లేకపోతే నాన్ బెయిలబుల్ వారెంట్ ఇష్యూ చేస్తామని ఆదేశాలు జారీ చేసింది.

# చిన్నారుల మాక్ అసెంబ్లీ




**76 ఏళ్లు పూర్తైన సందర్భంగా విద్యార్థులకు రాజ్యాంగం, ప్రజాస్వామ్య ప్రక్రియలపై అవగాహన కల్పించే లక్ష్యంతో మాక్ అసెంబ్లీ నిర్వహించాలన్న తన ఆలోచనని మంత్రి లోకేష్ గారు ఇటీవల అసెంబ్లీలో ప్రతిపాదించగా సభ్యులంతా మద్దతు తెలిపారు. దాంతో వివిధ స్థాయిలలో విద్యార్థులకు పలురకాల పోటీలు పెట్టి నియోజకవర్గ స్థాయిలో ఒక్కొక్కరిని ఎంపిక చేసారు. ఈ ప్రత్యేక కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో జరిగింది. ఈ మాక్ అసెంబ్లీలో కూడా అసెంబ్లీ ప్రక్రియలన్నీ అసలైన అసెంబ్లీలా సాగటం విశేషం. ముందుగా ప్రొటెం స్పీకర్ ఎన్నిక, అనంతరం స్పీకర్ ) ఎన్నిక, తరువాత అసెంబ్లీ సమావేశాలు నిర్వహించారు. . విద్యార్థులు సభ్యుల్లా పాల్గొని చట్టసభ ఎలా పనిచేస్తుందో ప్రత్యక్షంగా అనుభవించేందుకు ఇది మంచి అవకాశం అనటం సబబు.**

రాజ్యాంగ విలువలు, పార్లమెంటరీ పద్ధతులు, చట్టసభ నిర్వహణ తీరు విద్యార్థులకు చేరువ కావడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. అసెంబ్లీ సమావేశాలు ఎలా జరుగుతాయి, నిర్ణయాలు ఎలా తీసుకుంటారు, బిల్లులు ఎలా ప్రవేశపెడతారు వంటి అంశాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించడానికి ఈ ప్రత్యేక కార్యక్రమం ఉపయోగపడుతుందనటంలో సందేహం లేదు కార్యక్రమానికి మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా హాజరయ్యారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి, అసెంబ్లీ పనితీరును వివరిచేందుకు కూడా నాయకులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల్లో రాజ్యాంగంపై అవగాహన పెంపొందించే కార్యక్రమంగా ఇది నిలవనుంది.



### స్పీకర్ గా

స్పీకర్ స్థానంలో నన్ను కూర్చోబెట్టిన విధానం, సభలు నటడిచే తీరు, అసెంబ్లీ ర్సూ ఎంటా ఉంటాయన్న విషయాలపై కూలంకుషంగా అర్థం చేసుకుని వ్యవహరించాను ఇది నాకో వినూత్న అనుభవం. **స్వాతి కాకినాడ .**

### సీఎంగా

నేనూహించని విధంగా సిఎం చంద్రబాబు స్థానంలో కూర్చొని సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మాక్ అసెంబ్లీ నాకు స్ఫూర్తి నిచ్చిందనటంలో సందేహం లేదు.
**ఎం లీలా గౌతమ్ మన్యం జిల్లా**





### క్రీడా మంత్రిగా

క్రీడా మంత్రిగా వ్యవహరించా... రాజకీయాలు, ఎమ్మెల్యేలంటే కొట్టుకుంటారనే ఇన్నాళ్లు అనుకున్నా, కానీ ఇక్కడ చట్టాలు చేయటమే కాదు, హుందాగా ఎలా వ్యవహరించాలో తెలుసుకున్నా. విద్యర్థులలో రాజకీయ అనుభవం ఉండాలని తెలిసింది.
**నామం గురునాథ శివప్రసాద్, ఉంగటూరు నియోజకవర్గం**

**కొద్ది రోజుల కిందట నుంచి సన్నాహాలు..** కొద్ది రోజుల కిందట పాఠశాల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులతో అసెంబ్లీ నిర్వహణకు సంబంధించి సీఎం చంద్రబాబు అనుమతి తీసుకున్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల నుంచి ఈ అసెంబ్లీకి గాను విద్యార్థులను ఎంపిక చేశారు. సమకాలిన అంశాలపై అవగాహన ఉన్న వారిని ఎంపిక చేసి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈరోజు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలోని శాసనసభలో విద్యార్థులతో సభ ఏర్పాటు చేశారు. అచ్చం ఒరిజినల్ అసెంబ్లీ మాదిరిగా సీఎంతో పాటు ప్రతిపక్ష నేత, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలుగా విద్యార్థులు వ్యవహరించారు. ప్రశ్నోత్తరాలతో పాటు పలు అంశాలపై చర్చలు కూడా జరిపారు. ఈ సభ ఆసక్తికరంగా సాగింది. అయితే పిల్లలతో శాసనసభ ఏర్పాటు చేయాలన్న ఆలోచన నారా లోకేష్ ది. దీంతో ఆయనకు అభినందనలు వెలువెత్తుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది పాఠశాలల్లో విద్యార్థుల శాసనసభకు సంబంధించి ప్రత్యక్ష ప్రసారం చేశారు. అందుకు తగ్గట్టు ఏర్పాటు చేశారు.

**రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్..** అయితే విద్యార్థుల శాసనసభతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇరకాటంలో పడింది. సభకు వైసీపీ ఎమ్మెల్యేల గైర్హాజరుపై చర్చ ప్రారంభం అయింది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే హాట్ టాపిక్ అవుతోంది. ప్రతిపక్ష హోదాను సాకుగా చూపుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభకు హాజరు కాకపోవడం తప్పు అని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు. అయితే రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దీనిని ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం చెబుతోంది. పిల్లలను ప్రాథమిక స్థాయి నుండి రాజ్యాంగం పట్ల అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం దోహదం చేస్తుందని భావిస్తూ మంత్రి నారా లోకేష్ దీనిని ఏర్పాటు చేశారు. అయితే ఈ విషయంలో కూటమి ప్రభుత్వం అభినందనలు అందుకోగా.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రజల్లో చర్చకు కారణం అవుతోంది.

విపక్షం... ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం... వెల్లోకి దూసుకొచ్చిన సభ్యులు... బిల్లుల ఆమోదం.... ఏపీ అసెంబ్లీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మాక్ అసెంబ్లీ ఆద్యంతం ఆకట్టుకుంది. రాజకీయ నేతలకు తీసిపోనివిధంగా పిల్లలు అదరగొట్టారు. 45వేల పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ మావన వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. 175 నియోజకవర్గాలకు చెందిన విద్యార్థులు మాక్ అసెంబ్లీలో పాల్గొని వాగ్దాటిని చాటారు. ప్రొటెం స్పీకర్ ఎన్నిక, స్పీకర్ ఎన్నిక... క్వశ్చన్ అవర్ నిర్వహించారు. సభ్యుల ప్రశ్నలకు మంత్రులుగా వ్యవహరించిన వారు సమాధానమిచ్చారు. మాక్ అసెంబ్లీలో సీఎంగా మన్యం జిల్లాకు చెందిన ఎం.లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా మన్యం జిల్లాకు చెందిన సౌమ్య, డిప్యూటీ సీఎంగా విశాఖ జిల్లాకు చెందిన కోడి యోగి, విద్యా శాఖ మంత్రిగా తిరుపతి జిల్లాకు చెందిన చిన్మయి, స్పీకర్గా కాకినాడ జిల్లాకు చెందిన స్వాతి వ్యవహరించారు. మాక్ అసెంబ్లీలో సోషల్ మీడియా నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ బిల్లులపై స్వల్పకాలిక చర్చ నిర్వహించి ఆమోదించారు. విపక్షం, ప్రతిపక్ష సభ్యుల విమర్శలు, ప్రతి విమర్శలతో మాక్ అసెంబ్లీ హోరెత్తింది. అరుపులు కేకలతో దద్దరిల్లింది. ఒక దశలో సభ్యులు వెల్లోకి దూసుకెళ్లి నిరసన తెలిపారు. సాధారణ అసెంబ్లీలో జరిగే విధంగానే క్వశ్చన్ అవర్ మాదిరిగానే.. మాక్ అసెంబ్లీలో క్వశ్చన్ అవర్ చేశారు. విద్య శాఖ, రవాణా, స్త్రీ శిశు సంక్షేమ శాఖలతో పాటు మత్స్యకారులకు వేటా నిషేద సమయంలో చెల్లించే పరిహారం వంటి ప్రశ్నలను సభ్యులు సంధించారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రుల హోదాలోని విద్యార్థులు సమాధానాలు చెప్పారు. విద్య రంగానికి సంబంధించిన కొన్ని బిల్లులు పాస్ చేయడం ద్వారా బిల్లులపై అవగాహన కల్పించారు. విద్యార్థుల మాక్ అసెంబ్లీని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆసక్తిగా తిలకించారు.



### ఐ అండ్ పిఆర్ మంత్రిగా

ఈ ప్రత్యేక సెషన్‌లో ఇన్ఫర్మేషన్ బ్రాడ్ కాస్టింగ్ మినిస్టర్ చేసా... అసెంబ్లీ ఎన్నికలలో గెలవటమే కాదు, ఇక్కడ ఎలా ప్రవర్తించాలో తెలుసుకున్న. ఇది థ్రిల్లింగ్ ఎక్స్పీరియన్స్. రానున్న రోజులలో మా జూనియర్స్కి అవకాశం ఇవ్వాల్సిందే.. **కాత్యాయని, పల్నాడు,**

**స్పీకర్ ఎంపిక ప్రక్రియ** ాక్ అసెంబ్లీ ప్రారంభంతోనే స్పీకర్ ఎంపిక ప్రక్రియ జరిగింది. కోడూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న లోకేశ్వరి రెడ్డి, కాకినాడకు చెందిన స్వాతి పేరును అసెంబ్లీ స్పీకర్గా ప్రతిపాదించగా, తాడేపల్లికి చెందిన ఎమ్మెల్యే పి. ఆంజనేయులు కుమార్ ఆమె అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. ప్రజాస్వామ్య సంప్రదాయం ప్రకారం, స్వాతి ఏకగ్రీవంగా స్పీకర్గా ఎన్నికైనట్లు ప్రకటించడంతో సభలో చప్పట్ల నినాదాలు మార్మోగాయి.

**విపక్ష పాత్రలో** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభకు హాజరు కావడం లేదు. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని చెప్పి సభకు గైర్హాజరవుతున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు. 18 నెలలు దాటుతున్న అదే స్టాండ్ తో ఉన్నారు. జగన్మోహన్ రెడ్డి గైర్హాజరుపై ప్రజల్లో ఒక రకమైన భిన్నాభిప్రాయం ఉంది. అయితే గతంలో సభలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన తీరుతోనే.. జగన్మోహన్ రెడ్డి భయపడుతున్నట్లు అర్థమవుతోంది. అయితే దేశంలో ఎక్కడా లేనివిధంగా సభకు హాజరు కాకపోవడం అనేది ఏపీలోనే కొనసాగుతోంది. అయితే దానికి కనువిప్పు కలిగేలా విద్యార్థులు అసెంబ్లీ నిర్వహించి ఆకట్టుకున్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఏపీ శాసనసభలో విద్యార్థులు అధికార, ప్రతిపక్ష పాత్రను పోషించారు. వారిని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అభినందించారు.

### ప్రభుత్వాల నడవడిక పై అవగాహన



సాంఘిక సంక్షేమంపై, ప్రభుత్వ చట్టాల విధానాలపై అవగాహన కలిగింది. మన సమస్యలు మనమే మార్చుకునే అవకాశం ఉంది. రానున్న రోజుల్లో కచ్చితంగా రాజకీయాలలోకి వస్తాను. ఏపికి ముఖ్యమంత్రి అవుతా...
**సౌమ్య, జెడ్ పిహెచ్ స్కూ ల్ మక్కువ**
**- పార్వతీపురం మన్యం జిల్లా**



### మరిన్ని జరిగితనే

పదో తరగతి చదువుతున్నా, శాసనసభ్యురాలిగా ఇక్కడ కనిపించా... అసెంబ్లీ జరిగే తీరు తెలుసు కున్నా... ఆలాంటివి మరిన్ని జరిగితే నేటి తరానికి రాజకీయాలపై అవగాహన కలుగు తుంది. సహస్రా, **కోనసీమ**

**క్వశ్చన్ అవర్ లో** వ్యవసాయం, విద్యుత్, రవాణా, మానవ వనరులు, క్రీడలు, మహిళా-శిశు సంక్షేమం వంటి శాఖలకు సంబంధించిన పది ప్రశ్నలు అడగగా, మంత్రుల పాత్ర పోషిస్తున్న విద్యార్థులు సమగ్ర సమాధానాలు ఇచ్చారు. మొబైల్ వ్యసనం కేసులపై జరిగిన చర్చలో కొంతసేపు ఆసెంబ్లీ ఉద్రిక్తతకు లోనైంది. ప్రభుత్వం విద్యార్థులను నేరస్థులుగా కాక బాధితులుగా చూస్తోందని, కౌన్సిలింగ్ ద్వారా సమస్యలను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మాక్ విద్యాశాఖ మంత్రి తెలుపగా, ప్రతిపక్షం పైలట్ సెంటర్ల ఏర్పాటు ఆలస్యంపై ప్రశ్నలు లేవనెత్తింది. ఈ వేళ జరిగిన మైక్ ఇష్యూలపై జరిగిన మాటల తూటాలు అసెంబ్లీకి నిజమైన రాజకీయ వాతావరణాన్ని తీసుకొచ్చాయి.

### వెల్ఫేర్ మినిస్టర్

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా వ్యవహరించాను. ఈ కార్యక్రమంలో పాల్గొనటం చాలా ఆత్రంగా, ఆనందంగానూ ఉంది. ఇంత చిన్నవయ-సులో నాకీ అవకాశం వచ్చింది.
**గాయత్రి, వెల్దుర్తి**





**బిల్లులకు ఆమోదం :** తరువాత బిల్లులు ప్రవేశపెట్టే కార్యక్రమంలో ఆన్లైన్ భద్రత%-%సోషల్ మీడియా నియంత్రణ బిల్లు 2025, విద్యార్థుల పర్యావరణ పరిరక్షణ చట్టం 2025 లను సభలో పరిచయం చేశారు. క్లాజ్ ల వారీగా చర్చించి ఓటింగ్ నిర్వహించగా, రెండు బిల్లులకు సభ ఆమోదం తెలిపింది. అయితే పర్యావరణ చట్టంపై ప్రతిపక్షం అభ్యంతరం వ్యక్తం చేయడంతో కొంతసేపు గందరగోళం చోటుచేసుకుంది. వెల్కు దిగిన ప్రతిపక్ష విద్యార్థి సభ్యులను మార్షల్స్ సామాన్య అసెంబ్లీ తరహాలోనే బయటకు తీసుకెళ్ళడం ఈ కార్యక్రమానికి మరింత రియలిస్టిక్ టచ్ ఇచ్చింది. ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటడం వారి బాధ్యతాభారాన్ని పెంచడమే లక్ష్యమని మంత్రి వివరించారు.

### విపక్ష అధినేత



అసెంబ్లీలో విపక్ష అధినేత జగన్ గారి పాత్ర ప్రదర్శించా, చాలా ప్రౌఢ్గా ఉంది. ఎవరికి దక్కని అవకాశం నాకు దక్కింది. ఈ దేశాన్ని ఎలా ముందుకు తీసుకు రావాలో తెలిసింది. వేలాది మంది కాంపిటేషన్ తట్టుకునిఇక్కడి దాకా రావటం ఆనందంగా ఉంది. అలాంటి ప్లేస్ లో నేను ఉండడానికి మంచి ఫీలింగ్ గా ఉంది అండ్ ఇక్కడికి వచ్చి ఇదంతా చూసి ఇలాంటి చాలా చాలా గొప్ప వ్యక్తులతో గర్భం గా ఉంది థాంక్యూ
**- నాగవైష్ణవి, పులివెందుల నియోజకవర్గం**



### రాజకీయాలపై అవగాహన

10 క్లాస్, ఇక్కడికి రావాలంటే చాలా కష్టపడాలి, కానీ అనూహ్యంగా నాకు అవకాశం దక్కింది రాజకీయాలపై అవగాహన వచ్చింది..అసెంబ్లీలో బిల్లులు ఎలా పాసవుతాయి, ఆమోదం, ప్రతిపక్షాల వ్యవహారం అన్ని తెలిసాయి. ప్రభుత్వానికి ధన్యవాదాలు. నేను ఐఎఎస్ కావాలపు కుంటున్నా... సిఎంగార్కి ధన్యవాదాలు
**, వి ఉదయశ్రీ. మైదకూరు నియోజకవర్గం**

### గ్రేట్ గా ఫీలవుతున్నా



10 క్లాస్ చదువుతున్నా, చిత్తూరు నియోజకవర్గం నుంచి ఎంపికయ్యా, అసెంబ్లీలో రవాణ మంత్రిగా వ్యవహరించా. ఎన్నడూ ఊహించనిది. దీన్ని గ్రేట్ గా ఫీలవుతున్నా. దీన్ని ఇన్స్పెషన్గా తీసుకుని అన్నింట్లో ముందుండాలని అందరినీ కోరుకుంటున్నా.
**ఎన్ ప్రియదర్శిని, చిత్తూరు నియోజకవర్గం**



### సరికొత్తగా ఉంది

9వ తరగతి చదువుతున్న నేను కాంపిటేషన్ లో ఎంపికయ్యా, విపక్ష శాసనసభ్యురాలిగా వ్యాహరించా. ఈ అనుభవం సరికొత్తగా ఉంది.
**జెసిక, అమలాపురం నియోజకవర్గం**

### ఏహ్యాభావం తొలిగింది



ఈ కార్యక్రమంలో ఎలాగైనా పాల్గొనాలని ఎంతో పోటీతత్వంతొ వేల మంది విద్యర్థుల నడమ ఎన్నికైన ఆనందం గా ఉంది. ప్రోటెం స్పీకర్ చేసా, అసెంబ్లీ నాలో ఉత్సాహం కలిగించింది. రాజకీయాలపై ఏహ్యాభావం తొలిగింది.
**రాజశేఖర్, పర్చూరు నియోజకవర్గం**

**రాజ్యాంగ పుస్తకావిష్కరణ** మాక్ అసెంబ్లీ అనంతరం పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన భారత రాజ్యాంగ పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించి, విద్యార్థులతో కలిసి ఫోటోలు దిగారు. శాసనసభ, శాసనమండలి హాళ్లను ప్రత్యక్షంగా చూపించిన మంత్రి నారా లోకేష్, పిల్లలతో కలిసి భోజనం చేస్తూ కార్యక్రమాన్ని మరింత సన్నిహితంగా మార్చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా ఈ అరుదైన అనుభవాన్ని విద్యార్థులతో కలిసి సెలబ్రేట్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ఎలా పనిచేస్తుందో విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం కల్పించిన ఈ మాక్ అసెంబ్లీ, రాజ్యాంగ విలువలు, చట్టసభ ప్రక్రియలపై యువతలో అవగాహన పెంపొందించే దిశగా ఒక వినూత్న ప్రయత్నంగా నిలిచింది. ఈ కార్యక్రమం భవిష్యత్తు నాయకులలో బాధ్యత, సానుభూతి, చర్చా సంస్కృతి వంటి ప్రజాస్వామ్య మూల్యాలను మరింత బలపరిచింది.

**గొట్టిపాటి నాగేశ్వరరావు,**
**బ్యూరో ప్రతినిధి, ఒంగోలు**

### శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు, లోకేశ్



రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. భారత ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే బలమైన పునాదిగా నిలుస్తుందని, స్వర్ణాంధ్ర నిర్మాణం, వికసిత భారత్ లక్ష్య సాధనలో రాజ్యాంగం మార్గదర్శకంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంలో మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. మన హక్కులను గౌరవిస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యాశాఖ రాజ్యాంగ దినోత్సవాన్ని వినూత్న రూపంలో నిర్వహిస్తున్నట్లు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహించబడుతోందని ఆయన



### గౌతం గంభీర్..

# దుకాణం మూసుకుంటే మంచిది!



కోపం ఉండాలి.. కానీ అది అహంకారంగా మారకూడదు. మొండిపట్టుదల ఉండాలి. కానీ తాను పట్టిన కుందేలు మూడేళ్లు కాళ్లు అని అనకూడదు. అలా అన్నాడు కాబట్టే గౌతమ్ గంభీర్ టీమిండియాను సంకనాకించేస్తున్నాడు. అంతకుముందు కోచ్‌లు సామరస్యంగా స్ఫూర్తినింపి పనిచేసుకుంటూ పోతుంటే.. ముక్కుసూటి గంభీర్ తన మాటే నెగ్గాలంటే పంతానికి పోయి పరువు తీసేస్తున్నాడు. టీమిండియాలో ఇటీవల నెలకొన్న పరాభవాల పరంపర క్రికెట్ అభిమానులలో తీవ్రమైన ఆందోళన, ఆగ్రహం రేకెత్తిస్తోంది. ముఖ్యంగా సొంతగడ్డపై వరుసగా రెండు టెస్ట్ వైట్వాష్లు, వన్డేల్లో కనిపిస్తున్న బలహీనత, సెలక్షన్ వివాదాలు.. ఈ వైఫల్యాలన్నిటికీ బాధ్యుడిగా కోచ్ గౌతమ్ గంభీర్ వైపు వేళ్లన్నీ చూపిస్తున్నాయి. గంభీర్ హయాంలో జట్టు ప్రదర్శన అత్యంత దారుణంగా పడిపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**15 నెలల్లోనే టీమిండియా పతనమా? :** గంభీర్ కోచ్గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కేవలం 15 నెలల్లోనే టీమిండియా చరిత్రలో ఎన్నడూ లేని హీనమైన కాలాన్ని చూసింది. న్యూజిలాండ్ చేతిలో టెస్ట్ సిరీస్ వైట్వాష్.. దక్షిణాఫ్రికా చేతిలో టెస్ట్ సిరీస్ వైట్వాష్.. ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్ ఓటమి.. శ్రీలంక చేతిలో వన్డే పరాభవం (27 ఏళ్ల తర్వాత), ఆస్ట్రేలియా చేతిలో వన్డే సిరీస్ ఓటమి చవిచూసింది. గత టీమిండియా కోచ్ లు కిర్స్టన్, రవిశాస్త్రి, ద్రవిడ్ వంటి కోచ్ల హయాంలో కూడా ఓటములు వచ్చాయి గాని, ఇంతటి పరాభవం, అంత వరుసగా ఓటముల పరంపర మాత్రం రాలేదని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు.

**సమస్య ఎక్కడ? గంభీర్ నిర్ణయాలే కారణమా? :** జట్టు వైఫల్యానికి కేవలం ఆటగాళ్ల ఆటతీరు మాత్రమే కాదు, కోచ్గా గంభీర్ తీసుకున్న నిర్ణయాలే కీలక కారణమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**సెలక్షన్లో అస్పష్టత :** గంభీర్ కాలంలో తీసుకున్న నిర్ణయాలు పెద్ద వివాదాలకే దారి తీశాయి. ఫామ్లో ఉన్నవారిని పక్కన పెట్టడం, అనుభవజ్ఞులైన ఆటగాళ్లను సరిగ్గా వినియోగించకపోవడం, యంగ్స్టర్స్ను తప్పు స్థానాల్లో ప్రయోగించడం వంటివి జట్టులో స్థిరత్వం లేకపోవడానికి స్పష్టమైన నిదర్శనాలు.



**జట్టు వాతావరణంలో ఉద్రిక్తత :** ముఖ్యంగా సీనియర్ ఆటగాళ్లైన అశ్విన్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వంటి వారితో గంభీర్ సంబంధాలు ఆశించిన స్థాయిలో లేవని అనేక రూమర్స్, అభియోగాలు వినిపిస్తున్నాయి. డ్రెస్సింగ్ రూమ్ హార్మనీ తగ్గితే, మైదానంలో ప్రతిభ ఎంత ఉన్నా ఫలితాలు రావడం కష్టం.

**పిచ్లపై జోక్యం? :** కోచ్ గంభీర్ నచ్చిన విధంగా టెస్ట్ పిచ్లు రెడీ చేయించుకునే ప్రయత్నాలు జరిగాయనే భావన బలంగా ఉంది. బౌన్సింగ్ పిచ్ కావాలా? టర్నింగ్ ట్రాక్ కావాలా? అనే విషయంలో కోచ్ జోక్యం పెరిగి, అది ఆటగాళ్ల సహజ శైలికి వ్యతిరేకంగా పనిచేసిన సందర్భాలు కనిపించాయి.

**వ్యూహరహిత ఆటతీరు :** ధోని -కిర్స్టన్ లేదా రవిశాస్త్రి - కోహ్లి లాంటి స్ట్రాంగ్ కాంబినేషన్లు టీమిండియాకు గతంలో విజయాలను అందించాయి. కానీ గంభీర్ హయాంలో ప్లానింగ్ లోపం, ప్రత్యర్థుల వ్యూహాన్ని చదువుకోలేకపోవడం, డీసెంట్ ప్లేయింగ్ను సెట్ చేయలేకపోవడం వంటి లోపాలు ఎక్కువయ్యాయి.

**బాధ్యత ఎవరిది? :** వైఫల్యాలకు కోచ్గా గంభీర్పై ప్రశ్నలు రావడం సహజమే. అయితే, తప్పిన ప్లేయర్లు, సెలక్షన్ కమిటీ, చివరికి కూడా నిర్ణయాల్లో భాగస్వాములే. అయినా, ఫ్రంట్ ఫేస్ కోచ్ కాబట్టి విమర్శలన్నీ ఆయనకే చేరుతున్నాయి.

**గంభీర్ భవిష్యత్ ఏం కానుంది? :** ఇప్పటి పరిస్థితుల్లో బోర్డు ఆయనపై కఠిన నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయని, స్థానంలో మార్పు రావచ్చని బీసీసీఐ వర్గాల్లో చర్చ జరుగుతోంది. జట్టు పునర్నిర్మాణం అవసరమని నిపుణులు సైతం వ్యాఖ్యానిస్తున్నారు. అభిమానుల భావన సూటిగా చెప్పాలంటే "ఇలాగే కొనసాగితే దుకాణం మూసుకోవడమే మంచిది" అనే స్థాయిలో గంభీర్ పనితీరుపై నిరాశ నెలకొంది. గౌతం గంభీర్ హయాంలో టీమిండియా ప్రదర్శన నిజంగా దారుణంగా పడిపోయింది. మ్యానేజ్మెంట్-ప్లేయర్లు-కోచ్ మధ్య మిస్అండర్స్టాండింగ్లు, తప్పుడు సెలక్షన్లు, అనవసర అహంకారం.. ఈ అంశాలన్నీ కలసి జట్టు పతనానికి దారి తీశాయి. ఇప్పుడు బీసీసీఐ కఠిన నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. లేకపోతే టీమిండియాకు మరిన్ని పరాభవాలు తప్పవని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

### సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ

# చరిత్రలో రికార్డు ఓపెనింగ్ స్టాండ్!



కేరళ జట్టు కెప్టెన్ సంజు శాంసన్, యువ ఓపెనర్ రోహన్ ఎస్. కున్నుమ్మల్లు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ చరిత్రలోనే అత్యధిక తొలి వికెట్ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. లక్నో వేదికగా ఒడిశాతో జరిగిన మ్యాచ్లో కేరళ తరఫున ఓపెనింగ్కు దిగిన ఈ జోడీ, అద్భుతంగా రాణించి 177 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నమోదు చేసింది. ఒడిశా నిర్దేశించిన 177 పరుగుల లక్ష్యాన్ని కేరళ జట్టు కేవలం 16.3 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుం డా ఛేదించింది, తద్వారా 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ భాగస్వామ్యం కేవలం ఆ రోజు నమోదైన అనేక రికార్డులలో ఒకటిగా నిలిచింది, అయినప్పటికీ, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ చరిత్రలో ఇదే అత్యధిక తొలి వికెట్ స్టాండ్గా లిఖించబడింది. ఈ రికార్డు భాగస్వామ్యంలో రోహన్ ఎస్. కున్నుమ్మల్ విధ్వంసకర శతకంతో మెరిశాడు. అతను కేవలం 60 బంతుల్లో 121 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇందులో 10 ఫోర్లు, 10 సిక్సర్లు ఉన్నాయి. మరోవైపు, కెప్టెన్ సంజు శాంసన్ కీలకమైన సహకారాన్ని అందిస్తూ, 41 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్సర్తో 51 పరుగులు చేసి నాటౌట్గా నిలిచాడు. రోహన్ దూకుడుకు అనుగుణంగా సంజు కీలక సమ యంలో స్ట్రైక్ రొటేట్ చేస్తూ చక్కటి సమ న్వయం చూపించాడు. ఈ మ్యాచ్లో కేరళ బౌలర్లలో ఎం.డి. నిధీష్ 4 వికెట్లు తీ సి ఒడిశా ఇన్నింగ్స్ను 176 పరుగుల కే పరిమితం చేశాడు. సంజు శాంస న్, రోహన్ కున్నుమ్మల్ల అసాధార ణమైన ప్రదర్శనతో కేరళ జట్టు ఈ ప్రతిష్టాత్మక దేశీయ 20 టోర్నమె ంట్ను విజయంతో ఆరంభించింది.

# నా ప్రామిస్ నిలబెట్టుకున్నా..

### టెస్టులకు గుడ్ బై చెప్పడానికి అసలు కారణం చెప్పిన అశ్విన్



టీమిండియా దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించి బిగ్ షాక్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఫామ్ లో ఉన్న ఈ ఆఫ్ స్పిన్నర్ సడన్ గా ఎందుకు అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడనే విషయం సస్పెన్స్ గానే ఉంది. ఈ ఏడాది ప్రారంభంలో ఆస్ట్రేలియాతో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మూడో టెస్ట్ ముగిసిన తర్వాత అశ్విన్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించాడు. దీంతో అద్భుతమైన టెస్ట్ కెరీర్ కు ముగింపు పడింది. ఇంతకు అశ్విన్ టెస్టులకు ఎందుకు రిటైర్మెంట్ ప్రకటించాడో అసలు విషయం చెప్పుకొచ్చాడు. యు ట్యూబ్ ఛానెల్ లో అశ్విన్ మాట్లాడుతూ.. " స్వదేశంలో న్యూజిలాండ్తో సిరీస్ ఓటమి తర్వాత నేను చాలా ఎమోషనల్ అయ్యాను. అంతకముందు స్వదేశంలో ఇంగ్లాండ్ చేతిలో 2012లో జరిగిన టెస్ట్ సిరీస్ లో 1-2 తేడాతో ఓడిపోయిన తర్వాత నేను మరింత బాధపడ్డాను. ఆ సిరీస్ తర్వాత మనం స్వదేశంలో మరో టెస్ట్ సిరీస్ను కోల్పోకూడదని నేను ప్రామిస్ చేసుకున్నా. స్వదేశంలో ఎప్పుడైతే ఇండియా సిరీస్ ఓడిపోతుందో అప్పుడు రిటైర్ అవ్వాలని నిర్ణయించుకున్నా. నేను చేసుకున్న ప్రామిస్ పై నిలబడ్డాను". అని అశ్విన్ తెలిపాడు. టీమిండియాతో స్వదేశంలో మ్యాచ్ అంటే సిరీస్ కు ముందు ప్రత్యర్థి సగం ఆశలు వదులుకుంటుంది. 2012 లో ఇంగ్లాండ్ పై సిరీస్ ఓటమి తర్వాత 12 ఏళ్లుగా ప్రత్యర్థిని వణికిస్తూ ఒక్క సిరీస్ ఓడిపోకుండా విజయాలు సాధిస్తూ వచ్చింది. 2024లో న్యూజిలాండ్ పై సిరీస్ ఓడిపోవడంతో జైత్ర యాత్రకు బ్రేక్ పడింది. స్వదేశంలో న్యూజిలాండ్ తో సిరీస్ అనేసరికి మరో సిరీస్ ఖాతాలో వేసుకోవచ్చు అనుకున్నారు. అయితే సీన్ మొత్తం రివర్స్ అయింది. మూడు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ వైట్ వాష్ అయింది. 2024 లో 0-3 తేడాతో న్యూజీలాండ్ తో సిరీస్ కోల్పోయిన మన జట్టు.. యదాహి తర్వాత స్వదేశంలో సౌతాఫ్రికాపై 0-2 తో టెస్ట్ సిరీస్ క్లీన్ స్వీప్ అయింది. అశ్విన్ టెస్ట్ కెరీర్ విషయానికి వస్తే భారత్ తరఫున 106 టెస్టుల్లో 200 ఇన్నింగ్స్ ల్లో బౌలింగ్ చేశాడు. 537 వికెట్లు తీసి భారత్ తరఫున టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. బ్యాటింగ్ లోనూ మెరిసి 3503 పరుగులు చేశాడు. ఇందులో ఆరు సెంచరీలు ఉన్నాయి. 116 వన్డేల్లో 156 వికెట్లు.. 65 టీ20ల్లో 72 వికెట్లు పడగొట్టాడు. అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఇటీవలే ఐపీఎల్ కు గుడ్ బై చెప్పాడు.

## టీ20ల్లో టర్కిష్ ఎయిర్ లైన్స్ వరల్డ్ గోల్ఫ్ కప్ గ్రాండ్ ఫైనల్

మరే ఇతర దేశాల కంటే ఎక్కువ దేశాలకు విమానాలు నడిపే విమానయాన సంస్థ అయిన టర్కిష్ ఎయిర్లైన్స్ నిర్వహించిన 10వ టర్కిష్ ఎయిర్లైన్స్ వరల్డ్ గోల్ఫ్ కప్ గ్రాండ్ ఫైనల్ నవంబర్ 17-21 మధ్య అంటాల్యా గ్లోరియా గోల్ఫ్ రిసార్ట్లో జరిగింది. ప్రపంచంలోనే అత్యంత విస్తృతమైన మరియు అతిపెద్ద కార్పొరేట్ అమెచ్యూర్ గోల్ఫ్ టోర్నమెంట్గా గుర్తింపు పొందిన ఇది అంతర్జాతీయ వేదికపై అత్యంత ప్రతిష్టాత్మకమైన అమెచ్యూర్ గోల్ఫ్ ఈవెంట్లలో ఒకటిగా త్వరగా మారింది. టర్కిష్ ఎయిర్లైన్స్ వరల్డ్ గోల్ఫ్ కప్ 2025 స్థూల ఛాంపియన్ పాకిస్తాన్కు చెందిన అదీల్ షఫ్కత్. ఈ ఆటగాడు 151 స్కోరుతో ఛాంపియన్షిప్ను కైవసం చేసుకున్నాడు, గోల్డ్ టిఏ డబ్ల్యూజిసి కేటగిరీలో పోటీ పడిన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్కు చెందిన జోస్ గార్సియా శాన్ జువాన్ రెండు రౌండ్లలో 73 స్టేబుల్ఫోర్డ్ పాయింట్లు సాధించి టైటిల్ను గెలుచుకున్నాడు. అల్జీరియాకు చెందిన సీఫెడ్డిన్ జార్జోర్ రెండవ స్థానంలో నిలిచాడు, పాకిస్తాన్ తరపున పోటీ పడిన అబ్దుల్ రెహ్మాన్ ఖురేషి మూడవ స్థానంలో నిలిచాడు. జోర్డాన్ తరపున పోటీ పడుతున్న మైఖేల్ షరైహా రెండవ స్థానంలో, చైనాకు చెందిన వాంగ్ ఫ్యాన్ మూడవ స్థానంలో నిలిచాడు. ప్రపంచంలోని ప్రధాన గోల్ఫ్ హబ్లలో ఒకటైన అంటాల్యలో జరిగిన ప్రపంచంలోని అత్యంత విస్తృతమైన మరియు అతిపెద్ద కార్పొరేట్ అమెచ్యూర్ గోల్ఫ్ టోర్నమెంట్ ముగింపులో ప్రపంచవ్యాప్తంగా 120 మంది అమెచ్యూర్ గోల్ఫ్ క్రీడాకారులు ఈ సంవత్సరం టర్కిష్ ఎయిర్లైన్స్ వరల్డ్ గోల్ఫ్ కప్ గ్రాండ్ ఫైనల్లో పోటీ పడ్డారు.




# వరల్డ్ కప్ క్వీన్ దీప్తి శర్మ కోసం హైడ్రామా..

### ఏకంగా రూ.3.20కోట్లతో.. యుపీ జట్టులోకి



మహిళల ప్రీమియర్ లీగ్ 2026 కోసం నిర్వహించిన మెగా వేలంలో ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. భారత ఆల్రౌండర్, మహిళల ప్రపంచకప్ టోర్నీలో కీలకంగా వ్యవహరించిన దీప్తి శర్మ కోసం హైడ్రామా నడిచింది. తొలుత ఆమెను దక్కించుకునేందుకు దిల్లీ క్యాపిటల్స్ పోటీ పడగా.. 'ఆర్టీఎం' కార్డ్ ఉపయోగించి యూపీ ఏకంగా రూ.3.20కోట్లతో ఆమెను జట్టులోకి తీసుకుంది. ఈ ఏడాది జరిగిన మహిళల ప్రీమియర్ లీగ్ లో యూపీ జట్టుకు దీప్తి శర్మ కెప్టెన్గా వ్యవహరించింది. అయితే, మెగా వేలానికి ముందు ఈ జట్టు దీప్తిని రిటైన్ చేసుకోలేదు. దీంతో గురువారం జరిగిన వేలంలో తొలి సెట్లో దీప్తి శర్మను కనీస ధర రూ.50లక్షలకు తీసుకునేందుకు దిల్లీ క్యాపిటల్స్ ఆసక్తి చూపించింది. ఆ సమయంలో యూపీ వారియర్స్ 'రైట్ టు మ్యాచ్ (ఆర్టీఎం)' అవకాశాన్ని వినియోగించుకుంది. గతంలో ఒక జట్టుకు ఆడిన క్రీడాకారులను మళ్లీ వేలంలో దక్కించుకునేందుకు ఫ్రాంఛైజీలకు ఉండే సదుపాయం ఇది. ఇప్పుడు ఈ ఆర్టీఎం కార్డును యూపీ ఉపయోగించుకోగానే.. దిల్లీ ఫ్రాంఛైజీ తన బిడ్ను రూ.3.20 కోట్లకు పెంచేసింది.

**జనవరి 9 నుంచి మహిళల ప్రీమియర్ లీగ్ :** ఆ ధరకు యూపీ వారియర్స్ అంగీకరించడంతో దీప్తి శర్మ మళ్లీ పాత జట్టుకే వెళ్లిపోయింది. అంత మొత్తం వెచ్చించేందుకు యూపీ జట్టు వెనుకాడకపోవడంతో దిల్లీ క్యాంప్లో ఉన్న సౌరభ్ గంగూలీ ఆశ్చర్యపోయారు. ఈ ధరతో డబ్ల్యూపీఎల్లో ఇప్పటివరకు రెండో అత్యధిక ధర కలిగిన క్రీడాకారిణిగా దీప్తి శర్మ నిలిచింది. గతంలో స్మృతి మంధానను బెంగళూరు జట్టు రూ.3.4కోట్లకు దక్కించుకుంది. ఇటీవల జరిగిన మహిళల ప్రపంచకప్ టోర్నీలో దీప్తి శర్మ అద్భుతంగా రాణించిన సంగతి తెలిసిందే. అటు బ్యాట్తోనూ.. ఇటు బంతితోనూ అదరగొట్టి ఫైనల్ పోరులో టీమ్ఇండియాకు కప్పు అందించడంలో కీలక పాత్ర పోషించింది. 215 పరుగులు, 22 వికెట్లతో ప్లేయర్ ఆఫ్ ద టోర్నీగా నిలిచింది.

### డబ్ల్యూపీఎల్ 2026 వేలం..

**ఇప్పటివరకు ఎవరికి ఎంతంటే..?**

సోఫీ డివైన్ - రూ.2 కోట్లు (గుజరాత్ జెయింట్స్)
దీప్తి శర్మ - రూ.3.20 కోట్లు (యూపీ వారియర్స్)
అమెలియా కెర్ - రూ.3 కోట్లు (ముంబయి ఇండియన్స్)
రేణుకా సింగ్ - రూ.60లక్షలు (గుజరాత్ జెయింట్స్)
సోఫీ ఎకిల్స్టోన్ - రూ.85లక్షలు (యూపీ వారియర్స్) (ఆర్టీఎం)
మెగ్ లానింగ్ - రూ.1.90 కోట్లు (యూపీ వారియర్స్)
లారా వొల్వార్డ్ - రూ.1.10కోట్లు (దిల్లీ క్యాపిటల్స్)
శ్రీ చరణి - రూ.1.30కోట్లు (దిల్లీ క్యాపిటల్స్)

## ఎఫ్ఐహెచ్ మహిళల జూనియర్ హాకీ ప్రపంచ కప్ 2025

### జూనియర్ మహిళా జట్టు సన్నాహక ప్రయాణానికి కోకా-కోలా మద్దతు



న్యూఢిల్లీ : ఆనందన - కోకా-కోలా ఇండియా ఫౌండేషన్ ఈరోజు చిలీలోని శాంటియాగోలో జరిగే ఎఫ్ ఐహెచ్ మహిళల జూనియర్ హాకీ ప్రపంచ కప్ 2025 కోసం భారత జూనియర్ మహిళా హాకీ జట్టుకు అందించిన మద్దతును హైలైట్ చేసింది. ఆనందన మరియు హాకీ ఇండియా మూడు సంవత్సరాలకు పైగా భాగస్వాములుగా ఉన్నాయి, యువ మహిళా అథ్లెట్లకు అవకాశాలను విస్తరించడానికి మరి యు భారతదేశంలో ఉద్భవిస్తున్న హాకీ ప్రతిభకు మార్గాన్ని బలోపేతం చేయడానికి కలిసి పనిచేస్తున్నాయి. సన్నాహక మద్దతు ఆస్ట్రేలియాలో జట్టుక్క ఇటీవలి ఐదు-మ్యాచ్ల ఎక్స్పోజర్ పర్యటనకు వీలు కల్పించింది, ఇక్కడ ఆటగాళ్ళు ప్రపంచ స్థాయి ప్రత్యర్థికి వ్యతిరేకంగా కీలకమైన అంతర్జాతీయ మ్యాచ్ అనుభవాన్ని పొందారు. ఈ భాగస్వామ్యం భారతదేశం, ఆమ్స్టర్డామ్ మరియు బెర్లిన్లలో నిర్వహించిన బహుళ సన్నాహక శిబిరాలను సులభతరం చేసింది, సాంకేతిక నైపుణ్యాలను మరియు మ్యాచ్ స్వభావాన్ని పదును పెట్టడానికి రూపొందించిన స్థాన-నిర్దిష్ట మరియు అధిక-పనితీరు శిక్షణా కార్యక్రమాలను కలిగి ఉంది. ఈ ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు జట్టు సాంకేతిక నైపుణ్యాలు, మ్యాచ్ క్రమశిక్షణ మరియు ప్రపంచ కప్ కోసం మొత్తం పోటీ సంసిద్ధతను బలోపేతం చేశాయి. హాకీ ఇండియా సెక్రటరీ జనరల్ భోలా నాథ్ సింగ్ భాగస్వామ్యంలో నిర్మాణాత్మక అభివృద్ధి విలువను నొక్కి చెప్పారు. "యువ జట్టు ప్రయాణానికి అంతర్జాతీయ అనుభవం మరియు స్థిరమైన ప్రదర్శన మద్దతు అవసరం. చషిది డిఫరెన్స్ కింద కోకా-కోలా ఇండియాతో సహకారం మా జూనియర్ మహిళలకు ఈ కీలకమైన అవకాశాలను కల్పించింది, ప్రపంచ వేదికపై భారతదేశాన్ని ప్రాతినిధ్యం వహించడానికి వారి తయారీని బలోపేతం చేసింది." అన్నారు. "చ షిది డిఫరెన్స్ కింద హాకీ ఇండియాతో మా సహకారం మహిళా అథ్లెట్లు రాణించడానికి స్థిరమైన మార్గాలను సృష్టించడంలో పాతుకుపోయింది. జూనియర్ మహిళా జట్టుకు మద్దతు అంతర్జాతీయ బహిర్గతం, ప్రత్యేక శిక్షణ మరియు సమగ్ర అభివృద్ధి కార్యక్రమాల ద్వారా వారి తయారీని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టింది. ఈ పెట్టుబడులు యువ అథ్లెట్లకు ఈ ప్రపంచ కప్ కోసం మాత్రమే కాకుండా, వారి దీర్ఘకాలిక క్రీడా ప్రయాణాలకు కూడా శక్తినిస్తాయి మరియు ప్రపంచవ్యాప్తంగా మహిళల హాకీలో భారతదేశం యొక్క స్థానాన్ని బలోపేతం చేయడానికి దోహదం చేస్తాయి." అన్నారు. కోకా-కోలా ఇండియా మరియు హాకీ ఇండియా భాగస్వామ్యం మహిళల హాకీపై దృష్టి సారించిన శిక్షణ, సామర్థ్య నిర్మాణం మరియు యువత అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు ఇస్తూనే ఉంది. చఎఫ్ ఐహెచ్ ప్రచారం ఈ సహకార కార్యక్రమాలకు ఒక చట్రంగా పనిచేస్తుంది, భారతదేశం అంతటా యువ మహిళా అథ్లెట్లకు యాక్సెస్, అవకాశం మరియు నైపుణ్య అభివృద్ధిని విస్తరించడానికి కృషి చేస్తుంది. రెండు సంస్థలు భారతదేశ మహిళల హాకీ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు అంతర్జాతీయంగా దేశానికి ప్రాతినిధ్యం వహించే తదుపరి తరం అథ్లెట్లను అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నాయి.

# 9 నుంచి మహిళల ప్రీమియర్ లీగ్ ప్రారంభం



మహిళల ప్రీమియర్ లీగ్ జనవరి 9న ప్రారంభంకానుంది. ఈ మేరకు గురువారం బీసీసీఐ ప్రకటించింది. ఫిబ్రవరి ఐదు వరకు ఈ టోర్నీ కొనసాగనుంది. నవీ ముంబయి, వడోదరలో ఈ మ్యాచ్లు జరగనున్నాయని వెల్లడించింది. అయితే దీనికి సంబంధించిన పూర్తి షెడ్యూల్ విడుదల కావాల్సి ఉంది. ప్రస్తుతం దిల్లీలో డబ్ల్యూపీఎల్ మెగా ఆక్షన్ (WPL mega auction) జరుగుతోంది. ఈ సందర్భంగా ఆ లీగ్ ఛైర్మన్ జయేశ్ జార్జ్ ఈ తేదీలు, వేదికల గురించి వెల్లడించారు. మహిళల ప్రపంచకప్ ఫైనల్ జరిగిన నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియంలో ఈ నాలుగో సీజన్ ప్రారంభంకానుంది. ఫైనల్ మ్యాచ్కు వడోదరలోని బీసీఏ స్టేడియం వేదికకానుంది. గత సీజన్లో బెంగళూరు, లఖ్నవూ, ముంబయి, వడోదరలో ఈ మ్యాచ్లు జరిగాయి. ముంబయిలోని బ్రబోర్న్ స్టేడియంలో మహిళల ప్రీమియర్ లీగ్ ఫైనల్ జరగ్గా.. దిల్లీ క్యాపిటల్స్ను ఓడించి ముంబయి ఇండియన్స్ కప్ గెలిచింది. ఇప్పటివరకు జరిగిన మూడు సీజన్లలో ఆ జట్టే రెండుసార్లు విజేతగా నిలిచింది. సెకండ్ సీజన్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయం దక్కించుకుంది. ఇటీవల మహిళల వన్డే ప్రపంచ కప్పు భారత జట్టు గెలుచుకున్న విషయం తెలిసిందే. హర్మన్ప్రీత్ కౌర్ సేన దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో గెలుపొందింది. షఫాలీ వర్మ (87), దీప్తి శర్మ (58) బ్యాట్, బంతితో అదరగొట్టారు. దాంతో మహిళల క్రికెట్పై అందరి దృష్టి పడింది. ఇప్పుడు ఈ వేలంలో దీప్తి శర్మను యూపీవారియర్స్ రూ.3.20 కోట్లకు తన జట్టులోకి తీసుకుంది.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
28 నవంబర్ 2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# చరణ్, సుక్కు సర్‌ప్రైజ్



టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్, లెక్కల మాస్టర్ సుకుమార్ కాంబినేషన్ మరోసారి రిపీట్ కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ సినిమా అనౌన్స్మెంట్ గత ఏడాది చరణ్ బర్త్ డే నాడు వచ్చేసింది. దీంతో అప్పటి నుంచే మూవీపై ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా అప్డేట్స్ కోసం అంతా ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. నిజానికి.. ఇప్పటికే చరణ్, సుకుమార్ కలిసి రంగస్థలం మూవీ చేశారు. 2018లో రిలీజ్ అయిన ఆ సినిమా.. బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. చరణ్ క్రేజ్ ను విపరీతంగా పెంచింది. భారీ వసూళ్లు రాబట్టిన రంగస్థలం.. ఆల్ టైమ్ క్లాసిక్ మూవీగా టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందనే చెప్పాలి. ఆమె ఒప్పుకుందంటే.. దీంతో ఇప్పుడు రామ్ చరణ్ కోసం సుక్కూ ఎలాంటి కథ రెడీ చేస్తున్నారోనని అనేక మంది నెటిజన్లు, సినీ ప్రియులు, అభిమానులు డిస్కస్ చేసుకుంటున్నారు. రంగస్థలం మూవీ విలేజ్ బ్యాక్ డ్రాప్ లో పీరియాడిక్ ఫిల్మ్ గా తెరకెక్కగా.. ఇప్పుడు ఏ జోనర్ లో సుకుమార్ స్టోరీ సిద్ధం చేస్తున్నారోనని అంతా మాట్లాడుకుంటున్నారు. అయితే ఇప్పుడు రామ్ చరణ్ - సుకుమార్ కొత్త సినిమా రంగస్థలం లాంటి జోనర్ కాదని తెలుస్తోంది. కంప్లీట్ మోడ్రన్ స్టోరీతో మూవీ ఉండబోతుందట. ఆ విషయాన్ని నిర్మాత, మైత్రీ మూవీ మేకర్స్ అధినేత రవిశంకర్ యలమంచిలి రీసెంట్ గా రివీల్ చేశారు. సమకాలీన కథతోనే చెర్రీ- సుక్కూ మూవీ ఉండబోతుందని తెలిపారు. మేకర్స్ సూపర్ ప్లాన్! దీంతో సినిమాలో రామ్ చరణ్ లుక్.. కచ్చితంగా అల్ట్రా స్టైలిష్ మోడ్ లోనే ఉండబోతుందని అంతా అంచనా వేస్తున్నారు. హీరో లుక్ తో సుకుమార్.. అభిమానులకు పెద్ద సర్ప్రైజ్ ఇస్తారని ఎక్స్పెక్ట్ చేస్తున్నారు. నిజానికి.. లెక్కల మాస్టర్ ప్లానింగే వేరు. ఏ మూవీకి అయినా హీరోల లుక్స్ విషయంలో కంప్లీట్ భిన్నంగా వర్క్ చేస్తారు. అయితే ఇప్పటికే పలు సినిమాల్లోని హీరోలను ఫుల్ స్టైలిష్ గా చూపించారు. వన్ నేనొక్కడినే మూవీలో మహేష్ బాబు, నాన్నకు ప్రేమతో సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ లుక్స్ కు అంతా ఫిదా అయ్యారు. వారిద్దరిని సుకుమార్ చూపించిన విధానంపై ప్రశంసల వర్షం కురిపించారు. ఇప్పుడు రామ్ చరణ్ ను ఇంకా సూపర్ గా చూపించబోతున్నారని నెటిజన్లు, ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు.

## నరేష్ అగస్త్య హీరోగా శ్రీవిష్ణు క్లాప్



యంగ్ ట్యాలెంటెడ్ నరేష్ అగస్త్య హీరోగా చైతన్య గండికోట దర్శకత్వంలో డా.ఎం రాజేంద్ర నిర్మాణంలో ఓ కొత్త చిత్రం రూపొందుతోంది. శ్రేయ రుక్మిణి హీరోయిన్ గా నటిస్తున్నారు. %+జుచీ×జు% ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్ 1గా రూపొందుతున్న కొత్త చిత్రం ఈరోజు పూజాకార్యక్రమాలతో ఘనంగా లాంచ్ అయ్యింది. గ్రాండ్ గా జరిగిన ముహూర్త కార్యక్రమంలో మాజీ %×ూూ% సునీల్ శర్మ, అతని భార్య షాలిని శర్మ మేకర్స్ కి స్క్రిప్ట్ అందించారు. హీరో శ్రీవిష్ణు క్లాప్ కొట్టారు. రఘుబాబు కెమరా స్విచాన్ చేయగా, డైరెక్టర్ బి. గోపాల్ ముహూర్తపు సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు. పలువురు ప్రముఖులు, చిత్ర యూనిట్ సభ్యులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. స్టార్ కంపోజర్ మిక్కీ జె మేయర్ మ్యూజిక్ అందిస్తున్నారు. విద్యాసాగర్ చింతా డీవోపీగా పని చేస్తున్నారు. కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్. ప్రముఖ రచయిత లక్ష్మీ భూపాల ఈ చిత్రానికి డైలాగ్స్ అందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. చిత్రానికి సంబధించిన ఇతరనటీనటులు వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.

## “వానర” హీరోగా, దర్శకుడిగా అవినాష్‌కు మంచి పేరు తెస్తుంది - మంచు మనోజ్



అవినాష్ తిరువీధుల హీరోగా, దర్శకుడిగా పరిచయమవుతున్న సినిమా "వానర". ఈ చిత్రంలో సిమ్రాన్ చౌదరి హీరోయిన్గా నటిస్తోంది. నందు ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. "వానర" చిత్రాన్ని శంతను పత్తి సమర్పణలో సిల్వర్ స్క్రీన్ సినిమాస్ బ్యానర్ పై అవినాష్ బురుగు, ఆలపాటి రాజా, సి.అంకిత్ రెడ్డి నిర్మిస్తున్నారు. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్న "వానర" సినిమా మైథలాజికల్ రూరల్ డ్రామా కథతో ప్రేక్షకుల్ని ఆకట్టుకునేందుకు రాబోతోంది. వివేక్ సాగర్ మ్యూజిక్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ కాబోతోంది. "వానర" సినిమా టీజర్ ను రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాకింగ్ స్టార్ మంచు మనోజ్ మాట్లాడుతూ - "వానర" సినిమా టీజర్ లాంచ్ కు గెస్ట్ గా రావడం హ్యాపీగా ఉంది. అవినాష్ గురించి నాకు తెలుసు. చాలా కష్టపడే తత్వం ఉన్నవాడు. ఫస్ట్ సినిమాకే హీరోగా నటించడంతో పాటు డైరెక్షన్ కూడా చేశాడు. అది అంత సులువు కాదు. చిన్న సినిమా పెద్ద సినిమా లేదు. కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. బాగున్న ప్రతి సినిమా భాషలకు అతీతంగా ఇండియన్ సినిమా అయ్యింది. అవినాష్ ఆయన టీమ్ కష్టపడి చేసిన ఈ సినిమా సక్సెస్ కావాలి. అవినాష్, ఆయన టీమ్ కు మంచి పేరు తీసుకురావాలి. అవినాష్ ఫాదర్ హనుమంతరావు గారు హీరో కావాలని అనుకున్నారు కానీ పోలీస్ డిపార్ట్ మెంట్ లోకి వెళ్లారు. ఆయన తన కలను కొడుకు అవినాష్ ద్వారా నిజం చేసుకున్నారు. అవినాష్‌ను చూసి హనుమంతరావు గారు గర్వపడుతున్నారు. అవినాష్ ను ఆయన ఫ్రెండ్స్ సపోర్ట్ చేస్తున్నారు. సాయిమాధవ్ బుర్రా గారితో అహం బ్రహ్మస్మి సినిమా చేయాలి. త్వరలో ఆ ప్రాజెక్ట్ ను కూడా ముందుకు తీసుకెళ్తాం. ఈ సినిమా చూశాను బాగా వచ్చింది. శివాజీ రాజా గారు చేసిన సీన్స్ చూసి ఎమోషనల్ అయ్యాను. సాయం చేసే ప్రతి ఒక్కరి హృదయంలో హనుమ ఉన్నారు. మ్యూజిక్ మీద నాకున్న ఇష్టంతోనే మోహనరాగ మ్యూజిక్ లేబుల్ స్టార్ట్ చేశాను అన్నారు. హీరో, డైరెక్టర్ అవినాష్ తిరువీధుల మాట్లాడుతూ - మమ్మల్ని సపోర్ట్ చేసేందుకు ఈవెంట్ కు వచ్చిన మనోజ్ అన్నకు థ్యాంక్స్. నేను యాక్టర్ కావాలనేది మా నాన్న కల. ఈ రోజు ఆ కల తీరింది. నాన్న ఈ కార్యక్రమంలో పాల్గొని వేదిక మీద నన్ను చూస్తున్నారు. ఈ సినిమా కోసం రెండున్నరేళ్లు కష్టపడ్డాం. "వానర" టీజర్ మీరంతా చూశారు. ఇంత మంచి ఔట్ పుట్ వచ్చిందంటే కారణం మా టీమ్. సాయిమాధవ్ బుర్రా గారు మంచి డైలాగ్స్ రాశారు. డైలాగ్స్ రాయడంతో పాటు వాటికి ఆర్టిస్టులు ఎలా రియాక్ట్ కావాలో వాయిస్ రికార్డ్ పంపేవారు. దాంతో నాకు షూటింగ్ చేయడం ఈజీ అయ్యింది. వివేక్ సాగర్ గారు ఇచ్చిన మ్యూజిక్ త్వరలో వింటారు. ఎడిటర్ ఛోటా కె ప్రసాద్ గారు ప్రతి విషయంలో మమ్మల్ని గైడ్ చేశారు. శివాజీ రాజా గారు, హర్ష..ఇలా కో స్టార్స్ అంతా మాకు సపోర్ట్ అందించారు. ఈ సినిమా కోసం అన్ని క్రాఫ్టుల గురించి తెలుసుకుని ఐదు సినిమాలకు రావాల్సిన అనుభవం ఈ ఒక్క సినిమాతో వచ్చింది. విశ్వక్ సేన్ అన్న అడగగానే మా మూవీకి వాయిస్ ఇచ్చారు. అలాగే కిరణ్ అబ్బవరం గారు మా కంటెంట్ చూసి సినిమాను ఎలా ముందుకు తీసుకెళ్లాలో గైడ్ చేశారు. నా నలుగురు ప్రొడ్యూసర్స్ శంతను, అవినాష్, ఆలపాటి రాజా, అంకిత్ అండగా నిలబడ్డారు. సినిమా కంప్లీట్ అయ్యింది. త్వరలో రిలీజ్ కు తీసుకొస్తాం. సినిమా చూశాక ఇది కొత్త వాళ్లు తీసిన సినిమానా ? అని మీరంతా ఆశ్చర్యపోతారు. వానరుడి లాంటి హీరో తనకు ఇష్టమైన బైక్ ను రావణుడి లాంటి విలన్ తీసుకెళ్లిపోతే ఆ బైక్ ను తిరిగి తెచ్చుకునేందుకు ఎంతవరకు వెళ్లాడు, ఎలాంటి ఫైట్ చేశాడు అనేది ఈ చిత్ర కథాంశం. ఈ కథ అనేక మలుపులు తిరుగుతూ థ్రిల్ పంచుతుంది అన్నారు.

## ‘శ్రీనివాస మంగాపురం’- టైమ్‌లెస్ కల్ట్ ప్రీ-లుక్



సూపర్ స్టార్ కృష్ణ మనవడు, దివంగత రమేష్ బాబు కుమారుడు, సూపర్ స్టార్ మహేష్ బాబు అన్న కొడుకు, జయ కృష్ణ ఘట్టమనేని హీరోగా గ్రాండ్గా లాంచ్ అవుతున్నారు. 100, మంగళవారం వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల విజనరీ ఫిల్మ్ మేకర్ అజయ్ భూపతి దర్శకత్వంలో జయకృష్ణ వెండితెర అరంగేట్రం చేయబోతున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ను వైజయంతి మూవీస్ అశ్విని దత్ సమర్పిస్తున్నారు. చందమామ కథలు బ్యానర్పై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. టైమ్లెస్ కల్ట్ ప్రేమకథగా ఉండబోతే ఈ సినిమా టైటిల్ను అద్భుతమైన ప్రీ-లుక్ పోస్టర్ ద్వారా మేకర్స్ ఆవిష్కరించారు. ఈ చిత్రానికి 'శ్రీనివాస మంగాపురం' అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. పోస్టర్ లో హీరో చేతులు, అతని లవర్ చేతులు ఒక రస్టిక్ గన్ పట్టుకుని పట్టుకుని ఉండటం ఆసక్తికరంగా వుంది. ఈ పోస్టర్ సినిమాలో రొమాన్స్, హైస్టేక్ యాక్షన్ ని సూచిస్తుంది. బ్యాక్ డ్రాప్ లో పవిత్రమైన తిరుమల ఆలయం ,ప్రశాంతమైన శేషాచలం కొండలు సినిమా డెప్త్ ని ప్రజెంట్ చేస్తున్నాయి. రెండు జీవితాలు – ఒక ప్రయాణం. రెండు చేతులు – ఒక ప్రామిస్. రెండు మనసులు – ఒక విధి. ప్రీ-లుక్ ఇంపాక్ట్ ఫుల్ గా వుంది.

## “అన్నగారు వస్తారు” టీజర్



స్టార్ హీరో కార్తి నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ "వా వాతియార్" తెలుగు ప్రేక్షకుల ముందుకు "అన్నగారు వస్తారు" టైటిల్ తో రాబోతోంది. ఈ సినిమా డిసెంబర్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "అన్నగారు వస్తారు" చిత్రాన్ని ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ స్టూడియో గ్రీన్ బ్యానర్లో కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్ కామెడీ కథతో దర్శకుడు నలన్ కుమారస్వామి రూపొందిస్తున్నారు. కృతి శెట్టి హీరోయిన్గా నటిస్తోంది. మేకర్స్ ఈ చిత్ర టీజర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ చేశారు. ఈ నెల 28న సాయంత్రం 5.04 నిమిషాలకు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా "అన్నగారు వస్తారు" సినిమా టీజర్ ను రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా హీరో కార్తి నటిస్తున్న "అన్నగారు వస్తారు" సినిమా పాన్ ఇండియా స్థాయిలో మూవీ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. కార్తి కెరీర్ లో ఈ సినిమా మరో బ్లాక్ బస్టర్ అవుతుందనే ఎక్స్ పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి.




## “తిమ్మరాజుపల్లి టీవీ” ఫస్ట్ సింగిల్



ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండా సినిమా ఇండస్ట్రీలో పేరు తెచ్చుకోవాలి ఆశపడే ఔత్సాహిక నటీనటులు, సాంకేతిక నిపుణులకు అండగా నిలబడుతూ హీరో కిరణ్ అబ్బవరం సుప్రైర స్టూడియోస్తో కలిసి తన కేఏ ప్రొడక్షన్స్ పై నిర్మిస్తున్న సినిమా "తిమ్మరాజుపల్లి టీవీ". తేజ వేల్పుచర్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంతో సాయి తేజ్, వేద జలంధర్ హీరో హీరోయిన్స్ గా పరిచయమవుతున్నారు. "తిమ్మరాజుపల్లి టీవీ" చిత్రంతో వి.మునిరాజు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే పీరియాడిక్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర మ్యూజిక్ ప్రమోషన్స్ బిగిన్ చేశారు. "తిమ్మరాజుపల్లి టీవీ" సినిమా ఫస్ట్ సింగిల్ ను ఈ నెల 29న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. మ్యూజిక్ డైరెక్టర్ వంశీకాంత్ రేఖన ఈ సినిమా కోసం ఛాట్ బస్టర్ సాంగ్స్ చేశారు. ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ వస్తుందంటూ కిరణ్ అబ్బవరం అనౌన్స్ చేసిన వీడియో ప్రోమో ఆకట్టుకుంటోంది.

## మోగ్లీ 2025 నుంచి పవర్ సాంగ్



బబుల్గమ్తో సక్సెస్ ఫుల్ డెబ్యు చేసిన యంగ్ హీరో రోషన్ కనకాల తన సెకండ్ మూవీ 'మోగ్లీ 2025' తో వస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత, కలర్ ఫోటో ఫేమ్ సందీప్ రాజ్ దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన మోగ్లీ 2025 అడవి నేపథ్యంలో యూనిక్ రొమాంటిక్ యాక్షన్ డ్రామా. ఈ సినిమా గ్లింప్స్, టీజర్ను అద్భుతమైన స్పందన వచ్చింది. ఫస్ట్ సింగిల్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. మేకర్స్ సెకండ్ సింగిల్ వనవాసం రిలీజ్ చేశారు. కాల భైరవ స్వరపరిచిన ఈ పాటలో భావోద్వేగం పురాణ చిహ్నాలతో ఇంటెన్స్ గా కనిపిస్తుంది. రామాయణంలో పవిత్రమైన ప్రదేశంగా నిలిచిన అడవి మోగ్లీ జర్నీకి నేపథ్యంగా నిలిచింది. యుద్ధాన్ని తలపించేలా కాల భైరవ కంపోజిషన్ పవర్ ఫుల్ గా వుంది. కళ్యాణ్ చక్రవర్తి లిరిక్స్ ఇతిహాస వైభవాన్ని, ఆధునిక ప్రేమ-సంఘర్షణ కథను అద్భుతంగా మేళవిస్తూ కవితాత్మకంగా రాశారు. శ్రీరాముడు సీతమ్మవారిని రక్షించేందుకు యుద్ధానికి వెళ్లినట్లే%జ% హీరో కూడా తన ప్రేమను కాపాడేందుకు సిద్ధం అవుతున్నాడనే భావనను భావోద్వేగంతో చిత్రించారు. కాల భైరవ, సోని కోమండూరి వోకల్స్ ఫైర్ ని జోడించినట్లుగా, ప్రతి బీట్లోనూ డ్రామా మరింత ఎత్తుకు చేరుతుంది. రోషన్ కనకాల పాత్రలో తెగువ, దృఢసంకల్పం అద్భుతంగా కనిపిస్తున్నాయి. రోషన్, సాక్షి మడోల్కర్ కెమిస్ట్రీ అందంగా కనిపిస్తుంది. బండి సరోజ్ కుమార్ పవర్ ఫుల్ విలన్ గా కనిపించగా, వైవా హర్ష హీరో మిత్రుడిగా వినోదాన్ని పంచుతున్నారు.

## ‘ది రైజ్ ఆఫ్ అశోక’ నుంచి ‘వినరా మాదేవ’ పాట



'లూసియా' ఫేమ్ సతీష్ నినాసం హీరోగా, నిర్మాతగా భారీ ఎత్తున రూపొందిస్తున్న చిత్రం 'ది రైజ్ ఆఫ్ అశోక'. ఈ మూవీని వృద్ధి క్రియేషన్, సతీష్ పిక్చర్ హౌస్ బ్యానర్ల మీద వర్ధన్ హరి, జైష్ణవి, సతీష్ నినాసం సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాకు వినోద్ వి ధోండలే దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో సతీష్ నినాసంకి జోడీగా 'కాంతార', 'తమ్ముడు' ఫేమ్ సప్తమి గౌడ నటిస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్ సింగిల్ను రిలీజ్ చేశారు. 'ది రైజ్ ఆఫ్ అశోక' నుంచి 'వినరా మాదేవ' అంటూ సాగే జాతర పాటను రిలీజ్ చేశారు. ఈ పాటలోని సాహిత్యం వింటే శివుడి గొప్పదనం మరోసారి అందరికీ అర్థమవుతుంది. ఆ ఊరి ప్రజలు శివుడ్ని ఎంతగా ఆరాధిస్తారు? ఎలా పూజిస్తారు? అనేది ఈ పాటలో, అందులోని సాహిత్యంలో చక్కగా చూపించారు. ఊరంతా కలిసి జరుపుకునే జాతర నేపథ్యంలో వచ్చే ఈ పాటలో విజువల్స్ అదిరిపోయాయి. ఈ పాటకు శ్రీనివాస్ కాశీ అందించిన సాహిత్యం ఒకెత్తు అయితే.. సంతు మాస్టర్ కొరియోగ్రఫీ మరో ఎత్తు. 'వినరా మాదేవ' అనే పాటను సతీష్ నినాసం, సాధ్విని కొప్ప, సిద్ధు కలిసి సంయుక్తంగా ఆలపించారు. ఈ పాటలో సప్తమి గౌడ లుక్స్, అప్పియరెన్స్, స్టెప్పులు కూడా హైలైట్ కానున్నాయి. ఇక ఈ పాటను వింటే మాత్రం గూస్ బంప్స్ పక్కా అనేలా విజువల్స్, గ్రాండియర్ సెట్స్ కనిపిస్తున్నాయి. లహరి మ్యూజిక్ ద్వారా ఆడియో మార్కెట్లోకి విడుదలైంది. త్వరలోనే ఈ మూవీకి సంబంధించిన అన్ని పనుల్ని పూర్తి చేసుకుని ఆడియెన్స్ ముందుకు తీసుకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044